RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :174 మంగళవారం, అక్టోబర్ 14, 2025, పేజీలు -20 వెల :5/-

## సంక్షేమ హాస్టళ్లపై స్పెషల్ ఫోకస్ పెట్టండి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలోని సంక్షేమ హాస్టళ్లపై అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ కమాండ్ సెంటర్‌లో వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. పూర్తి స్థాయి డేటాతో సంక్షేమ హాస్టళ్ల వ్యవస్థలో అకౌంటబిలిటీ ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. హాస్టళ్లలో విద్యార్థులు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని పూర్తిగా ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు అందించే భోజనం క్వాలిటీ చెక్‌కు టెక్నాలజీని ఉపయోగించుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సరైన పోషకాలతో కూడిన పౌష్టిక ఆహారం అందేలా చర్యలు తీసుకోలన్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు అందించే దుస్తులు, పుస్తకాలు వారికి చేరుతున్నాయో లేదో ధృవీకరించాలని పేర్కొన్నారు. మౌలిక వసతులకు సంబంధించి ప్రతి హాస్టల్‌లో పరిస్థితులపై పూర్తి స్థాయి డేటాను అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు ప్రత్యేక విధానం అనుసరించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ భేటీలో పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ సంక్షేమ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధం: పొంగులేటి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఎంత ఖర్చయినా సరే.. మేడారం ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మేడారం పనులు సకాలంలో పూర్తి చేయడమే తన విధి అని అన్నారు. మేడారం అభివృద్ధి పనులను మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై - మిగతా2లో



## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టు,జూబ్లీహిల్స్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ మాజీ అధ్యక్షులు, న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎన్‌ఎస్) మేనేజింగ్ డైరెక్టర్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి(84) కన్నుమూశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సోమవారం ఉదయం 5.30 గంటల సమయంలో హైదర్ గూడలోని ఓ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు - మిగతా2లో

## పూరన్ కుమార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** చండీఘడ్‌లో ఆత్మహత్య చేసుకున్న దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం పరామర్శించారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులను డిప్యూటీ సీఎం అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్, కుటుంబ సభ్యులతో సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడించారు ఉపముఖ్యమంత్రి. - మిగతా2లో




## జూబ్లీహిల్స్ బైపోల్.. తొలిరోజు ఎంతమంది నామినేషన్లు వేశారంటే

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 2
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సోమవారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం నుంచి పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ ఉపఎన్నికకు

## ఇవాళ, రేపు భారీ వర్షాలు..

### ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారుల సూచన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో ఇవాళ, రేపు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. అక్టోబర్ నెల మొదలై చలి పెరుగుతుందని భావించినా, వర్షాలు మళ్ళీ మొదలవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉత్తర భారతదేశం నుండి ప్రారంభమైన నైరుతీ రుతుపవనాలు తెలంగాణకు చేరుకున్నాయని, 24వ తేదీ నుంచి తగ్గుముఖం పడుతాయని వాతావరణ అధికారులు వివరించారు. రుతుపవనాల దృష్ట్యా ప్రస్తుతం రాష్ట్రంలో అక్కడక్కడా వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. ఈనెల 15వ తేదీ నాటికి రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాలు పూర్తిస్థాయిలో నిష్క్రమిస్తాయని ఐఎండీ అంచనా వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 17జిల్లాలలో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ అధికారులు సూచించారు. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హన్మకొండ, - మిగతా2లో

## వీరభద్ర సింగ్ 'హిమాచల్ ఆత్మ'

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యటించారు. ఆ రాష్ట్రానికి ఆరుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత వీరభద్ర సింగ్ విగ్రహాన్ని ఆమె ఆవిష్కరించారు. కుమార్తె ప్రియాంక గాంధీ కూడా సోనియా వెంట ఉన్నారు. ఆదివారం సిమ్లాలోని రిడ్జ్ గ్రౌండ్‌లో వీరభద్ర సింగ్ విగ్రహాన్ని సోనియా గాంధీ ఆవిష్కరించారు. ప్రియాంక గాంధీ, వీరభద్ర సింగ్ భార్య, కుమారుడు, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఇతర కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. -2లో



## ఆ యుద్ధాన్ని కూడా నేనే ఆపుతా: ట్రంప్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఏడు యుద్ధాలు ఆపానంటూ ప్రగల్భాలు పలుకుతున్న డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు.యుద్ధాలను ఆపడంలో తాను నేర్పరినని, తన పాలనలో ఎన్నో ప్రపంచ సంక్షోభాలు పరిష్కారం అయ్యాయని వ్యాఖ్యానించారాయన. అలాగే.. ప్రస్తుతం తన దృష్టి పాక్-అఫ్గన్ ఘర్షణలపై ఉందని అన్నారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రసంగం, ఈజిప్ట్‌లో జరగబోయే గాజా శాంతి సదస్సు నేపథ్యంతో పర్యటన బయల్దేరిన టైంలో ఆయన మీడియాతో కాసేపు ముచ్చటించారు. ఆ సమయంలో.. 'ఇది నేను ఆపిన 8వ యుద్ధం(గాజా సంక్షోభాన్ని ఉద్దేశించి..). అఫ్గనిస్తాన్, పాకిస్తాన్ మధ్య యుద్ధం జరుగుతోందని విన్నాను. తిరిగి వచ్చాక దాని సంగతి చూస్తా. ఎందుకంటే.. యుద్ధాలను ఆపడంలో నేను నేర్పరిని కదా అని వ్యాఖ్యానించారు. ఇక ఇదిలా ఉంటే.. పాక్-అఫ్గన్ సరిహద్దుల మధ్య గత రాత్రి తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. భీకర దాడులతో 58 మంది పాక్ సైనికులను మట్టుబెట్టినట్లు అఫ్గన్ అధికారులు ప్రకటించారు. అయితే చనిపోయింది 23 మందేనని పాక్ సైన్యం అంటోంది.

## కాంగ్రెస్‌పై ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కాంగ్రెస్ పై తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘానికిబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం బీఆర్కే భవన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులో పలు అంశాలని ప్రస్తావించారు కేటీఆర్. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక లో కాంగ్రెస్ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలను కాంగ్రెస్ నేతలు ప్రలోభపెడుతున్నారని, ఓటర్లను భయపెడుతున్నారని ధ్వజమెత్తారు మాజీ మంత్రి కేటీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద - మిగతా2లో

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఓడిపోతేనే హైడ్రా మూతపడుతుంది



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణను మార్చారని బిఆర్ ఎస్ మాజీమంత్రి హరీశ్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. - మిగతా2లో

## సత్వర న్యాయమే లక్షంగా క్రిమినల్ చట్టాలు: అమిత్ షా



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశంలో తీసుకువచ్చిన మూడు కొత్త క్రిమినల్ లా చట్టాలు న్యాయ లక్షంతో కూడుకున్నవే, అంతేకానీ శిక్షలే ప్రధాన ఉద్దేశంతో ఉండేవి కావని కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. భారతీయ క్రిమినల్ జస్టిస్ వ్యవస్థను 21వ శతాబ్ధంలో భారీ స్థాయిలో సంస్కరించే దిశలోనే ఈ మూడు చట్టాలు రూపొందాయి. అమలులోకి వచ్చాయని వివరించారు.కేంద్ర హోం మంత్రి సోమవారం జైపూర్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో ఈ మూడు చట్టాల సమగ్ర స్వరూపం తెలిపే ఎగ్జిబిషన్‌ను ఆరంభించిన క్రమంలో ఆయన - మిగతా2లో



## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టుకు నిజాం వారసులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో తీవ్ర దుమారం రేపిన శేరిలింగంపల్లి మండలం కంచగచ్చిబౌలి భూముల విషయంలో మరో వివాదం తెరపైకి వచ్చింది. ఈ భూముల విషయంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, రాష్ట్ర ప్రభుత్వం మధ్య యాజమాన్య హక్కుల విషయంలో వివాదం నడుస్తుండగా తాజాగా మరో మలుపు చోటు చేసుకుంది. కంచగచ్చిబౌలిలో ఉన్న 2,725 ఎకరాల 23 గుంటల భూమికి నిజమైన యజమాని ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ అని ఆయన వారసులు తాజాగా ఆరోపిస్తున్నారు. అసఫ్ జాహి రాజవంశ వారసులు కంచగచ్చిబౌలిలోని 2,725 ఎకరాల 2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధం: పొంగులేటి

**-మొదటి పేజీ తరువాయి:** మేడారం గద్దెల ప్రాంగణ పునర్నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష జరిపారు. నిర్దేశించిన గడువులోపు పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మేడారంలో పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.. అభివృద్ధి పనులపై అందరి సూచనలు తీసుకుంటూనే ఉంటామని, కేవలం ప్రాంగణం అభివృద్ధి కోసమే రూ. 101 కోట్లు కేటాయించామని తెలియజేశారు. అన్ని హంగులతో 90 రోజుల్లో పనులు పూర్తి చేయాలని, మేడారం అభివృద్ధికి రూ. 212 కోట్ల నిధులతో మాస్టర్ ప్లాన్ వేశామని అన్నారు. నిధులు ఎక్కువైనా ఇచ్చేందుకు సిద్ధమని, మేడారంలో భక్తులకు అన్ని రకాల సదుపాయాలు ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొండా లక్ష్మారెడ్డి కన్నుమూత

**-మొదటి పేజీ తరువాయి:** అనారోగ్యంతో బాధపడుతున్న సోమవారం ఉదయం 5.30 గంటల సమయంలో హైదర్ గూడలోని ఓ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరుగనున్నాయి. ఆయన మృతిపట్ల బిఆర్ఎస్ ఎంఎల్ఎలు సబితా ఇంద్రారెడ్డి, కాలే యాదయ్య, రాజకీయ నాయకులు, స్థానికులు సంతాపం తెలిపారు. 1983లో కొండా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున చేవెళ్ల నియోజకవర్గం నుంచి గెలుపొందారు. జర్నలిజంపై ఉన్న మక్కువతో 1980 దశకంలో న్యూస్ సర్వీస్ సిండికేట్ మీడియా సంస్థను ప్రారంభించి మీడియా రంగానికి సేవలందించారు.

## వీరభద్ర సింగ్ 'హిమాచల్ ఆత్మ': సోనియా గాంధీ

**-మొదటి పేజీ తరువాయి:**కాగా, ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వీరభద్ర సింగ్‌ను 'హిమాచల్ ఆత్మ'గా అభివర్ణించారు. 'నేడు దేశంలో వీరభద్ర సింగ్ లాంటి నిజమైన నాయకుల కొరత ఉన్నది. ఆయన తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలు ఒక మాధ్యమం. అధికారం అంటే బాధ్యత అని భావించే మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీల సంప్రదాయాన్ని ఆయన ముందుకు తీసుకెళ్లారు' అని అన్నారు.

## కాంగ్రెస్‌పై ఎన్నికల సంఘానికి కేటీఆర్ ఫిర్యాదు

**-మొదటి పేజీ తరువాయి:**జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ నేతలు పెద్ద కుట్రకు తెరలేపారని ఆక్షేపించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీ అవుతోందని అంటుంటే, జూబ్లీహిల్స్‌లో మాత్రం కాంగ్రెస్ నేతలే ఓటు చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 20 వేల దొంగ ఓట్లని సృష్టించారని ఫైర్ అయ్యారు. ఆధారాలతో సహా రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశానని తెలిపారు. కొవ్వూరి కార్తీక్ పేరుతో మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని.. దీపక్ శర్మ అనే వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయని ఆరోపించారు మాజీ మంత్రి కేటీఆర్.కింది స్థాయి అధికారులు కాంగ్రెస్‌తో కుమ్మక్కై దొంగ ఓట్లను సృష్టించారని మండిపడ్డారు. దొంగ ఓట్ల పైన విచారణ జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌తో కుమ్మక్కైన కింది స్థాయి అధికారులపైన చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యేలోపు 20 వేల దొంగ ఓట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక జరగాలని మాజీ మంత్రి కేటీఆర్ కోరారు.

## సత్వర న్యాయమే లక్ష్యంగా క్రిమినల్ చట్టాలు: అమిత్ షా

**-మొదటి పేజీ తరువాయి:** నూతన చట్టాల పరిధిలో జరిగే కేసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్ పద్ధతుల గురించి ఆయన వివరించారు.ంతకు ముందటి చట్టాల పరిధిలో కేసుల విచారణకు 25 నుంచి 30 ఏండ్ల వరకూ కాలం పట్టేది. పైగా అనేక రకాల వేధింపులు, చివరికి కక్ష సాధింపు చర్యలు కూడా చోటుచేసుకునేవి. తీర్పులు లేకుండానే అనేకులు ఏళ్ల తరబడి జైలులో మగ్గిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు తీసుకువచ్చిన చట్టాలతో పరిస్థితి మారింది. సరళీకృతంగా సత్వరంగా సంబంధితులకు న్యాయం దక్కుతుందని వివరించారు. ఈ కొత్త చట్టాలు పాత చట్టాలలోని అంశాలను పోలుస్తూ సశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ఈ చట్టాలపై అవగావహన విషయంలో తొలి ప్రక్రియగా నిలిచింది. న్యాయవ్యవస్థలో ఉన్న పద్దతులతో జనం ఎక్కువగా ఈ వ్యవస్థ పట్ల నిట్టూర్పులకు గురికావడం జరుగుతోంది. ఇప్పుడు ఈ విషయాలను సరిదిద్దడం ద్వారా అందరికి న్యాయం సకాలంలో అందేందుకు మార్గాలు ఏర్పడ్డాయని వివరించారు.

## ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపికైన గ్రీను వుడ్ విద్యార్థులు.

రాయికల్ అక్టోబర్ 13(తెలంగాణ ప్రతిక):



జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన 4 గురు విద్యార్థు లు జిల్లా స్థాయిలో జరిగిన కబడ్డీ పోటీల కు పోతరాజు అద్విత, మంద నరేందర్, సార్ల నిశ్వాంత్, మధుప్రియ ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ మహేష్ రెడ్డి వారిని అభినందించారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి జిల్లా స్థాయి నుండి ఉమ్మడి జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల గర్వంగా ఉందని వారు చెప్పారు. పిల్లలకి చదువుతో పాటు శారీరక క్రీడలు కూడా ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హెడ్మాస్టర్ రాజేష్, వ్యాయామ ఉపాధ్యా యుడు సత్య, ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.

# పూరన్ కుమార్ కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ

**-మొదటి పేజీ తరువాయి:** సీఎం రేవంత్ బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారని.. పూరన్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారని ఈ సందర్భండి భట్టి విక్రమార్క తెలిపారు. పూరన్ కుమార్ సహచరి ఐఏఎస్ అమనీత్‌ను పరామర్శించడానికి వచ్చిన హర్యానా చీఫ్ సెక్రటరీ అనురాగ్ రస్తోగితో డిప్యూటీ సీఎం విక్రమార్క మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి సూసైడ్ నోట్ ఆధారంగా ఎంత పెద్ద వాళ్ళు ఉన్నా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించి పూరన్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. పూరన్ కుమార్ అత్యంత ప్రతిభావంతుడని.. ప్రసిద్ధి గాంచిన ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పట్టభద్రుడని.. ఐఐఎం అహ్మదాబాదులో చదివిన గొప్ప మేధావి అని కొనియాడారు డిప్యూటీ సీఎం. ఉన్నతాధికారుల కుల వివక్ష, వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకోవడం.. చాలా తీవ్రమైన అంశమన్నారు. పూరన్ కుమార్ సూసైడ్ నోట్ డైయింగ్ డిక్లరేషన్‌గా భావించాలని కోరారు. ఈ ఘటన జరిగి ఇన్ని రోజులు అయినా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. వృద్ధ తల్లిదండ్రులను, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న పూరన్ కుమార్ కుటుంబానికి రక్షణ కల్పించి ఆదుకోవాలని హర్యానా ప్రభుత్వాన్ని, చండీఘర్ పోలీసులను డిమాండ్ చేశారు. కపూర్ అనే అధికారి దళిత వ్యతిరేకి అని తెలిసి కూడా బీజేపీ ప్రభుత్వం అతన్ని డీజీపీని చేసిందని.. ఈ ప్రభుత్వం ఇన్నేళ్ల స్వతంత్ర భారతదేశంలో డెత్ బెడ్ మీద ఉండి కూడా న్యాయం కోసం ప్రాధేయపడడం దురదృష్టం అంటూ భట్టి వ్యాఖ్యలు చేశారు. అత్యంత పిన్న వయసులోనే ప్రెసిడెంట్ అవార్డు గ్రహీత పూరన్ కుమార్ అని అన్నారు. అతని చివరి డెత్ లెటర్ ఆధారంగా సంబంధిత అధికారుల మీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హర్యానా, చండీగఢ్ ప్రభుత్వాలు బీజేపీ పాలనలో ఉన్నాయని.. సీఎం రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్నారు. తాము చట్టాన్ని ధిక్కరించే పని అడగడం లేదని.. బాధ్యత గల ప్రభుత్వాలు చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని అడుగుతున్నామన్నారు. తెలంగాణ సీఎం రేవంత్.. పూరన్ కుమార్ కుటుంబ సభ్యులను ఫోన్‌లో పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ బైపోల్.. తొలిరోజు ఎంతమంది నామినేషన్లు వేశారంటే

**-మొదటి పేజీ తరువాయి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సోమవారం నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఉదయం నుంచి పలువురు నామినేషన్లను దాఖలు చేశారు. ఈ ఉపఎన్నికకు తొలిరోజు 10 నామినేషన్లు దాఖలయ్యాయి. అందులో రెండు రిజిస్టర్ పార్టీల అభ్యర్థులు కాగా.. 8 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. తెలంగాణా పునర్ నిర్మాణ సమితి తరుపున పూస శ్రీనివాస్ నామినేషన్ వేశారు. అలాగే నవతరం పార్టీ నుంచి అర్వపల్లి శ్రీనివాస రావు నామినేషన్ దాఖలు చేశారు. అంతేకాకుండా.. స్వతంత్ర అభ్యర్థులుగా సిలివేరు శ్రీకాంత్, పెసరకాయల పరీక్షిత్ రెడ్డి, చలిక చంద్ర శేఖర్, సపవత్ సుమన్, వేముల విక్రమ్ రెడ్డి, ఇబ్రహీం ఖాన్‌తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా... తొలిరోజు నామినేషన్ ప్రక్రియ పూర్తి అయ్యింది. ఆంక్షలు అమలు: ఎన్నికల అధికారి కాగా.. ఈరోజు ఉదయం ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలవగా..హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కర్ణన్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల కావడంతో నామినేషన్లు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈనెల 21వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తామన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల వరకు ఆంక్షలు అమలులో ఉన్నాయని తెలిపారు. 100 మీటర్ల వరకు ఎలాంటి ర్యాలీలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. 4 వేల మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారని చెప్పారు. నియోజవర్గ పరిధిలో 45 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని ఎన్నికల అధికారి కర్ణన్ వెల్లడించారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ దూకుడు పెంచింది. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీత పేరునే బీఆర్ఎస్ పార్టీ ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎల్లుండి (ఈనెల 15) తమ అభ్యర్థి మాగంటి సునీతతో నామినేషన్ వేయించాలని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఏఐసీసీ ఖరారు చేసింది. మొత్తం నలుగురు సభ్యుల పేర్లను ఏఐసీసీకి పంపగా.. అందులో నవీన్ యాదవ్‌ను అధిష్టానం ఎంపిక చేసింది. ఇక జూబ్లీహిల్స్ బరిలో బీజేపీ అభ్యర్థి పేరు ఇంకా ఖరారు కాలేదు. ఇప్పటికే ఆరుగురు పేర్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్‌చందర్ రావు ఢిల్లీకి పంపించారు. నేడు లేదా రేపు బీజేపీ అభ్యర్థి పేరును ప్రకటించే అవకాశం ఉంది.

## ఇవాళ, రేపు భారీ వర్షాలు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారుల సూచన..

**-మొదటి పేజీ తరువాయి:** ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్ గిరి, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగామ, నాగర్ కర్నూలు, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలలో ఎడతెరిపిలేని వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో పగలంతా వాతావరణం పొడిగా ఉంటుందని, రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆదివారం రాత్రి నుండి ఈరోజు తెల్లవారుజాము వరకు భారీ వర్షాలు కురిశాయి. వలిగొండలో అత్యధికంగా 190.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరులో 131 మిల్లీమీటర్లు, మోతుకూరు మండలంలో దట్టప్పగూడలో 120.5 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్ మండలం అయ్యగారి పల్లెలో 117.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వర్షాల దృష్ట్యా ప్రయాణికుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో అవసరమైతే తప్ప బయటికి రావొద్దని తెలుపుతున్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఓడిపోతేనే హైడ్రా మూతపడుతుంది: హరీశ్ రావు

**-మొదటి పేజీ తరువాయి:** అత్యంత అవినీతి రాష్ట్రంగా తెలంగాణను మార్చారని బిఆర్ ఎస్ మాజీమంత్రి హరీశ్ రావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి బాగా పెరిగిపోయిందని అన్నారు. జూబ్లీహిల్స్ రహమత్ నగర్ లో బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం జరిపారు.ఈ సమావేశానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, హరీశ్ రావు, పార్టీ అభ్యర్థి మాగంటి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఒకప్పుడు తెలంగాణ మోడల్ అని దేశమంతా అనుకునేవారని, ఏ పని జరగాలన్నా కమిషన్లు అడుగుతున్నారని అన్నారు. తమ హాయాంలో పేదల కోసం మాజీ సిఎం కెసిఆర్ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని తెలియజేశారు. బస్తీ దవాఖానాల్లో పనిచేసే వైద్యులు, సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని, బస్తీ దవాఖానాల్లో ఔషధాలు కూడా లేవని మండిపడ్డారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లే కూలుస్తున్నారని, పెద్దల ఇళ్లు వదిలేస్తున్నారని, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ఓడిపోతేనే హైడ్రా మూతపడుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ ను ఓడిస్తేనే ఆరు హామీలు అమలవుతాయని హరీశ్ రావు పేర్కొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టుకు నిజాం వారసులు

**-మొదటి పేజీ తరువాయి:** కంచగచ్చిబౌలిలోని 2,725 ఎకరాల భూమిపై సుప్రీంకోర్టు విచారిస్తున్న సుమోటో రిట్ పిటిషన్‌లో తమను చేర్చుకోవాలని ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే చట్టపరమైన నోటీసులు జారీ చేశామని, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడాన్ని ఆపడానికి న్యాయపరమైన జోక్యాన్ని కోరుతున్నట్లు వారు తెలిపారు.రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లిలోని 25,26 సర్వే నెంబర్లలోని కంచ గచ్చిబౌలి భూమి 2725 ఎకరాల 23 గుంటలు కలిగి ఉంది, ఇది చారిత్రాత్మకంగా ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ కు చెందినదని వారు పేర్కొన్నారు. తొమ్మిదవ నిజాంగా నియమించబడిన, అసఫ్ జాహి కుటుంబ వ్యవహారాల సంరక్షకుడు రౌనఖ్ యార్ ఖాన్ కంచ గచ్చిబౌలి భూమి పూర్వీకులు భారతదేశానికి చేసిన సేవకు చిహ్నం అని అభివర్ణించారు. ముత్తాత ఆరవ నిజాం మహబూబ్ అలీ ఖాన్, తాత ఏడవ నిజాం ఉస్మాన్ అలీ ఖాన్, 1965 యుద్ధంలో ప్రజల కోసం విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, మౌలిక సదుపాయాలను నిర్మించినట్లు ఆయన వివరించారు. నిజాం వారసుల హక్కుగా భూములను రక్షించడం ద్వారా నిజాం వారసత్వాన్ని గౌరవించాలన్నారు. ఈ పోరాటం అభివృద్ధి ముసుగులో చరిత్ర చెరిపివేయకుండా కాపాడటం కోసమని రౌనఖ్ యార్ ఖాన్ స్పష్టం చేశారు.

## సాయికుమార్ మరణం దుగ్గొండి యువతకు తీరనిలోటు

- దశదినకర్మ సందర్భంగా రక్తదాన శిబిరం
- మాజీ ఎంపీటీసీ సాయికుమార్ యాదిసభలో పలువురు నివాళులు

నర్సంపేట అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల కేంద్రం మాజీ ఎంపిటిసి, జిల్లెల్ల సాయికుమార్ మరణం దుగ్గొండి మండల యువతకు స్థానిక ప్రజలకు తీరనిలోటని నర్సంపేట ఆర్టీసీ డిపో బీసీ సంఘం అధ్యక్షుడు కందికొండ మోహన్,పలువురు నేతలు అన్నారు. దుగ్గొండి మండలం లోని దేశాయిపల్లె గ్రామానికి చెందిన దుగ్గొండి మండల కేంద్రం మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల సాయికుమార్ ఈ నెల 4 గుండెపోటుతో మరణించారు. కాగా సోమవారం దశదిన కర్మ కాక్యక్రమం సందర్భంగా కుమారుడు జిల్లెల ఉమేష్ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుమారు 30 మంది యువకులు రక్తదానం చేశారు.అలాగే సాయి కుమార్ సంస్మరణ యాదిసభ ఏర్పాటు చేశారు. మాజీ మావోయిస్టు నేతలు భారతక్కసిద్ది రాజు,




మురళీతో ప్రజాసంఘాలు,కుల సంఘాలతో పాటు వివిధ పార్టీల నేతలు నాయకులు పాల్గొన్నారు.సాయి కుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం బార్య రమ, కుమారుడు



ఉమేష్, కుతురు లక్ష్మిప్రసన్నలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన చేసిన సేవలు జ్ఞాపకాలు గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమాలలో జిల్లెల్ల శ్రీనివాస్, కందికొండ నవిన్, కందికొండ రాజు,మద్దూరి ప్రశాంత్, బూస రమేష్, బూస శోభన్, గాండ్ల సందిప్, వల్లె విజెందర్, బూస ప్రశాంత్, తుత్తూరు లవకుమార్, నల్లబెల్లి చిరంజివి, పెళ్లి రాజశేకర్, జిల్లెల్ల మోహన్, మాజీ ప్రజా ప్రతి నిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# "చట్టపరమైన చిక్కుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు!"

-"హైకోర్టు తీర్పుతో గ్రామీణ చల్లబడ్డ రాజకీయాలు!

వాంకిడి, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక):-




తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు చేసిన 42% బీసీ రిజర్వేషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. జీవో 9పై స్టే ఇస్తూ, రిజర్వేషన్లు 50% మించకూడదని స్పష్టం చేసింది.రాష్ట్రం లో జెడ్పీటీసీ ,ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికల్లో ఎస్సీ 15%, ఎస్టీ 10%, బీసీ 25%తోనే కొనసాగించి ,పాత కోటాల ప్రకారమే ఎన్నికలు జరపాలని ఆదేశించింది. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. బీసీలను ఊరించి మోసం చేశారంటూ భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీల నేతలు కాంగ్రెస్ పార్టీ పై మండి పడుతున్నారు. బీసీ సంఘాలు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి,ఎన్నికలకు వెళ్లాలని




బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే రాష్ట్రం లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హైకోర్టు తీర్పు మేరకు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలుతెస్తారా? లేక కొత్త విధానానికే వెళతారా?రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు 1000 కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

# లంబడా లు ఆదివాసుల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

-హెచ్చరించిన రాష్ట్ర తుడుందెబ్బ అధ్యక్షుడు

వాంకిడి,అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలం లోని వెల్గి గ్రామం లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర తుడుందెబ్బ అధ్యక్షుడు కోట్నక విజయ్ కుమార్ మాట్లాడారు.జాతీయ తుడుం దెబ్బ నాయకుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ వ్యాఖ్యలు వాస్తవాధారిత మైనవని, ఆయనపై లంబాడా నేతల విమర్శలు తగవని అన్నారు. 1976లో లక్షన్నర మంది ఉన్న లంబాడా ల జనాభా ఇప్పుడు 3 రెట్ల జనాభా ఎలా పెరిగిందని ప్రశ్నించారు. లంబడా



లు ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ వలస దారులుగా వచ్చి ఎస్టీ రిజర్వేషన్లను దుర్వినియోగం చేస్తున్నారని ఆదివాసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని, అవసరమైతే తిరగబడతామన్నారు. 2017 లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉద్యమం చట్టబద్ధంగా సాగిందని, కోర్టు తీర్పు కోసం ఆదివాసులు న్యాయం పై విశ్వాసంతో ఉన్నారని ఆయన తెలిపారు. లంబడా నాయకుల వ్యాఖ్యలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవ విజయ్, మోతిరాం, భీంరావ్, జగన్నాథ్ రావు, ఉయిక రాము గ్రామస్తులు పాల్గొన్నారు.

# చదుకోవాలంటే నాలుగు కిలోమీటర్లు నడవల్సిందే

-ప్రభుత్వం ఆర్ టి సి బస్సు ఉదయం, సాయంత్రం నడపా

-దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ఆటో ఏర్పాటు చేయాలని తల్లితండ్రుల వేడుకోలు...

మఠంపల్లి, అక్టోబర్13(తెలంగాణ పత్రిక)

మేము నిరుపేద వర్గాలకు చెందిన పేద విద్యార్థులం మాకు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాము. మా చదువుల ప్రయాణం కోసం దాతలు లేదా ప్రభుత్వం ముందుకు రావాలని పేద విద్యార్థుల వినతి. ఇందుకు సంబందించి వివరాల్లోకి వెళ్ళితే సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన 12మంది విద్యార్థులు గుండ్లపల్లి గ్రామంలో ఉన్న



ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదవ తరగతి వరకు చదువు కొని పై చదువుల కోసం పక్క గ్రామం ఐన రఘునాథపాలెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరడం జరిగింది. రెండు గ్రామాల మధ్య దూరం సుమారు నాలుగున్నర కిలోమీటర్లు దూరం ఉంటుంది. గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడం తో విద్యార్థులం ప్రతిరోజు ఉదయం నడచి వెళ్లి తిరిగి సాయంత్రం గ్రామానికి కాలినడకన చేరుకుంటున్నారు. ఈ విషయం పై విద్యార్థులు మాట్లాడుతూ మాకు కాలి నడక కష్టాలు తప్పాలి అంటే ప్రభుత్వం ఆర్ టి సి బస్సు ఉదయం, సాయంత్రం నడపాలిలేదా మాకు ఉచితంగా సైకిళ్ళు అందచేయాలిలేదా దాతలు ఆటో ఉచితంగా ఏర్పాటు చేసి మాఎదుగుదలకు సంహరించాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆసుపత్రుల పరిపాలనకు నాన్ మెడికల్ అధికారుల నియామకం

- వైద్య రంగానికి ముప్పు

-అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్డి డబ్ల్యు ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ

నర్సంపేట అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆసుపత్రుల పరిపాలన బాధ్యతలను నాన్ మెడికల్ అధికారులకు అప్పగించాలని చేసిన ప్రతిపాదనలపై వైద్య వర్గాల్లో తీవ్రమైన అసహనం నెలకొందని, ఈ నిర్ణయం ఆరోగ్య వ్యవస్థ యొక్క ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమని,రోగి సేవల నాణ్యత పై తీవ్రమైన ప్రభావం చూపుతోందని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య(ఏఐఎఫ్డి డబ్ల్యు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని వంగల. రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సమైక్య(ఏఐఎఫ్డి డబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ మాట్లాడుతూ, ఆసుపత్రుల పరిపాలన,వైద్య నిర్ణయాలు,చికిత్స విధానాలు అన్ని వైద్య పరిజ్ఞానంతో ముడిపడి ఉంటాయని, అలాంటి



వ్యవహారాలను నాన్ మెడికల్ అధికారుల చేతుల్లో పెట్టడం అనేది రోగి సేవలను ప్రమాదంలోకి నెట్టే నిర్ణయం అని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని, నాన్ మెడికల్ అధికారుల చేతుల్లో ఆసుపత్రుల నిర్వహణ ఉంటే వైద్యులు పరిపాలన అధికారాలు కోల్పోతారని,రోగుల సేవలు క్షీణిస్తాయని, ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో వైద్యుల పాత్రను బలహీనపరిచే నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమని, ఈ ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే రద్దుచేసి రోగి సేవలు మెరుగుదలకు వైద్యులే ప్రధాన కేంద్రంగా ఉండే విధానం కొనసాగించాలని, ఆసుపత్రులలో పరిపాలన ప్రజా ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజా ఆరోగ్యం రాజకీయ నిర్ణయాలకు బలి కాకూడదని అన్నారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలంటే, వైద్యులే పరిపాలన బాధ్యత వహించాలని, నాన్ మెడికల్ అధికారులకు అప్పగించే ఆలోచనను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైక్య (ఏఐఎఫ్డి డబ్ల్యు) ఆధ్వర్యంలో వైద్య వర్గాలను, రోగులను, ప్రజాస్వామ్య వర్గాలను సమీకరించి ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామంలో కక్షలను ప్రేరేపిస్తున్న అధికారులు

-సర్కారు బోర్లకు యథేచ్ఛగా ప్రైవేటు మోటార్లు.

-గవర్నమెంట్ బోర్ ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లిన వైనం.

-పది మంది కోసం ఏర్పాటుచేసినవి ఒక్కరికే సొంతం.

-పట్టించుకోని అధికారులు.

-ఇది ఇలాగే వదిలేస్తే గ్రామంలో కక్షలకు దారి తీసి అవకాశం ఉందని గ్రామస్తుల ఆరోపణ.

-ఇప్పటికైనా ఉన్నత అధికారులు చొరవ తీసుకొని ప్రభుత్వ సంపద కాపాడాలని ప్రజల విజ్ఞప్తి.

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

గ్రామపంచాయతీ అధికారిని వివరణ కోరగా వాడుకుంటే తప్పేంటి, ఆర్డబ్ల్యూఎస్ ప్రబవాతి అధికారిని వివరణ కోరగా మూడు రోజుల్లో ఎంక్వైరీ చేపడుతం మూడు రోజులు పోయి 30 రోజులు గడుస్తుంది, మండల పంచాయతీ అధికారి రామ్మోహన్ ను వివరణ కోరగా ప్రభుత్వ బోరుకు ప్రైవేటు వాళ్లు పెట్టుకోవడం చట్ట విరుద్ధం అని వెంటనే చర్యలు చేపడతామని నెలలు గడుస్తున్న చర్యలు శూన్యం, మండల డెవలప్మెంట్ అధికారి శ్రీనివాస్ రావు ను వివరణ కోరగా ఎంపీఓకి చెప్పి ఎంక్వైరికి పంపిస్తానని గ్రామంలో అలాంటిది ఏమన్నా జరుగుతే కార్యదర్శికి నోటీసులు జరిచేస్తామని డెవలప్మెంట్ అధికారి శ్రీనివాసరావు అన్నారు, కానీ నెలలు గడుస్తున్న



ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే సందంగా అధికారుల పనితీరు మారింది . ఎందుకు ఇంత నిర్లక్ష్యం అసలు దీని వెనుక ఉన్న మతలాబ్ ఏంటి, గ్రామంలో కక్షలను ప్రేరేపిస్తారా ,ఇలాగే నిర్లక్ష్యంగా వదిలేస్తే గ్రామంలో అల్లర్లు మొదలయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పది మందికి ఉపయెగ పడేలా ప్రభుత్వం ఏర్పాటుచేసిన చేతి పంపులు.. పనికిరాకుండా పోతున్నాయని గ్రామస్తులు ఆరోపణ , నర్సంపేట మండలం గుంటూరు పల్లె గ్రామంలో కొందరు వ్యక్తులు చేతి పంపులకు యథేచ్ఛగా మోటార్లు ఏర్పాటు చేసుకొని సొంతానికి వాడుకుంటున్నారు. కొంతకాలంగా ఇదే పరిస్థితి కొనసాగు తోంది. ఒకరే సొంతంగా వాడుకుంటే మిగతా వారి పరిస్థితి ఏంటని బోరింగ్ చుట్టుపక్కల ఉన్న ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఈరోజు అంటే నల్లాల నీళ్లు వస్తున్నాయి అదే నల్లాల బావిది మోటారు ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే మాపరిస్థితి ఏమిటని



ఆవేదన వ్యక్తం చేశారు,ఇంటి దగ్గరలో ఉన్న చేతి పంపులకు మోటార్లు బిగించినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదేమని ప్రశ్నించిన వారితో వాగ్వివాదానికి, ఘర్షణలకు దిగుతున్నారని. గ్రామస్తులు తెలిపారు, ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి చొరవ తీసుకొని, పంచాయతీ కార్యదర్శి ,ఆర్డబ్ల్యూఎస్ అధికారి, మండల పంచాయతీ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. అలాగే అట్టి బోరు మోటరు తీసివేసి దానికి బోర్ హ్యాండిల్ ఫీట్ చేసి పునరుద్ధరించాలని కోరుచున్నారు.

## ముత్తంగిలో 12.30 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ముత్తంగి గ్రామంలోని వివిధ కాలనీల్లో రూ. 12 కోట్లు 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సోమవారం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ముత్తంగి ప్రాంతంలో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, తహసిల్దార్ రంగారావు, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉపేందర్, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్ గుప్తా, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, సందీప్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## KU: డిగ్రీ ఫీజు చెల్లింపునకు ఈనెల 23 వరకు గడువు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 13




కేయూ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో డిగ్రీ బీఏ, బీకాం, బీబీఏ, బీబీఎం బీఎస్సీ, బీ ఒకేషనల్, బీసీఏ, బీహెచ్ఎం - సీటీ (రెగ్యులర్ - బ్యాక్ లాగ్) కోర్సుల 1, 3, 5వ సెమిస్టర్ పరీక్షల పరీక్ష ఫీజు అపరాధ రుసుం లేకుండా ఈనెల 23 వరకు చెల్లించేందకు గడువు ఉందని పరీక్షల నియంత్రణాధికారి కె.రాజేందర్ తెలిపారు. రూ. 50 అపరాధ రుసుముతో ఈనెల 25 వరకు ఉందన్నారు. పూర్తి వివరాలు వెబ్ సైట్లో చూడాలన్నారు.

## వరంగల్: ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల కోసం అక్టోబర్ 23 వరకు గడువు

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 13




తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ నేతృత్వంలో టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు పొందేందుకు అక్టోబరు 23 వరకు గడువు ఉందని వరంగల్ యూనిక్ కోఆర్డినేటర్ సమీఉల్లాబేగ్ తెలిపారు. ఎలాంటి విద్యార్హతలు లేకున్నా టెన్త్ అడ్మిషన్లు పొందవచ్చని, టెన్త్ ఉత్తీర్ణత సాధించిన వారందరూ ఇంటర్లో అడ్మిషన్లు పొందేందుకు అవకాశం ఉందని వెల్లడించారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో చదువుకునేందుకు అవకాశం ఉందన్నారు

## గుమ్మడం జెడ్పీ హైస్కూల్ అభివృద్ధికి ఎన్ఆర్ఐ భువనేశ్వర్ రెడ్డి విరాళం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 13:

పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భూజల భువనేశ్వర్ రెడ్డి విద్యా అభివృద్ధి పట్ల ఉదార హృదయంతో ముందుకు వచ్చారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఆయన భారీగా విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన విరాళంతో పాఠశాల డయాస్ నిర్మాణం, కాంపౌండ్ వాల్ మరమ్మతులు, విద్యార్థుల తాగునీటి సౌకర్యం కోసం ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు, అలాగే వైఫై ప్రింటర్‌ను పాఠశాలకు అందజేశారు. సోమవారం రోజు కాంపౌండ్ వాల్ మరమ్మత్తు పనులను భువనేశ్వర్ రెడ్డి సోదరుడు ఖగేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారావు, ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. గ్రామస్థులు, విద్యార్థులు ఈ సందర్భంగా భువనేశ్వర్ రెడ్డి సాహాయాన్ని ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి రెడ్డి, వెంకట్రాంరెడ్డి, రవి కుమార్ రెడ్డి, సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13



అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ తెలిపారు.ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్,ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు.విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1,2,3 స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని ఎస్పి సూచించారు.

## ధరూర్ లో రాత్రి తాళం వేసిన ఇళ్లలో దొంగతనం



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13

జగిత్యాల రూరల్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.పది తులాల బంగారం,45 తులాల వెండితో పాటు 2 లక్షల 20 వేలకు పైగా నగదు దొంగతనం జరిగింది అని సమాచారం.రాత్రి విలేజ్ లో పెళ్లి భరాత్ కూడా ఉండడంతో ఎవరికి అనుమానం రాకుండా టార్గెట్ చేసిన ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనం చేశారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు కొనసాగుతోంది అని జగిత్యాల రూరల్ ఎస్ఐ సదాకర్ తెలిపారు.

## అంగన్ వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, అయోధ్యాపురం సెక్టర్, అయోధ్యాపురం అంగన్ వాడి సెంటర్ లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. పోషణ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆహార పదార్థాలపై గర్భిణీత, బాలింతలు, తల్లులు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, బాలింతలు, తల్లులు, గర్భిణీలు, పిల్లలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అమీన్ పూర్ అక్రమాలపై అదనపు కలెక్టర్‌కి పిర్యాదు



పటాన్ చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కి పిర్యాదు చేశారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన అమీన్ పూర్ మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, టీపీఓ పవన్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి లు కలసి అక్రమాలు జరుపుతున్నారని ఆరోపించారు. పదవీకాలం ముగిసినా పాండురంగారెడ్డి మున్సిపల్ కార్యాలయాన్ని అడ్డాగా చేసుకొని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ వసూళ్లు చేస్తున్నారని ఆయన తెలిపారు. సర్వే నంబర్ 1016లో జరుగుతున్న అక్రమాలపై కూడా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను కోరారు.

# పెబ్బేరు పట్టణంలో బాలకార్మికుల ఆశ్రయం కరువైందా?

**-చిన్నారుల చేతుల్లో టీ కప్పులు, ప్లేట్లు**
**-అధికారుల నిర్లక్ష్యం**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 13:

పెబ్బేరు పట్టణ కేంద్రంలో రెస్టారెంట్, హోటళ్లలో, టీ స్టాళ్లలో, మెకానిక్ షాపుల్లో, బేకరీలలో చిన్నారుల శ్రమ స్పష్టంగా కనిపిస్తోంది. పాఠశాలల్లో ఉండాల్సిన ఈ పిల్లలు చెత్త రెస్టారెంట్లలో, టీ స్టాళ్లలో, ఇతర వ్యాపార స్థలాల్లో కష్టపడుతూ కనిపించడం మనసు కలిచివేస్తోంది. 16 సం.రాల లోపు వయస్సు గల చిన్నారులు రోజుకు 10-12 గంటలు పనిచేస్తూ, తక్కువ వేతనంతో జీవనం సాగిస్తున్నారు. యజమానులు వీరిని చవకగా లభించే శ్రమగా ఉపయోగించుకుంటున్నారు. పౌరసరఫరాల శాఖ, కార్మికశాఖ, బాల సంక్షేమ అధికారుల నిర్లక్ష్యమే



దీనికి ప్రధాన కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెబ్బేరు మండలంలో బాల కార్మికులపై నిరంతర దాడులు నిర్వహించి, వారికి విద్యా అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, వాస్తవంలో చర్యలు మాత్రం చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. చిన్నారులు హోటళ్లలో పనిచేస్తూ చూస్తే బాధగా ఉంటుంది. వారిని పాఠశాలలకు పంపేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. అధికారుల జాగ్రత్త అవసరం: బాల కార్మికత్వం చట్టరీత్యా నేరం అయినప్పటికీ, పట్టణంలో రోజూ జరుగుతున్న ఈ దృశ్యాలు చట్టం అమలు లోపాన్ని చూపుతున్నాయి. వెంటనే సంబంధిత విభాగాలు స్పందించి ఈ చిన్నారులను రక్షించాల్సిన అవసరం ఉంది. సమాజం కూడా ముందుకు రావాలి చిన్నారుల భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. బాలకార్మికుల వినియోగం ఆపడం కోసం ప్రతి పౌరుడు స్వయంగా బాధ్యత తీసుకోవాలి.

# పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

విఫ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జానకంపేట వద్ద గల పోలీసు శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ఐపీఎస్ పర్యవేక్షించారు.. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శిక్షణార్థులకు అనుకూలంగా ఉండే విధంగా అవసరమైన సౌకర్యాలు వసతులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోలీస్ శిక్షణ సెంటర్ అనేది భవిష్యత్ పోలీస్ అధికారుల పాత్రను తీర్చిదిద్దే కేంద్రం. ఇక్కడ శిక్షణ పొందేవారికి శారీరక , మానసిక అభివృద్ధి జరిగేలా వాతావరణం ఉండాలి. తగిన వసతులు , శిక్షణా పరికరాలు శిక్షకులు అందుబాటులో ఉండేలా చూడాలని పేర్కొన్నారు.. సెంటర్‌లో వసతులు , ట్రైనింగ్



సెంటర్ గదులు, వంటశాల, నీటి సరఫరా, శౌచాలయాలు, ఇండోర్ తరగతి గదులు, అవుట్ డోర్ పరేడ్ గ్రౌండ్, ఫైరింగ్ రేంజ్ తదితర అంశాలను పరిశీలించిన ఆయన , తక్షణమే కొంతమేర మెరుగుదలలు చేపట్టాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు.. ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్ , బోధన్ రూరల్ సి.ఐ, విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై రమ ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# త్వరితగతిన జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

**-జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక)

త్వరితగతిన ఆరు నెలలోగా జడ్పి కాంప్లెక్స్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్మాణం అవుతున్న జడ్పి కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాణ్యతతో జరగాలని, నిర్దేశిత గడువు ఆరు నెలల లోగా నిర్మాణ పనులు పూర్తి కావాలని అన్నారు.



జెడ్పీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నాణ్యతలో రాజీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ



పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈఓ నరేందర్, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, తహసీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్

కథలాపూర్ తెలంగాణా పత్రిక అక్టోబర్ 13

సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అధ్యక్షులు మల్యాల మారుతి ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది.అభివృద్ధి పేరుతో రాజన్నను దూరం చేస్తారా కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తారా? ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు. రాజన్న క్షేత్రంలోనే బాలాలయాన్ని ప్రాణప్రతిష్ట చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించాలి దేశంలోని వారణాసిలోని కాశీ విశ్వనాథ



ఆలయం,అయోధ్య రామ మందిరం,శబరిమల అయ్యప్ప ఆలయం, మన రాష్ట్రంలోని యాదాద్రి ఆలయం అభివృద్ధి జరిగే క్రమంలో కూడా స్వామివారి దర్శనం భక్తులకు దూరం చేయలేదు. ఎక్కడ లేని వివక్ష వేములవాడలోనే ఎందుకు? కోడె మొక్కులకు పరవశించ దూరభారాన్ని సైతం లెక్క చేయకుండా తెలంగాణసహా యావత్ దేశం నలుమూలల నుండి నుంచి నిత్యం 50 వేల మంది భక్తులు దర్శించుకునే పుణ్యధామం ఎములాడ. హిందువుల మనోభావాలు దెబ్బతిస్తే భారతీయ జనతా పార్టీ ఊరుకోదాని హేచ్చరిస్తునాం. కార్యక్రమంలో గడ్డం జీవన్ రెడ్డి, కథలాపూర్ మహేష్, కాసోజీ ప్రతాప్, కల్లెద ప్రసాద్,తాలుక మల్లేష్,కోడిపెల్లి అనీల్,ముంజ వెంకటేష్ పాల్గొన్నారు.

# బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలి

**-సిపిఎం కామారెడ్డి జిల్లా సభ్యులు సురేష్ కొండ**

కామారెడ్డి, అక్టోబర్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు. ఎంపీలు. ఎమ్మెల్యేలు. వెంటనే రాజీనామా చేయాలి. కేంద్ర ప్రభుత్వం ఓసీలు. ఎవరు అడగకముందే. ఈడబ్ల్యూఎస్. ఐదు శాతం. ఉన్న ఓసీల కోసం. 10%. రిజర్వేషన్లు ఇస్తూ పార్లమెంట్. రాజ్యసభ. రాష్ట్రపతి లా ద్వారా. ఈడబ్ల్యూస్. బిల్ ఆమోదం చేయించి. వారం పది రోజులలో దాన్ని ఈడబ్లెస్ అమలు చేయించిన మోడీ అదే తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్ రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి పంపితే గవర్నర్. దగ్గర ఎందుకు పెండింగ్లో ఉంచారు. రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించి నా బిల్లును ఎందుకు పార్లమెంట్లో ఆమోదించి రాష్ట్రపతి ద్వారా ఎందుకు ఆమోదించలేకపోయారు ఎందుకు ఇన్ని రోజులు బీసీ బిల్లు పెండింగ్ లో ఉంది. మరి మోడీ బీసీ కదా. బీసీ రిజర్వేషన్ల బిల్లు దగ్గరుండి పాస్



చేయించాలి కదా. అదే అగ్రకుల ఓసి ఈ డబ్బులస్ బిల్ ఎలా పాస్ చేయించారు. బిసి రిజర్వేషన్ల బిల్ ఎందుకు చేయిస్తాలేరు అని సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ అన్నారు ఈ సందర్భంగా. బిసిసోదర. సోదరీమణులారా ఒక్కసారి ఆలోచన చేయాలని. బీసీ సోదరులకు ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం అందుకని. రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు. ఎంపీలు వెంటనే రాజీనామా చెయ్యాలి. లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి. బిసిరిజర్వేషన్ 42 శాతం ప్రకటించే విధంగా కృషి చేయాలి. లేకపోతే రాష్ట్రంలో ఉన్న బిసి లందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని సురేష్ గొండ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని లేకుండా చేస్తే తప్ప 42% రిజర్వేషన్లు సాధించుకునే పరిస్థితి లేదని అర్థమవుతుంది. కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా. బిసిలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితి నీ కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీలు ఐక్యంగా పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్ సాధించుకోవడానికి ఐక్యం కావాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

-ప్రతి రక్తదాతకు హెల్మెట్
-జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో మెగా రక్తదాన శిబిరం

కామారెడ్డి ,అక్టోబర్ 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన రక్త నిల్వలు లేకపోవడంతో ప్రాణాలను అరచేత పట్టుకుని జీవిస్తున్నారని వారి ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశంతో జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని ఈ నెల 18వ తేదీ శనివారం రోజున జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఉదయం 10 గంటల నుండి ఈ శిబిరం ప్రారంభమవుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ విజ్ఞప్తి చేశాను. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేస్తున్న ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను దాతల సహకారంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది చిన్నారులు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలంటే ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని దానికోసమే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సహకరిస్తున్న గడ్డం మల్లేష్ కు,పోలీస్ శాఖకు,దాతలకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు పాల్గొని చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు,యువజన సంఘాలు రక్తదాన శిబిరాల ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్,పర్స వెంకటరమణలు పాల్గొనడం జరిగింది.

# 16 నుండి పటాన్చెరు వేదికగా ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు

-ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపిక పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక





రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలకు వేదికగా పటాన్చెరు నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానం వేదికగా ఈనెల 16 నుండి 18 తేదీ వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీల ఏర్పాట్లను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా టీం అండర్ 14, అండర్ 17 కబడ్డీ బాలుర బాలికల ఎంపిక పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు ఆతిథ్యం అందిస్తున్నామని తెలిపారు. 33 జిల్లాల నుండి 400 మంది క్రీడాకారులు, 60 మంది కోచులు, 160 మంది వ్యాయామ ఉపాధ్యాయులు ఈ క్రీడోత్సవాలలో పాల్గొనబోతున్నారని తెలిపారు. మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా వాలీబాల్ కబడ్డీ అంశాలలో ఈ పోటీలు జరగనున్నాయని తెలిపారు. 40 లక్షల రూపాయలు సొంత నిధులతో క్రీడోత్సవాల నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులతోపాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, గౌసుద్దీన్, ఎల్లయ్య, ప్రమోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్డీ వేణు

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణుసంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజ తో కలిసిసమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వేములవాడ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన బండి వెంకటమ్మ ధర్మారం మండలం పత్తిపాక రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్ 785, 786, మల్లాపూర్ గ్రామం లోని సర్వే నెంబర్ 132 లో గల తమ భూమి ఆక్రమణకు గురైందని, రికార్డులను పరిశీలించి ఆ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ ధర్మారం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ మండలం మియాపూర్ గ్రామానికి చెందిన గండి రాయమల్లు సర్వేనెంబర్ 314 లో ఉన్న ఎకరం ఎనిమిది గంటల భూమి తన కుమారునికి పట్టా చేశానని, వృద్ధాప్యంలో తనకు తిండి పెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆ భూమి తిరిగి తన పేరు మీద పట్టా చేయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.డి.ఓ కు రాస్తూ సీనియర్ సిటిజన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన రాజేశ్వరి తమకు భూమి లేదని, ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన బి.లావణ్య తనకు కల్వచర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని, తనకు భూమి రత్నాపూర్ గ్రామంలో ఉందని అక్కడ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ పోరాట స్ఫూర్తి కొనసాగించాలి

-భారతదేశ చరిత్ర పోరాట చరిత్ర
-ఆర్ ఎస్ ఎస్ సర్సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్ భగవత్

విఫ్లేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)



భారతదేశ చరిత్ర ఓటమి చరిత్ర కాదు, పోరాట చరిత్ర అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్ భగవత్ అన్నారు. పురాతన కాలం నుండి భారతదేశం నిరంతరం దండయాత్రలకు గురవుతోంది కానీ ఏ విదేశీ ఆక్రమణదారుడు ఒక్క రాత్రి కూడా ప్రశాంతంగా నిద్రపోలేకపోయాడు అని గుర్తు చేశారు.. ఎందుకంటే భారతీయులు ప్రతి దాడిని దృఢంగా ప్రతిఘటించి వారికి తగిన సమాధానం ఇచ్చారని అన్నారు. భోసలే రాజ కుటుంబం ఆధారంగా రాసిన నాలుగు పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నాగ్ పూర్ లోని భోంస్లా ప్యాలెస్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో సర్సంఘ్చాలక్ జీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ధైర్యసాహసాలకు ఎప్పుడూ కొరత లేదని అయినప్పటికీ, దేశం పదేపదే విదేశీ దండయాత్రలను ఎదుర్కొందన్నారు. అటువంటి ఆక్రమణదారులకు ఛత్రపతి శివాజీ మహారాజ్ నిర్ణయాత్మక ప్రతిస్పందనగా నిరూపించుకున్నాడని శివాజీ మహారాజ్ తన స్నేహితులను సమీకరించడం ద్వారా, దేవుడు, దేశం , మతాన్ని రక్షించడానికి విదేశీ శక్తికి వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు.. ప్రజలను ఏకం చేసే స్ఫూర్తి ద్వారా వారికి విజయం వరించిందనీ వివరించారు.. పరిస్థితులు ఎలా ఉన్నా, ప్రజలను ఏకం చేయడం వెనుక ఉన్న స్ఫూర్తి, ప్రేరణ ఉన్నంత వరకు, మన చరిత్ర విజయాలతో నిండి ఉంటుందని ఆయన అన్నారు. ఈ పోరాటం ఛత్రపతి శివాజీ మహారాజ్. ఆయన స్థాపించిన మరాఠా సామ్రాజ్యానికి మాత్రమే పరిమితం కాలేదనీ అనేక మంది రాజులు కూడా ఆయన నుండి ప్రేరణ పొంది పోరాటానికి ఊపు బలాన్ని అందించారని వారన్నారు.. రాజస్థాన్లో, దుర్గా ప్రసాద్ రాథోడ్ రాజ్పుత్లను సమీకరించి మొఘలులతో పోరాడి, వారు రాజ్పుతానాకు తిరిగి రాకుండా అడ్డుకున్నాడు. అదేవిధంగా, కూచ్ బెహార్కు చెందిన రాజా చక్రధర్ సింగ్ శివాజీ మహారాజ్ చేత బాగా ప్రభావితమయ్యాడు. మరొక రాజుకు లేఖ రాస్తూ, చక్రధర్ సింగ్, “ఇప్పుడు, శివాజీ మహారాజ్ లాగా, మనం కూడా విదేశీ ఆక్రమణదారులను బంగాళాఖాతంలో ముంచి నాశనం చేయవచ్చు” అని ప్రకటించాడు అని ఈ సందర్భంగా శివాజీ మహాజాజ్ స్ఫూర్తిని వారు కొనియాడారు. దేశ ప్రయోజనాల కోసం స్వార్థాన్ని త్యాగం చేయడం దేశానికి సేవ చేయడానికి సిద్ధంగా ఉండటం చాలా అవసరమని సర్సంఘ్చాలక్ జీ అన్నారు. కన్హోజీ అంగ్రే గురించి ప్రస్తావిస్తూ, తన నలుగురు కుమారులతో కలిసి తన మాతృభూమిని విడిచిపెట్టి శివాజీ మహారాజ్ లో చేరారని ఆయన అన్నారు. దీని వెనుక ఉన్న ప్రేరణ “రాజ్య స్థాపన దేవుని చిత్తం” అనే నమ్మకం. నాగ్పూర్లోని భోసలే రాజకుటుంబంలో కూడా ఈ భావన సజీవంగా ఉంది. అప్పాసాహెబ్ భోసలే కాబూల్ కాందహార్లతో పొత్తులు ఏర్పరచుకుని బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారు, ఇది ఈ ప్రేరణకు ప్రతిబింబం. భోసలే రాజ కుటుంబ చరిత్రను సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంచడం అవసరం. నాగ్పూర్లోని భోసలే రాజకుటుంబ చరిత్రను సామాన్య ప్రజలకు చేరవేసి, దానిని తరువాతి తరాలకు అందించడం చాలా ముఖ్యమని సర్సంఘ్చాలక్ జీ అన్నారు. ఈ కార్యక్రమంలో జితేంద్రనాథ్ మహారాజ్ , పుస్తకాల రచయితలు కూడా పాల్గొన్నారు..

# అక్టోబర్ 28 లోపు పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరణ

-సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు సింగ్

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )

అక్టోబర్ 28 లోపు పారామెడికల్ కోర్సులు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రిన్సిపల్ డాక్టర్ హిమ బిందు సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబంధంగా నడుస్తున్న 28 అలైడ్ హెల్త్ సైన్స్ కళాశాల నందు తెలంగాణ పారామెడికల్ డిప్లమా కోర్సులలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం తెలంగాణ పారామెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీచేసిందన్నారు.డి.ఎం.ఎల్.టి నందు 30 సీట్లు, డయాలసిస్ నందు 30 సీట్లు కోర్సులలో చేరడానికి ఇంటర్ నందు బైపిసి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, బైపిసి విద్యార్థుల సరిపడా లేని సందర్భంలో ఇంటర్ ఎంపీసీ విద్యార్థులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందని అక్టోబర్ 28 సాయంత్రం 4 గంటల లోపు సింగరేణి ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ప్రభుత్వ వైద్య కళాశాల) రామగుండం నందు దరఖాస్తు స్వీకరిస్తామని అదనపు సమాచారం కొరకు పారామెడికల్ బోర్డు వెబ్ సైట్ https://tgpmb.telangana.gov.in/ సందర్శించాలని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బియ్యం వితరణ చేసిన మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 13,తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం 36 వ వార్డు వెంకంపేట కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిచ్చుల సత్తవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను 36 వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు, మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్,కొక్కుల నర్సయ్య,కోడూరి మల్లేశం, గోక లక్ష్మిరాజం, చిచ్చుల శ్రీనివాస్, జగిత్యాల దేవయ్య మరియు కుటుంబ సభ్యులు చిచ్చుల రాజు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్




పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )

తన ఆటోలో దొరికిన డబ్బును మళ్లీ ఆ యజమానికే అందేలా చేసి అందరితో శభాష్ అనిపించుకున్నాడు ఓ ఆటోడ్రైవర్. మనిషి నిజాయితీకి అద్దం పట్టే ఈ సంఘటన పెద్దపల్లి లో చోటుచేసుకుంది. ప్రయాణికురాలు తన బ్యాగును ఆటోలోనే మరిచి పోగా, ఆ బ్యాగును పోలీసుల సమక్షంలో సదరు ప్రయాణికురాలికి అందజేసి పెద్దపల్లి జిల్లా ఆటో డ్రైవర్ కుంభాల ప్రభుదేవాతననిజాయితీని చాటుకున్నాడు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంరంగంపల్లికీ చెందిన పర్లేళ్ల లక్ష్మి తన పని నిమిత్తం రంగంపల్లి నుండి ఆటోలో జెండా చౌరస్తా కు వెళ్లిన క్రమంలో ఆమె ఆటోలో తన చేతి సంచిని మర్చిపోవడం అతర్వాత ఆటో డ్రైవర్ కుంభాల ప్రభుదేవా తన ఆటోలో ప్రయాణికులు మర్చిపోయిన చేతి సంచిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి సమాచారం ఇవ్వగా ఎస్ఐ అట్టి ప్రయాణికురాలను గుర్తించి ఆటో డ్రైవర్ ద్వారా చేతి సంచిని ఆమెకు ఇప్పించడం జరిగింది. అట్టి సంచిలో తన 17 వేల రూపాయలు యధావిధిగా ఉన్నవని ఆమె తెలపగా, నిజాయితీ ని చాటుకున్న ఆటో డ్రైవర్ ప్రభుదేవను ఎస్ ఐ లక్ష్మణ్ రావు అభినందించారు

# కొడిమ్యాల మండల బీసీ నాయకుల ధర్నా భారీగా ట్రాఫిక్ జామ్

కొడిమ్యాల అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం పూడూరు గ్రామ ప్రధాన రహదారిపై బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు,గ్రామస్థులు కలిసి మంగళవారం భారీగా రోడ్డెక్కారు.కొడిమ్యాల మండలం చొప్పదండి నియోజకవర్గం రాష్ట్రంలోని బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ మండలంలోని పూడూర్ గ్రామ ప్రధాన రహదారిపై చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమం హోరాహోరీగా కొనసాగింది.ధర్నా సందర్భంగా “బీసీలకు న్యాయం చేయాలి”, “42% రిజర్వేషన్ మా హక్కు” అనే నినాదాలతో రహదారి మార్మోగిపోయింది.బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ – “రాష్ట్ర జనాభాలో బీసీ వర్గాలు మేజారిటీ అయినా ప్రభుత్వంలో వారికి సరైన ప్రాతినిధ్యం లేదు.సామాజిక న్యాయం జరగాలంటే 42% రిజర్వేషన్ తప్పనిసరి” అని తెలిపారు.అలాగే ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ, “తక్షణమే ఈ డిమాండ్ను పరిష్కరించకపోతే జిల్లా స్థాయి నుంచీ రాష్ట్ర స్థాయి వరకు భారీ ఆందోళనలకు దిగుతాం” అన్నారు.ఘటనకు సమాచారం అందుకున్న కొడిమ్యాల పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని, ధర్నా నిర్వహణకు మధ్యస్థంగా వ్యవహరించారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుని, బీసీ నాయకులతో చర్చించి ధర్నా ముగింపుకు దారి తీశారు.ధర్నాలో పాల్గొన్న బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు ఒళ్ళల లింగ గౌడ్.సామాజిక కార్యకర్త బింగి మనోజ్.రాచకొండ చంద్రమోహన్ భోగ రాకేష్ పూడూర్, కొడిమ్యాల, ఇతర గ్రామాల నుండి పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి రైతులను ఆదుకోవాలి సిపిఎం తరపున వినతి పత్రం



**సంగారెడ్డి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్యకు సోమవారం వినతి పత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ, నష్టపోయిన రైతులకు ఎకరానికి 20,000 రూపాయల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పరిహారం ఇవ్వకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఆరు కాలం కష్టపడి మూడు నెలల వర్షాల కారణంగా నష్టపోయినటువంటి రైతుల కన్నీటి గాథలు మంచివి కావని గవర్నమెంట్ వెంటనే రైతులకు నష్టపరిహారాన్ని అందించాలని లేనిచో సిపిఎం తరపున అన్ని ఏరియాలలో నష్టపరిహారం కోసం ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. రైతులు కూడా వచ్చి నష్టపరిహారం తరపున అన్ని విధాలుగా మాకు అండగా ఉంటారని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం



**మఠంపల్లి, అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక)**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు సోమవారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు, నిత్య హెూమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోక్తముగా నిర్వహించబడినది. దేవాలయం నిత్య అన్నదానంలో 100 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

## పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా: పెద్దల నరసింహ

**సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక అక్టోబర్ 13:**



కంటోన్మెంట్ ఐదో వార్డ్ వాల్మీకి నగర్ చెందిన కటికే లక్ష్మీబాయి అనారోగ్య నిమిత్తము నిమ్స్ హాస్పటల్లో చికిత్స కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సహకారం తో రూ. 1,50,000 /(ఒక లక్ష యాభై వేల రూపాయల) ఎల్ఓసి ని తెలంగాణ ఉద్యమకారుడు పెద్దల నరసింహ బాధితురాలు భర్తకు ఎల్ఓసి నీ అందజే యడం జరిగింది,పెద్దల నరసింహ మాట్లాడుతూ ప్రజలకు ప్రైవేట్ వైద్యము అందుబాటులోకి తీసుకురావడానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడు తుందని అన్నారు,పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆపదలో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మా ఆశయంగా పనిచేస్తున్నామని తెలియజేశారు..

## ఓటు చోరీ సంతకాల సేకరణ కార్యక్రమం

**-బోథ్ అఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి**



**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక- అక్టోబర్ 13:-**

బోథ్ పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ మరియు రాహుల్ గాంధీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటు చోరీ కార్యక్రమంలో భాగం గా అఎంసీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో బోథ్ పట్టణం లో ఓటు చోరీ సంతకాల సేకరణ పూర్తి చేయడం జరిగింది.

## ఊరుకొండపేటలో గృహాలకు 275-310 వోల్టేజ్ హైపవర్

**- పట్టించుకోని విద్యుత్ అధికారులు**

**ఊరుకొండ అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక )**



నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేటలో గృహాలకు 275 నుండి 310 వోల్టేజ్ హైపవర్ రావడం జరుగుతుందని గ్రామస్తులు అంటున్నారు.గృహాలకు 230 వోల్టేజ్ వరకు రావాలి కానీ అలా రావడం లేదు.ఎన్ని సార్లు చెప్పిన స్పందించని విద్యుత్ అధికారులు.ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో ప్రజలు. ఎల్రాక్టానిక్ వస్తువులు చెడిపోవడం జరుగుతుందని ఆవేదన పడుతున్న ప్రజలు.గత నాలుగు నెలలుగా అదే పరిస్థితి నెలకొంది, ప్రజల ప్రాణాలతో చెలగాటం ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకొని విద్యుత్ అధికారులు.

## కంగ్టి లో బాలుడి మృతి పల్స్ పోలియో చుక్కల మందు వలన కాదు

**-జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల**

**-కంగ్టి సంఘటనపై వెంటనే స్పందించిన కలెక్టర్**

**-కంగ్టి మండలం భీమ్రా గ్రామంలో మృతి చెందిన మూడు నెలల బాలుడు పోలియో చుక్కల మందు వల్ల కాదని జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మల తెలిపారు.**

**సంగారెడ్డి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా వైద్య అధికారి ఈ సంఘటనపై వెంటనే స్పందించారు. జిల్లా వైద్య అధికారి అందించిన వివరాలు, వైద్య అధికారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) కంగ్టి అందించిన వివరాల ప్రకారం స్వర్ణలత గారి మగ శిశువు (వయసు 3 నెలలు), భీమ్రా గ్రామం, కంగ్టి మండలం నివాసి ఈ శిశువును తల్లిదండ్రులు 12 అక్టోబర్ 2025న మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో గ్రామంలోని పల్స్ పోలియో బూత్‌కు తీసుకువచ్చారు. బూత్‌లో శిశువుకు పల్స్ పోలియో చుక్కలు ఇవ్వడం జరిగింది. అనంతరం 12:30 గంటల వరకు పర్యవేక్షణలో ఉంచారు. ఈ సమయంలో శిశువు సాధారణంగానే ఉన్నాడు, ఎలాంటి ఇబ్బందులు కనిపించలేదు. అనంతరం తల్లిదండ్రులు శిశువును ఇంటికి తీసుకెళ్లారు



.మధ్యాహ్నం సుమారు 1:00 గంటల సమయంలో, శిశువు నిరంతరంగా ఏడుస్తున్నాడని, ఒకసారి వాంతి అయ్యిందని తల్లిదండ్రులు బూత్‌కు తిరిగి తీసుకువచ్చారు. తల్లి తెలిపిన ప్రకారం, ఇంటికి చేరుకున్న తర్వాత బాటిల్ పాలు ఇచ్చారని తెలిపారు. విధుల్లో ఉన్న ఆశా వర్కర్, వెంటనే శిశువును వైద్య పరీక్ష కోసం కంగ్టి పిహెచ్‌సికి తీసుకెళ్లమని సూచించారు. అయితే తల్లిదండ్రులు శిశువును సుమారు మధ్యాహ్నం 2:00 గంటల సమయంలో కంగ్టి గ్రామంలోని ఒక ప్రైవేట్ వైద్యుడి వద్దకు తీసుకెళ్లారు. ఆయా వైద్యుడు శిశువును పరిశీలించి, వెంటనే పిహెచ్‌సి కంగ్టి వైద్య అధికారిని సమాచారం అందించారు.వైద్య అధికారి అక్కడికి చేరుకుని పరిశీలించగా, పెదవులు నీలిరంగులోకి మారడం, ముక్కు వద్ద నుండి నురుగు రావడం, శ్వాస ఆగిపోవడం గమనించారు. స్థానిక వైద్యుడు సుమారు మధ్యాహ్నం 2:15 గంటలకు శిశువు మృతి చెందినట్లుగా ప్రకటించారు.. తరువాత పిహెచ్‌సి కంగ్టి వైద్య అధికారి, తల్లిదండ్రులను ఒప్పించి, పోస్ట్‌మార్టం పరీక్ష కోసం శిశువు మృతదేహాన్ని నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ నిర్వహించిన మృతదేహ పరీక్ష (PME) ప్రకారం, శిశువు మరణానికి కారణం లారింజియల్ స్పాసమ్ (గొంతు పట్టు) వలన ఆహారం ఊపిరితిత్తుల్లోకి వెళ్లడం (అస్పిరేషన్) కారణమై ఉండవచ్చని డాక్టర్ అభిప్రాయపడ్డారు. కడుపులోని పదార్థాలను ప్రయోగశాల పరీక్షకు పంపించగా, తుది నివేదిక కోసం ఎదురుచూస్తున్నారు.అదేవిధంగా, అదే బూత్‌లో మొత్తం 108 మంది పిల్లలకు అదే వయల్ ద్వారా పల్స్ పోలియో చుక్కలు ఇవ్వబడగా, వారిలో ఎటువంటి ప్రతికూల ప్రతిక్రియలు నమోదు కాలేదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఈ మరణం వాక్సిన్‌కి సంబంధం లేని, ఆహారం ఊపిరితిత్తుల్లోకి పోవడం వలన ఉత్పన్నమైన శ్వాస ఆడకపోవడం (అస్ఫిక్షియా) కారణంగా సంభవించి ఉండవచ్చని భావించబడుతోంది. పోస్ట్‌మార్టం తుది నివేదిక అందిన తరువాత పూర్తి నివేదిక సమర్పించబడుతుదని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-పటాన్చెరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం..**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక**

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేపడుతున్న సంస్కరణల మూలంగా ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు రావడంతో పాటు, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు వివిధ పరిశ్రమల సహాయ సహకారాలతో నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మన ఊరు మన బడి పథకం ద్వారా 67 లక్షల రూపాయలతో నిర్మించిన 4 అదనపు తరగతి గదులు, ఆర్డిసి కాంక్రీట్ ఇండస్ట్రీస్ సి ఎస్ ఆర్



నిధులతో 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన మరో రెండు అదనపు తరగతి గదులను సోమవారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడంతో పాటు ఆధునిక వసతులతో విద్యాబోధనను అందిస్తున్నామని



పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ కంపెనీలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. పది లక్షల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలకు రంగులు వేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, పంచాయతీరాజ్ డిఇ సురేష్, ప్రమోద్ గౌడ్, ఆర్డిసి పరిశ్రమ ప్రతినిధి నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రెస్ మీట్ హనుమకొండ (వరంగల్) 13/10/025 ఎస్సీ

**తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 13**

మాలలను నమ్మించి గొంతు కోసిన కాంగ్రెస్ సర్కార్ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర మాలలంటేనే కాంగ్రెస్ అంటేనే మాలలు, అనుకునే మమ్మల్ని, ఎస్సీ వర్గీకరణ పేరుతో గొంతు కోసింది రేవంత్ రెడ్డి సర్కార్, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు కనీసం ఏ విధమైనటువంటి శాస్త్రీయ డేటా లేకుండా 2011 గాలి లెక్కలు పట్టుకుని, అంత సడన్గా ఎస్సీ వర్గీకరణ చేయవలసిన అవసరం ఏం వచ్చిందని ఈ సందర్భంగా ప్రశ్నిస్తాఉన్న దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం మిగతా వాటికి అక్కర్లేదా రేవంత్ రెడ్డి చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ



రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, రేవంత్,చంద్రబాబు మాల సామాజిక వర్గం పై కుట్రపన్ని అణిచివేస్తాఉన్నారు!! ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధంకండి మిత్రులారా ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్ ,. మిరియాల బాల శౌరి, మిరియాల చిన్నప్ప, దండు కుమార్ తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ %వీదీదూ, ఞాదీ, వీూ (ఞ%) నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్,

## ప్రభుత్వం ద్వారా ఉచితం శనగ విత్తనాల బస్తాలను రైతులకు పంపిణీ

**-బోథ్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్**

**-మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్, వాజిద్,**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 13 :-**

నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్ పథకం (పప్పుధాన్యాలు 2025) కింద బోథ్ మండలానికి శనగ విత్తనాలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది.(వెరైటీ ఎన్ బేగ్ - 47) 114 బ్యాగ్స్ (25 కేజీ) 1250 చొప్పున,264 బ్యాగ్స్ (25 కేజీ) -1500 రావడం జరిగింది. వీటితో పాటు విత్తన శుద్ధి కొరకు ట్రైకోడెర్మా విరిడి ప్యాకెట్ ప్రభుత్వం ద్వారా ఉచితం గా ఇవ్వడం జరుగుతుంది. అసక్తి గల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారికి పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ఇవ్వగలరు. ఈ కార్యక్రమం లో బోథ్ ఆత్మ చైర్మన్ రాజు యాదవ్ గారు, మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులు సంతోష్, వాజిద్, ఆత్మ డైరెక్టర్లు, షేక్ ఆభూద్ మడవి గంగారం మరియు రైతులు పాల్గొనారు.



# గంజాయి మత్తు పదార్థాలు సేవించే యువతకు అడ్డగా మారిన రామంతపూర్ చిన్న చెరువు

-చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కన్ తొలగించండి
-నూతనంగా ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ ను అందరూ వాడుకునే విధంగా అందుబాటులోకి తేవాలి
-తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది కొంగ్రెస్ పల్లి గిరిబాబు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 13ం ( తెలంగాణ పత్రిక)





తెలంగాణ ముఖ్యమంత్రి చెరువుల పరిరక్షణకై హైడ్రా అనే సంస్థను ఏర్పాటు చేసి దాని ద్వారా చెరువులను కాపాడుతూ ఇటీవల అంబర్పేట్ నియోజకవర్గం లోని నల్లకుంట చెరువుల్లో బతుకమ్మ సంబరాలు చేసుకోవడం హర్షనీయం కానీ రామంతపూర్ గ్రామంలోని చిన్న చెరువు గతంలో చాలా వైభవంగా ఉండేది యాదవ సోదరులు ఆ చెరువులో వారి బర్లని తీసుకెళ్లడం వాటిని శుభ్రంగా కడుక్కునేవాళ్ళు అలాగే బతుకమ్మ పండగ వచ్చినప్పుడు యావత్ రామంతపూర్ గ్రామమంతా అక్కడికి వెళ్లి బతుకమ్మను వదిలేవారు కానీ గత కొన్ని రోజులుగా రామంతపూర్ చిన్న చెరువు గంజాయి మత్తు పదార్థాలు సేవించే యువతకు అడ్డంగా మారింది అలాగే చెరువులో గుర్రపు డెక్క నిండుగా పేరుకపోవడం, గతంలో చిన్న చెరువు సుందరీకరణ పేరుతో వాకింగ్ ట్రాక్ నిర్మించారు కానీ అది వాకింగ్ ట్రాక్ కాస్త డంపింగ్ ట్రాక్ అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది కోంగ్రోన్ పల్లి గిరిబాబు అలాగే సోషల్ మీడియా ద్వారా హైడ్రాస్ సంస్థకి అలాగే స్థానిక కార్పొరేటర్ కు చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క నీ త్వరగా తొలగించాలని అలాగే వాకింగ్ ట్రాక్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి

-సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13



ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అదేశించారు.కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్,ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి ప్రజలు ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 55 ఫిర్యాదులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు బిఎస్ లత,బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్,జీవాకర్ రెడ్డి ,వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట భారతీయ జనతా పార్టీ మండల పక్షాన విలేకరుల సమావేశం

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 13, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో భారతీయ జనతా పార్టీ మండల పక్షాన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివిధ కుల సంఘాల నాయకులకు వివిధ రాజకీయ పార్టీ నాయకులకు గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా గుడి నిర్మాణంలో జాప్యాన్ని కలిసికట్టుగా అందరం అభివృద్ధి చేసుకోవడానికి గ్రామ ప్రజలతో కలిసి బ్రహ్మోత్సవాలు ,నూతన గుడి నిర్మాణం కొరకై మరియు నూతన కమిటీ ప్రజలంతా ప్రజాప్రతినిధులు అంతా కలిసి రావాలని భారతీయ జనతా పార్టీ కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా వివిధ పార్టీ నాయకులు ఏకతాటిపై వచ్చి తలా ఒక్క వేయి రూపాయిలు జమ చేసుకొని ఏడు వేయిల జనాభాలో 70 లక్షల రూపాయలు జమ చేసుకొని గుడి నిర్మాణం మొదలుపెట్టడానికి అందరు కలిసి రావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గంట బాలాకిషన్ గౌడ్ శ్రీ గాద రమేష్ మద్దుల బాల్రెడ్డి నేవూరి శ్రీనివాస్ రెడ్డి నంది నరేష్ పారిపల్లి సంజీవరెడ్డి దిటీ నరసయ్య వంగ శ్రీకాంత్ రెడ్డి బురక వేణు అంతర్పుల తిరుపతి పందిళ్ళ సత్య గౌడ్ చందుపట్ల రామిరెడ్డి అల్లం నవీన్ గాజుల దాసు మానక రాజు యాదవ్ సనుగుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల గర్జన తెలంగాణ బంద్

-బీసీ రిజర్వేషన్లపై జరిగిన కుట్రకు వ్యతిరేకంగా 18 న జరిగే తెలంగాణబంద్ ను విజయవంతం చేయండి
-గూడూరు మండల బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 13.
(తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో బీసీసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ) సమావేశం సోమవారం రోజున నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు పెద్దకాసు కుమారస్వామి, కట్ల విష్ణు హాజరై మాట్లాడుతూ.. ఈనెల 18 న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బంద్ విజయవంతం కోసం ఒక్కరోజు ముందస్తు అక్టోబర్ నెల 17వ, తారీకున విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి సమావేశానికి బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, బీసీ మేధావులు, వృత్తి సంఘాల నాయకులు, బీసీ ప్రజా ప్రతినిధులు, యువతీ, యువకులు బీసీ రైతులు, సమస్త బీసీ ప్రజానీకం అందరూ పాల్గొనాలని కోరారు. బీసీ కులాలు ఒకేగొంతుకగా ముందుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కోసం మండల వ్యాప్తంగా జరిగే ర్యాలీ, మహాధర్నా, జాతీయ రహదారి 365 దిగ్బంధం, వాణిజ్య, వర్తక, వ్యాపారల బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా, మండల నాయకులు నూకలసురేందర్, గుర్రపు యాకాంబ్రం, గుండెబోయిన మల్లేష్, నూకల ఉపేందర్, బ్రహ్మచారీ, దేవేంద్రచారీ, చిర్రబోయిన కుమార్, మండల ఉపేందర్,రాసమళ్ళ యాకయ్య, రాంచందర్, గెల్లే సాంబమూర్తి, పోతరాజు రవి, భీమగాని వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో ఆల్ ఇండియా సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్ పోటీలు ప్రారంభం

-దేశవ్యాప్తంగా 700 మంది క్రీడాకారులు పాల్గొనడం విశేషం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక




సంగారెడ్డి జిల్లా అమీన్పూర్‌లోని చేతన్ ఆనంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో యనక్స్ సన్‌రైజ్ ఆల్ ఇండియా సబ్ జూనియర్ (అండర్-13) ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆరు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా నుండి సుమారు 700 మంది క్రీడాకారులు తమ ప్రతిభను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన యువ క్రీడాకారులు భవిష్యత్తు బ్యాడ్మింటన్ తారలుగా ఎదగడానికి ఈ పోటీలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. ప్రతిభ చూపిన వారికి ఇది మంచి అవకాశమని పేర్కొన్నారు. ఈనెల 18న ముగింపు కార్యక్రమం జరగనుంది. విజేతలకు నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# వసతి గృహాలకు పంపిణీ చేసే సరుకుల ధరలు పెంచడం హర్షణీయం

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)



రాష్ట్రంలోని వసతి గృహాలకు సరఫరా చేసే సరుకుల ధరలను పెంచడం హర్షనీయమని తెలంగాణ గురుకుల కాంట్రాక్టర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి లింగమూర్తి, కోశాధికారి భాస్కర్ అనిల్,ఆర్గనైజింగ్ కార్యదర్శి నాగపురి మనోహర్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ గురుకుల అసోసియేషన్ తరపున ప్రభుత్వానికి వసతి గృహాల సప్లైదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఇతర అధికారులకు విన్నవించామని పేర్కొన్నారు. గత జూన్ నుండి వసతి గృహాలకు క్యాటరింగ్ కిరాణ, చికెన్, మటన్, కూరగాయలు పాత రేట్లతోనే వేస్తున్నామని దానివల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రేట్లు పెంచడం వల్ల కొంత ఉపశమనం కలిగిందని కాంట్రాక్టర్లు వాపోయారు. మార్కెట్లో ఉన్న రేట్ల ప్రకారం మరోసారి పెంచాలని కోరారు. సరుకుల రేట్లు పెంచినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిన విద్యార్థినికి సన్మానం



జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక)

జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం సుజాత - రమేష్ కూతురు సంజాయిని జాతీయ స్థాయి నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి, సంగారెడ్డి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందింది. ఆమె విజయాన్ని పురస్కరించుకొని కవ్వాల్ మాజీ సర్పంచ్ భానోత్ శేషారావు, మాజీ ఉప సర్పంచ్ తుడుం రాజేష్ ఆమెను శాలువాతో సత్కరించి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సలంతో ఉన్నతంగా చదివి మంచి ర్యాంకు సాధించడం గర్వించదగ్గ విషయమని, సంజాయిని ఘనతను స్ఫూర్తిగా తీసుకొని కవ్వాల్ గ్రామ విద్యార్థులు ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తుడుం శేఖర్, జునుగురు దుర్గయ్య, తుడుం పాపయ్య, దుర్గం రాజశేఖర్, తుడుం బుచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



చిట్యాల , అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక):

అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ జయప్రద, హెచ్ఎం రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని కొత్తపేట గ్రామంలో అంగన్వాడీ టీచర్ ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పిల్లల ఎదుగుదలకు సమతుల ఆహారము తీసుకోవాలని వ్యక్తిగత శుభ్రత, త్రాగే నీరు, వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా ఇవ్వాలని తల్లులకు పలు సలహాలు సూచనలు చేశారు .అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలంటే చిన్న వయసులోనే పిల్లలకు ఇవ్వాల్సిన సమతుల ఆహారము అందజేయాలి. వ్యక్తిగత శుభ్రత, తాగే నీరు, వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా ఇవ్వాలన్నారు. పిల్లల్లో జనరల్ నాలెడ్జ్ పెంపొందించే ఆటలు, కథలు, పాటలు, చిన్నచిన్న ఇంగ్లీష్ పదాలు చేయించాలని టీచర్ కు సూచించారు . అనంతరం ముగ్గురు గర్భవతులకు శ్రీమంతాలు, ఒక బాబుకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రావణి, ఆశా వర్కర్స్, మహిళలు పాల్గొన్నారు.

# అన్ని మతాల వారు కుల మతాలకతీతంగా మానవత్వం చాటాలి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కులమతాలకతీతంగా అన్ని మతాలవారు సమాజ సేవ చేస్తూ మానవత్వం చాటాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు.పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని ఒడ్డుగూడెం,షేక్ ఖాసిం,పాత పాల్వంచకు చెందిన షేక్ జానీ మియా,మహమ్మద్ యూసఫ్ బాబా,మహమ్మద్ ఖాదర్ బాబు, షేక్ యాకూబ్ మియా,షేక్ రహీం, హజ్(ఉమ్రా) యాత్రకు,సెప్టెంబర్ 17వ తేదీన వెళ్లి అక్టోబర్ 1వ తేదీన యాత్ర విజయవంతంగా ముగించుకొని వచ్చిన సందర్భంగా,కొత్వాల, వారిని సన్మానించారు. సోమవారం ఒడ్డుగూడెం,లోని,ఖాసిం, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన,గెట్ టు గెదర్, కార్యక్రమంలో వారిని శాలువా బొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ అన్ని మతాల సారాంశం పరోపకారమే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్,కె రామశేషం రాజు(పెద్దరాజు),చింతలచెరువు రమేష్,ఎస్ కె చాంద్ మియా, అహ్మద్ జానీ,యాకూబ్,అక్బర్,ఎస్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి లో గుంతలు

- పట్టించుకోని అధికారులు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- వాహనదారులకు తప్పని తిప్పలు

ఆత్మకూర్ : అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరులో 163జాతీయ రహదారి పాత బస్టాండ్ సమీపంలో ప్రమాదకరంగా మారిన పట్టించుకోరా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల విస్తారంగా కురుస్తున్న వర్షాలకు జాతీయ రహదారి దెబ్బతిని గుంతల మయంగా మారి రహదారిపైప్రయాణించే వాహనదారు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ గుంతలు పూడ్చకుండా వదలడంతో ద్విచక్ర వాహనదారులు నరకం అనుభవిస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట ప్రమాదానికి గురవుతూనే ఉన్నారు దీనికి తోడు రాత్రిపూట స్ట్రీట్ లైట్లు వెలుగకపోవడం వాహనదారులకు శాపంగా మారింది . జాతీయ రహదారి పైన ప్రయాణికుల సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ గుంతలు పూర్తి వాహనదారుల క్షేమంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

## -సిపిఎం నేత నాయిని నరసింహారెడ్డి



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

అమీన్పూర్ మండలం సుల్తాన్పూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం సీనియర్ నాయకుడు నాయిని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. పేదలకు ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూములపై ఇల్లు నిర్మిస్తే కేసులు పెడుతూ, పెద్దలు ఆక్రమిస్తే అధికారులు కనికరం చూపుతున్నారని ఆయన విమర్శించారు. 381 సర్వే నంబరులో పేదలకు కేటాయించిన స్థలాలపై సంవత్సరాలుగా నివసిస్తున్న రేకుల ఇళ్లు కూల్చివేయడం అన్యాయం అని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను రక్షించి, ఆక్రమణదారులపై కేసులు నమోదు చేయాలని ఆయన తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిలాని, గ్రామస్తులు యాదయ్య, ఆంజనేయులు, కిష్టయ్య, అరుణ, జ్యోతి, లక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

-ముధోల్ తహసిల్దార్ శ్రీలత

ముధోల్:12అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన తహాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఏవైనా సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ముధోల్ తహసిల్దార్ శ్రీలత అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను రాతపూర్వకంగా ఇచ్చినట్లయితే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివకుమార్, ఈవో అన్వర్అలీ, ఏపీఎం గురుచరణ్ తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా గుడిసె వాసుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 13




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ హాల్ ముందు నేడు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. వరంగల్ పరిధిలోని జక్కులొద్ది గుడిసె వాసుల సమస్యలను పరిష్కరించాలని, మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని గుడిసె వాసులకు ఇంటి నెంబర్లు, తాగునీరు ఇవ్వాలని కోరారు.

# ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం

భీమారం తెలంగాణ పత్రిక అక్టోబర్ 13






రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఆద్వర్యంలో జగిత్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పాలభిషేకం చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అభివృద్ధి విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి.వేములవాడ రాజన్న అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు 150 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.ఇప్పటికే 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం చేసుకున్నాం.శృంగేరి పీఠాదిపతులు,శాస్త్ర ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి.వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత ప్రాచీనమైన భీమేశ్వర ఆలయంలో ప్రత్యామ్నాయంగా ఆర్జిత సేవలు ఏర్పాటు చేయడం జరిగింది.భీమేశ్వర ఆలయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 3 కోట్ల 40 లక్షలతో భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసాం.కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు సూచనలు సలహాలు కూడా ఇది వరకు తీసుకున్నాం, ఇవ్వాళ సూచించిన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటాం.ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడి సూచనలు తీసుకుంటాం.రాజన్న ఆలయంలో సుమారు 64 నుండి 70 పిల్లర్లతో మండపాల నిర్మాణం చేసే క్రమంలో పెద్ద పెద్ద మిషన్స్ ద్వారా వేయాల్సి ఉంటుంది.ఆ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశారు.రాజన్న ఆలయ అభివృద్ధి ఒక్కడి ఏజెండా కాదు ఇది రాజన్న భక్తుల ఎజెండా.100 సంవత్సరాల కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు వసతులు కల్పించడానికి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.ఇల్లు నిర్మాణం జరిగేటప్పుడు ఇంట్లోనే ఉంటామా.అలోచన చేయండి.భక్తుల కోసం ఎవరు ఎలాంటి సూచనలు చేసిన తప్పకుండా గౌరవిస్తాం.పనులు జరిగే క్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశాము, భక్తులు గమనించాలి.రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవం.స్వామి వారికి జరిగే నిత్య పూజలు ఏకాంతగా జరుగుతాయి. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజిరెడ్డి, జిల్లా నాయకులు ఉరుమట్ల లక్ష్మన్, నీరటి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు పుప్పాల కొమురయ్య, మార్కెట్ కమిటీ సభ్యులు పల్లి భీమయ్య, సురకంటి రాజిరెడ్డి, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సయ్యద్, అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూరం అరుణ్, మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్, లచ్చనాయక్, అంగడి ఆనంద్ సీనియర్ నాయకులు చెక్కపెల్లి సంజీవ్, చెక్కపెల్లి శంకర్, బొమ్మెన ప్రశాంత్, పెద్దిరెడ్డి స్వామి, కొత్తపెల్లి అజేయ్, ఆవ శంకర్, గంట గంగరాజం, గంగారెడ్డి, బర్కం రాజశేఖర్, నిజమొద్దిన్, బందెల గంగాధర్, రాకేష్, అడ్లగట్ట ప్రేమ్, రెండ్ల మధు, బలసని మారుతి, పల్లి నర్సయ్య తదిరులు పాల్గొన్నారు..

# రామంతపూర్ హెూమియోపతి వైద్య కళాశాలలో హెూమియోపతి ఎక్స్పో

-పాత్రికేయుల సమావేశంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్ యన్ లింగరాజు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక)





హైదరాబాద్ రామాంతపూర్ లోని జె.ఎస్.పి.ఎస్ ప్రభుత్వ హెూమియోపతి వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ నెల 17, 18వ తేదీన హెూమియోపతి ఎక్స్పో-2025 కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ లింగరాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ నేటి సమాజంలో ఎంబీబీఎస్ వైపే కాదు అంతకంటే అద్భుతంగా హెూమియోపతి వైద్యం ఉంటుందని ఈ నెల 17, 18న జరిగే హెూమియోపతి ఎక్స్పో లో హెూమియోపతి వల్ల ఎన్నో వ్యాధులకు ఉన్న అద్భుతమైన చికిత్స విషయాలు, హెూమియోపతి వైద్యం అభ్యసించడం వలన ఉపయోగాలు ప్రజలకు, 9వ, 10వ తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకు తెలియచేయుటకు ఈ హెూమియోపతి ఎక్స్పో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వహించడం జరుగుతుందని తప్పకుండా ప్రజలు, విద్యార్థులు ఈనెల 17, 18న జరిగే హెూమియోపతి ఎక్స్పో కార్యక్రమంలో పాల్గొని హెూమియోపతి వలన కలిగే లాభాలను, ఇక్కడ అందిస్తున్న వైద్య విషయాలను, ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను తెలుసుకోవాలని ప్రినిపాల్ లింగరాజు తెలియచేశారు ఈ సమావేశంలో డాక్టర్ ఎం లింగరాజు ప్రిన్సిపల్ అండ్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఈ కృష్ణమూర్తి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పార్థసారథి ప్రోగ్రాం ఇన్చార్జ్ పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన ఎంఎల్ఏ

-అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే సంజయ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13



జగిత్యాల పట్టణ ధరూర్ క్యాంప్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక శాసన సభ్యులు డా.సంజయ్ సందర్శించారు.పాఠశాల బోధన తరగతులు, భోజన వసతులు, స్టోర్ రూమ్ ,వంట గది శుభ్రత, విద్యార్థినుల ఆరోగ్య వివరాల పట్టిక ,హాజరు పట్టికను తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఉపాధ్యాయులతో స్టాఫ్ రూం లో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థినుల అభ్యాసం హాజరు,తదితర సౌకర్యాలపై అధ్యాపకులతో చర్చించి పాఠశాలలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.పాఠశాలలో వసతులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. పాఠశాలలో వాటర్ సమస్య,డ్రైనేజీ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది. అధికారులతో మాట్లాడానని త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు.నీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేసి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు సుధాకర్, చందాపృథ్వీ బోయినపల్లి ప్రశాంత్ రావు,మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రముఖ సర్వేయర్ సర్వే వెంకటేశ్వరరావు దశదినకర్మల్లో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రముఖ సర్వేయర్,తిరుమల శెట్టి (సర్వే)వెంకటేశ్వరరావు,ఇటీవల మరణించారు.పాల్వంచ మునిసిపాలిటీ పరిధిలోని కాంట్రాక్టర్స్ కాలనీలో, సోమవారం ఆయన దశదినకర్మల సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని సర్వేయర్ కుమారుడు రవిశ్రీ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం,ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న సకినాల రాము తదితరులు పాల్గొన్నారూ పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం, గ్రామంలో,మంద సత్యనారాయణ మనమడు చిరంజీవి సుశాంత్(4సం//) అనారోగ్యంతో మరణించాడు.వారి కుటుంబానికి,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,దంతోజు కామాచారి,బాలాజీ నాయక్,జలగం వెంకటేశ్వర్లు,వీసం కృష్ణ ప్రసాద్,పాటి ధనమూర్తి,గాలం వెంకన్న,బానోతు లక్ష్మణ్,కాట్రేగుల నరసింహారావు,కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార మాస ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న

-ఐ,సి,డి,ఎస్,సూపర్వైజర్,సరోజిని

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని,న్యూ గొల్లగూడెం మేదర బస్తి 9 వ అంగన్ వాడి స్కూల్ నందు ప్రోగ్రాం నందు, పిల్లల పౌష్టికాహారంలో, పై అధికారుల సూచనల మేరకు, తగు మోతాదులో పౌష్టిక ఆహారం అందించాలని, పిల్లలకు గుడ్లు పాలు, సంబంధించిన కూరగాయలు తో కూడిన వంటకాలు అందించాలని, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు. ప్రీ స్కూల్ పిల్లలకు అక్షరాభ్యాసాలు. అన్నప్రాసనలు నిర్వహించడం జరిగినది,ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ సరోజినీ మేడం , అంగన్వాడీ టీచర్స్ సత్యవతి, లక్ష్మీ ,ప్రమీల, లత మరియు ఆయాలు తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
మంగళవారం,
అక్టోబర్ 14 2025
కరీంనగర్


# యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతా

**-యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్**

**మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 13**

జగిత్యాల జిల్లాలో గ్రామ గ్రామాన సభ్యత్వాలు పూర్తి చేసి యాదవులకు న్యాయంగా దక్కాల్సిన హక్కులు సాధించి యాదవుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతానని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..సోమవారం మేడి పల్లి మండలం పోరుమల్ల గ్రామ యాదవ సంఘ సభ్యుల సమావేశాన్ని యాదవ సంఘ భవనలో నిర్వహించారు.. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామాంజనేయులు యాదవ్, ఆసరి మల్లేష్ యాదవ్,దండికె అరవింద్ యాదవ్, మేడిపల్లి మండల నాయకులు కాడవేణి మల్లేష్ యాదవ్,





జక్కుల మల్లేష్ యాదవ్, ,లతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..అనంతరం పోరుమల్ల గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 61 మంది సభ్యత్వం తీసుకోగ వారికి జిల్లా ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ఈ కార్యక్రమంలో..పోరుమల్ల గ్రామ యాదవ సంఘ పెద్దమనుషులు మాధం మల్లయ్య, లక్కం కొమురయ్య, మాధం మల్లారెడ్డి, గుయ్య మల్లయ్య, మాధం కొమురయ్య, నారకట్ల రాజు, నారకట్ల మల్లేష్, ఐలవేణి వెంకటేష్, గుయ్య అంజన్న,లక్కం నరేష్, నారకట్ల పెద్ద బుమన్నా, రాజేందర్, భీమక్క, సాయవ్వ తదితరులు పాల్గొన్నారు..

# అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన

**-విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, విద్యార్థుల సౌకర్యాలు, పాఠశాల వసతుల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో సోమవారం పాత కొత్తగూడెం ప్రాంతంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, వసతులు, మద్యాహ్న భోజన వంటశాల, శానిటేషన్ వ్యవస్థలను ప్రత్యక్షంగా పరిశీలించారు.మద్యాహ్న భోజన వంటశాలలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత, శుభ్రత, మరియు మెనూ వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ముఖ్యమైన పాత్ర,వహిస్తున్నందున, ప్రతి రోజూ నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని సూచించారు. గుడ్లు, కూరగాయలు, పాలు వంటి పోషక పదార్థాలను తప్పక భోజనంలో చేర్చాలని ఆదేశించారు.కలెక్టర్ గుడ్లు వండుతున్నారా? అని ప్రశ్నించినప్పుడు సిబ్బంది, టెండర్ సంస్థ నుండి సరఫరా లభించలేదని తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, జిల్లావ్యాప్తంగా ఉన్న యూఆర్ఎస్ ( యు ఆర్ ఎస్ ) మరియు కేజీబీవీఎస్ (కేజీబీవీస్ ) పాఠశాలల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉన్నాయో గుర్తించి, తక్షణమే నివేదిక



సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆహార సరఫరాలో ఎటువంటి అంతరాయం రాకుండా నాణ్యతతో కొనసాగించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాల పరిధిలోని మరుగుదొడ్లు, స్నానగదులు, హాస్టల్ గదులను కలెక్టర్ పరిశీలించారు. కొన్ని సెప్టిక్ ట్యాంకులు బ్లాక్ అయ్యి ఉన్నాయని సిబ్బంది తెలియజేశారు. వీటి మరమ్మతులు సంబంధిత ఇంజనీరింగ్ అధికారుల ద్వారా వెంటనే చేయాలన్నారు. అదేవిధంగా పాఠశాల ఆవరణలో నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను శుభ్రపరచి, దోమల పెరుగుదలను నివారించడానికి సమయానుకూల చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల హాజరు, పాఠశాల విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా తెలుసుకున్నారు. గత సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేసినట్లు, ఈ సంవత్సరం కూడా అదే విధంగా పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు.పాఠశాల భవనం విద్యార్థుల సంఖ్యకు తగినంత కాకపోవడం అంశాన్ని సిబ్బంది వెల్లడించారు.



విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా చూడటం మన అందరి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. అవసరమైతే పాఠశాలను నూతన భవనంలోకి మార్చడం లేదా కొత్త ప్రదేశంలో కొత్త భవనం నిర్మించడం కోసం చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. పాఠశాల పరిశుభ్రతను మెరుగుపరచడానికి ఎలక్ట్రికల్ క్లీనింగ్ మెషిన్‌ను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, నేర్చుకునే ఉత్సాహానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. పాఠశాల పరిశుభ్రతలో ఎటువంటి నిర్లక్ష్యం చోటుచేసుకోరాదని బలంగా సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సెక్టోరియల్ అధికారి ఏ. నాగరాజ శేఖర్, ఏఈ రాజమౌళి, పాఠశాల ప్రత్యేక అధికారి రాంబాయి, బోధన సిబ్బంది మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకం

**-పి .ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్**

**సంగారెడ్డి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి**

కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా - జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారులతో సమాచార హక్కు చట్టం - 2005పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడారు ... ప్రతి సమాచార హక్కు చట్టంలో పారదర్శకత, జవాబుదారీతనం ఆవశ్యకమని, సమాచార హక్కు చట్టం నిర్వహణలో పారదర్శకత ప్రామాణికమని, అభ్యర్థులు దరఖాస్తు ద్వారా కోరిన సమాచారాన్ని చట్టం నిబంధనలకు లోబడి అధికారులు వ్యవహరించాలని తెలిపారు.






ప్రభుత్వ కార్యాలయాలలో సమాచార హక్కు చట్టం, అప్పిలేట్ అధికారులు, ప్రజా సమాచార, సహాయ ప్రజా సమాచార అధికారుల వివరాలతో బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటుచేయాలని అన్నారు. ఈ చట్టం అమలు ద్వారా పని సామర్థ్యం పెరుగుతుందని, దరఖాస్తుదారుడు కోరిన సమాచారాన్ని నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. ఈ చట్టంలో పొందుపర్చిన మినహాయింపులు తప్ప మిగతా అన్ని విషయాల్లో ప్రజలు కోరిన సమాచారాన్ని చట్టం ప్రకారం అందించాలి. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా సామాన్య ప్రజలకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారం తెలుసుకునే వెసులుబాటు కలిగిందన్నారు. ఈ చట్టం కింద వచ్చినా ఈ చట్టం కింద వచ్చిన దరఖాస్తులను నిర్మిత గడువు లోగా సమాచారం అర్జీదారులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జిల్లా కలెక్టర్ ఎం.హరిత**

**-ప్రజావాణికి 81 దరఖాస్తులు రాక**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక)**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి కలెక్టర్ ఎం.హరిత దరఖాస్తులు



స్వీకరించారు.అనంతరం ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ప్రజావాణికి మొత్తం 81 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ శాఖకు 48,పంచాయితీ రాజ్ శాఖకు 11,ఎస్పీ కార్యాలయానికి 5, ఉపాధి కల్పనాశాఖకు 4,సిరిసిల్ల మున్సిపాలిటీ,విద్యా శాఖకు 3 చొప్పున,పౌరసరఫరాలు,మత్స్య, వైద్యారోగ్య,రవాణా,సంక్షేమ,వేములవాడ మున్సిపాలిటీ,జిల్లా పరిషత్ కు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్,డీఆర్డీఓ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజనను సద్వినియోగం చేసుకోండి

**ముధోల్:12అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని మండల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ముధోల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉజ్వల యోజన పథకానికి ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. దీనికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్ సైజ్ రెండు ఫోటోలతో దరఖాస్తు చేసుకున్నట్లయితే ఉజ్వల యోజన పథకం కింద సిలిండర్ అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలకు చేరవేసేందుకు దేశ ప్రధానమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. మరిన్ని వివరాలకు 9666607567 సంప్రదించాలన్నారు.



# గీతంలో విజయవంతంగా ముగిసిన టెక్ ఫెస్ట్ జోనల్స్ 2025



**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక**

గీతం (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) హైదరాబాదు క్యాంపస్‌లో ఐఐటీ బాంబే సహకారంతో ఆసియాలోనే అతి పెద్ద సైన్స్ అండ్ టెక్నాలజీ ఫెస్టివల్ ఐ టెక్ ఫెస్ట్ హైదరాబాద్ జోనల్స్ 2025 విజయవంతంగా ముగిసింది. ఈఈసీఈ విభాగం, జీ-ఎలక్ట్రా (స్మార్ట్ సిస్టమ్స్ క్లబ్) ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు ఆవిష్కరణ, సాంకేతిక ప్రతిభను ప్రదర్శించారు. కోడ్ కోడ్, మెష్ మెరైజ్, కోజ్మో క్లెంచ్, టీఎఫ్ వో వంటి నాలుగు ప్రధాన పోటీలు నిర్వహించబడ్డాయి. దాదాపు 400 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ప్రొఫెసర్ టి. మాధవి పర్యవేక్షణలో, అధ్యాపకులు ఎం.నరేష్ కుమార్, బి. బాలాజీ నాయక్ సమన్వయంతో నిర్వహించారు. విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## పలు గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 13**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లోని నాగంపేట,ముస్తఫానగర్ గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుమిరిశెట్టి విజయ తిరుపతి వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈసందర్భంగా చైర్మన్ విజయ మాట్లాడుతు రైతు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని విజ్ఞప్తి చేశారు ధాన్యాం నిలువల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కేంద్రాల వద్ద సమకూర్చిందన్నారు రైతు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్క రైతు మోసపోకుండా అన్ని జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుంటుందని రైతులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏఎంసీ డైరెక్టర్లు పాక్స్ సంబంధిత అధికారులు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తున్నాం

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి, ఎండీ యాకుబ్.**



**పాలకుర్తి/తొర్రూరు,(తెలంగాణ పత్రిక ప్రతినిధి పున్నం సారయ్య) :**

తొర్రూర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు పంచాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అధికారులు నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకుబ్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో గోపాలగిరి రోడ్డు లో నిర్మించిన 284 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డబల్ బెడ్ రూమ్ ల దగ్గర లబ్ధిదారులందరితో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దొనుక దర్గయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ , మండల కార్యదర్శి ఎండీ యాకుబ్ మాట్లాడుతూ, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచేవరకు పోరాటం ఆగదని, అధికారుల మాట ప్రకారం లబ్ధిదారులకు ఇల్లు పంచి మాట నిలబెట్టుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తయి సరైనటువంటి రక్షణ లేక శిధిలావస్థకు చేరుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు పూర్తయి సుమారు నాలుగు సంవత్సరాలు పూర్తి అయినా కూడా ఇండ్లు పంచడం లేదని, కాంగ్రెస్ హయాంలోనైనా ఇండ్లు పంపిణీ చేస్తారా లేదో అని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారందరికీ పంచాలని లేనియెడల పోరాటం దశలవారీగా ఉధృతం చేస్తామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు , జమ్మల శ్రీను, రవి, సోమయ్య, అమీర్, పంపన శోభ, ఎడ్ల ధర్మయ్య, సాయిలు, వరలక్ష్మి, శ్రీలత, షమీన, అరుణ,అమీనా, గుజ్జ రేణుక, భవాని నాగమణి రాధ, రేవూరి శ్రీను, అఖిల్, బండి వసంత, మంగళపల్లి కృష్ణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



## జర్నలిస్టుల చొరవతో 24 గంటల్లోనే కుటుంబీకుల వద్దకు చేరుకున్న మానసిక వికలాంగుడు




మంచాల అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక ):-
జర్నలిస్టుల చొరవతో 24 గంటలలో మానసిక వికలాంగుడు పూసల నరేందర్ కుటుంబానికి చేరుకున్నాడు.రంగారెడ్డి జిల్లా మంచాల మండలం విలేకరులు హనుమంతు సుదర్శన్,మ్యాడం గోవర్ధన్ ల చొరవతో పూసల నరేందర్ కి విముక్తి కలిగింది.సంవత్సర కాలం నుండి మతిస్థిమితం కోల్పోయి ఆశ్రమంలో ఉంటున్న వ్యక్తిని పోలీసుల ఆధ్వర్యంలో మానవ సేవ ఆశ్రమం వారు కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.జగిత్యాల జిల్లా జగ్గసాగర్ నుండి పని కోసం వచ్చిన పూసల నరేందర్ రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి మతిస్థిమితం కోల్పోయి మంచాల మండలం ఆగపల్లి గ్రామంలోని ఒక అనాధాశ్రమంలో ఉంటున్నాడు.ఈ విషయంపై కుటుంబ సభ్యులు బోడుప్పల్ పోలీస్ స్టేషన్ లో 24 జనవరి 2025న ఫిర్యాదు కూడా చేశారు.ఆదివారం రోజు ఆశ్రమాన్ని సందర్శించడానికి వచ్చిన విలేకరులు ఆశ్రమంలో ఉన్న నరేందర్ ను ఎక్కడి నుంచి వచ్చావని ప్రశ్నించగా అతడు చెప్పిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లాలోని జగ్గసాగర్ ప్రాంతవారికి,గ్రామ పెద్దలకు చరవాణి ద్వారా సమాచారం అందించడంతో సోమవారం ఉదయం నరేందర్ భార్య శ్రీలత,బావమరిది అనిల్ కుమార్ లు వచ్చి నరేందర్ ను స్వగ్రామానికి తీసుకెళ్లడం జరిగింది.దీంతో కుటుంబ సభ్యుల సంతోషానికి అవధులు లేవని ఆనందభాష్పాలతో తెలిపారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రహదారి దిగ్బంధం



మందమర్రి టౌన్ అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఉదారి చంద్రమోహన్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డా" నీలకంఠేశ్వర రావు, నాయకత్వంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ ల ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే నేపథ్యంలో మందమర్రి పట్టణంలోని మార్కెట్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ లు మాట్లాడుతూ. ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రలు ఇకనైన మానుకుని బీసీల హక్కుల కోసం పోరాడుతున్న వారికి మద్దతు ఇవ్వాలని వారు కోరారుస్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ మరియు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారం సాధ్యమవుతుందని, ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, మద్ది వేణుగోపాల్, మహారాజుల సంపత్, ఎండి కలీం, ఎం శంకర్, జమల్పూరి సత్యనారాయణ, యోగానంద రావు, నెల్లి వీరయ్య, బల్ల శంకర్, రమేష్, దయ్యాల సదయ్య, జక్కుల రాజం, శ్రీనివాస్ మరియు యూత్ నాయకులు అరకటి రవీందర్, శ్రావణ్ కుమార్, చీర్ల రాజు ఎండి వసీం, పున్నం రాజు, ఓమేశ్వర్, కళ్యాణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం

మందమర్రి టౌన్ అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)



మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో ఉన్న మీ (ఈ) సేవ కేంద్రం మేనేజర్ ఉపేందర్ మరియు ఇంచార్జి జనార్ధన్, మందమర్రి పట్టణ ప్రాంత ప్రజలకు పౌర సౌకర్యాల సేవల నిమిత్తం మీ సేవ కేంద్రానికి వస్తున విద్యార్థులను, యువకులను, వృద్ధులను, అవహేళన చేస్తూ, ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ, ప్రజలకు తెలియని విషయాలు సలహా సూచనలు ఇవ్వకపోక వారినీ బెదిరిస్తూ , సమయపాలన పాటించకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న తరుణంలో మీ సేవ మేనేజర్ ఉపేందర్ మరియు ఇంచార్జి జనార్ధన్, పై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్డిఓ కి మరియు కలెక్టర్ దీపక్ కుమార్,కి మందమర్రి పట్టణ అఖిల పక్ష పార్టీ నాయకులు, యువ నాయకులు ,సోషల్ మీడియా వారియర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఆర్డీఓ మరియు కలెక్టర్ దీపక్ కుమార్, సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటాము అని హామీ ఇవ్వడం జరిగింది...ఈ కార్యక్రమంలో పట్టణ అఖిల పక్ష పార్టీ నాయకులు, ,యువ నాయకులు, ఆకారం రమేష్, బండి శంకర్,సతీష్, కత్తి రమేష్, సొత్కు ఉదయ్,సిపేల్లి సాగర్, రాయబారపు కిరణ్, చిప్పకుర్తి శశిధర్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ హిల్స్ కురుమ నగర్ లక్ష్మీ నరసింహ కాలనీలకు మహార్దశ

-ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్ నిర్మాణం
-లక్ష్మీ నరసింహ కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి పనులు
-సీఎం రేవంత్ రెడ్డి చొరవతో డివిజన్ కు భారీగా నిధులు
-పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 13( తెలంగాణ పత్రిక)
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులు రాక, అభివృద్ధి పనులను చేయకపోవడంతో కాలనీలలో సమస్యలు పెరిగిపోయాయని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నాడు మల్కాజ్‌గిరి ఎంపీగా, నేడు సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని గుర్తు చేశారు సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు కృషి చేసే ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరేమేశ్వర్ రెడ్డి సారధ్యంలోనియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేలా కావాల్సినన్ని నిధులను మంజూరు చేయిస్తున్నారు. ఉప్పల్ డివిజన్‌లోనూ అభివృద్ధి పనులు చకచకా వేగంగా జరుగుతు న్నాయని కార్పోరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు ఉప్పల్ లోని ఉప్పల్ హిల్స్ లో రూ.55 లక్షలతో స్ట్రాం వాటర్ పైపు లైన్, లక్ష్మీ నరసింహ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఉప్పల్ లో రూ.27 కోట్లతో నల్లచెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ దుర్గం నవీన్ యాదవ్. బాజా అబ్బయ్య గోవింద్ ఈగ ఆంజనేయులు ముదిరాజ్ సల్లా ప్రభాకర్ రెడ్డి,పి రామచందర్ మంగ సుధాకర్ యాదవ్,టి శ్రీనివాస్ రెడ్డి అక్కు రవి కుమార్ స్వామి మహేందర్ సంజయ్ హుస్సేన్ కుమార్ ఎన్ కిట్టు శేఖర్ రాములు బాజా అబ్బయ్య , నర్సింహ గౌడ్ , ఊషయ్య రాజు చారి ఎం అయిలయ్య బాబూరావు శ్రీనివాస్, సైదులు కృష్ణ రాజ్ కుమార్ చట్టి రామకృష్ణ ,రమేష్, రాములు సోమేష్, గుర్రం రమేష్, నరేందర్.ఎండి హర్షద మాజిద్.రవీందర్ . కొమురయ్య కుమార్ హరీష్ ,దయాకర్ యాదవ్

## ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- భూమిపూజలో పాల్గొన్న సుడా చైర్మన్



కరీంనగర్ టౌన్,అక్టోబర్13(తెలంగాణ పత్రిక)
కరీంనగర్ నగర శివారు ప్రాంతాలు బొమ్మకల్,ముగ్దుంపూర్, కరీంనగర్ రూరల్ మండలం లోని చర్లభుత్కూర్,చామన్ పల్లి గ్రామాల్లో పలువురు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లకు భూమిపూజ కార్యక్రమాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.అనంతరం నరేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు ఉండాలన్నదే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఆనాడైన ఈనాడైన ఇందిరమ్మ రాజ్యంలోనే ఇళ్లు కట్టించడం జరుగుతుందని మిగితా ప్రభుత్వాలు మాటల వరకే పరిమితం అయ్యాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్హులై ఉండి ఇళ్లు మంజూరు కాక మిగిలిపోయిన ప్రతి ఒక్కరికి రాబోయే రోజుల్లో తప్పకుండా మంజూరు చేస్తామని నరేందర్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు సాయిని తిరుపతి, మండల్ అధ్యక్షులు కామరెడ్డి రాంరెడ్డి, వైస్ చైర్మన్ బీరం ఆంజనేయులు,మీసాల సాయిలు,గంగయ్య,నరసయ్య, కూర నరేష్ రెడ్డి,బుర్ర నారాయణ,రంగయ్య,జగ్గాని కనకయ్య,శంకరయ్య,బుర్ర గంగయ్య,రామస్వామి, దామోదర్ రెడ్డి, దిలీప్ రెడ్డి, బుసా సాయి,రాము, సుదర్శన్,బుర్ర హరీష్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రద్ధ శస్త్ర చికిత్సకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం

-యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి..



వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక).
కల్వల గ్రామానికి చెందిన సంగి సందీప్ కుమార్తె శ్రద్ధ ఇటీవలే ప్రమాదానికి గురైకాగా, అన్ని పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు శ్రద్ధ తలలో చిన్న ఎముక విరిగిందని డాక్టర్లు శ్రద్ధకి ఆపరేషన్ చేశారు. మరల పర్యవేక్షణ చేసిన డాక్టర్లు శ్రద్ధ తలలో ఎముక ఇన్ఫెక్షన్ అయ్యిందని తెలిపారు.మరలా డాక్టర్లు వైద్యం చేయాలని ఎక్కువ మొత్తంలో ఖర్చవుతుందని తెలియజేశారు. ఆ ఎముక స్థానంలో కృత్రిమ బోన్ అమర్చాలని తెలుపగా,యుఫ్ టి వి సీఈఓ ఉదయ నందన్ రెడ్డి కి,నా కుమార్తె పరిస్థితిని తెలియజేసిన వెంటనే, ఉదయ నందన్ రెడ్డి మానవత్వంతో స్పందించి, సోమవారం తన అనుచరులచే 20,000/- ఇరువై వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సహాయాన్ని అందించిన యుఫ్ టి వి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి కి, కుటుంబం, గ్రామస్తుల తరపున శ్రద్ధ తండ్రి సందీప్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దాసరపు ప్రభాకర్, వెన్నంపల్లి నారాయణ, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి, దాసారపు రాజు, మంతెన శ్రీధర్, తాళ్లపెల్లి కుమారస్వామి, సిరిగిరి రాజశేఖర్, దాసారపు అశోక్, వంశీకృష్ణ, లోకేష్, పస్తం కుమార్ స్వామి, నీల ప్రభాకర్, సంగి మహేందర్, గట్టయ్య, చల్లూరి హరీష్, దాసారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చోడ జూనియర్ కళాశాలలో సిపిఎర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు

-జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత
-ఇచ్చోడ పీహెచ్ వైద్యులు కిరణ్,మధురిమ




బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 13 :-
ఇచ్చోడ మండల కేంద్రంలోని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత (డీటీసిఓ)మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కిరణ్ మరియు మధురిమ వారి ఆధ్వర్యంలో మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో సోమవారం రోజునా సిపిర్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ నెల అక్టోబర్ 13- నుండి అక్టోబర్- 17 వరకు సిపిర్ పై అవగాహన సదస్సులు జరుగునున్నాయి. సిపిర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి తెలియజేయడం జరిగింది. అలాగే కార్డీఓ పుల్మనరీ రెసుసైటేషన్, రెస్క్యూ బ్రీతింగ్ (సిపిర్)ను విద్యార్థులతో చేసి చూపించడం జరిగింది గడిచిన కొన్ని సంవత్సరాల నుంచి చాలామంది గుండె జబ్బులు బారిన పడుతున్నారు మరియు ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ జరిగిన వారికి సిపిఆర్ చాలా కీలకంగా ఉంటుంది సిపిఆర్ చేసినట్లయితే అటువంటి వారు తొందరగా కోలుకుని అవకాశం ఉంటుందని జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుమలత వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మానందరెడ్డి(సి ఎహ్ ఓ)ప్రశాంత్,(మ్మెలప్వ)రాజు భాయి,(పీహెచ్),అన్నపూర్ణ(ఎహెస్) రాథోడ్ కైలాస్, సుభాష్పైల్ట్ అసిస్టెంట్) సుజాత మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొనడం జరిగింది.

## మల్లారెడ్డిపల్లిలో ముగిసిన బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు

-విజేతలకు బహుమతులు ప్రధానం
-క్రీడలలో గెలుపు ఓటమి సహజం.
-జిల్లా యువజన అధికారి వెంకట రాంబాబు



వీణవంక ప్రతినిధి,అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక).
వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామం లో భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు,క్రీడా మంత్రిత్వ శాఖ,మై భారత్, యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్- మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ లెవల్ క్రీడా పోటీలు(కబడ్డీ,వాలీబాల్,చెస్,క్యారమ్, షాట్ పుట్ )ముగిసాయి.ఈ పోటీల సందర్భంగా విజేతలకు,జిల్లా యువ అధికారి వెంకట రాంబాబు బహుమతులను అందజేశారు.వాలీబాల్ ప్రథమ బహుమతిమల్లారెడ్డిపల్లి,ద్వితీయ బహుమతి చెంజర్లకబడ్డీ మొదటి బహుమతి మర్రిపెల్లిగూడెం,ద్వితీయ బహుమతి మల్లారెడ్డిపల్లి సాధించారు.ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రె నాని,మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,దూలం సురేష్,గోనెల పెద్దులు, రాయణవేణి తిరుపతి, దూలం నరేష్, నల్లవెల్లి శంకర్, కొలిపాక శ్రీను, సమ్మయ్య, శ్రీనివాస్ కుమార్, రాజయ్య క్రీడాకారులు, రాము, ప్రశాంత్, బాలస్వామి, మురళీ, అనిల్, గణేష్, రాజు, గోపి విజయ్, చందు, అఖిల్, నాని గ్రామస్తులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రహిత నగరంగా వరంగల్ - ఉచిత మెగా వైద్య శిబిరం

**-వికాస తరంగిణి ప్రతిమ హాస్పిటల్ వారి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ తెలంగాణ పత్రిక**

హనంకొండ హరిత సర్కిల్ వికాస తరంగిణి కార్యాలయం లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో 79 వ స్వాతంత్ర దినోత్సవం పరస్కరి%శీ%చుకొని ఉమ్మడి వరంగల్ నగరాన్ని క్యాన్సర్ రహిత నగరంగా మార్చాలనే సత్ సంకల్పం తో శ్రీ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి ఆశయం తో వికాస తరంగిణి ప్రతిమ హాస్పటల్ డాక్టర్స్ యజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యము పై శ్రద్ధ వహించాలని ప్రధమ చికిత్స తదితర పరీక్షలు పూర్తి ఉచితమని వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ బచ్చు.రాధాకృష్ణ



నర్సంపేట వికస తరంగిణి బృందం పాల్గొని కరపత్ర ఆవిష్కరణ చేశారు, మున్ముందు శ్రీ రాధాకృష్ణ గారు మాట్లాడుతూ శ్రీ స్వామి వారి 69 వ తిరునక్షత్ర మహోత్సవం ఈ మాసం 22న ఉన్న సందర్భంగా భగవత్ సేవయే భాగవత సేవగా కుగ్రామాల్లోని హిందూ ఆలయాల అభివృద్ధి, అక్కడి ప్రజల సంస్కృతి ఆలయ దర్శనం పర్వదినాల్లో వేడుకలు అర్చక స్వామి ధర్మకర్తలతో గర్భాలయ విశిష్టత ఆగమ శాస్త్ర ప్రకారం అవసరమైతే పూజా విధానం నేర్పడం, ప్రజలచే ఆధ్యాత్మిక భజనలు, కోలాటాలు, పారాయణాలు, సెంట్రల్ కమిటీ వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గ్రామాల్లోని ఆలయాల కీ నూతన ఓరవడి సృష్టించాలని వారికి అక్కడ ఒక జ్ఞాపిక ఇవ్వాలని స్వామి వారి సంకల్పం నెరవేర్చాలని ప్రతి హిందువు వారి వారి కులాన్ని గౌరవించుకోవాలని చెప్పారు, అనంతరం మంగళశశానాలతో కార్యక్రమం. ముగిసింది ఇట్టి కార్యక్రమం లో నర్సంపేట శాఖ వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ. కృష్ణారావు, కార్యదర్శి రంగనాధ స్వామి కోశాధి కారి ఎం. రేణుక, సభ్యులు మల్యాల.వినయ్, రాజు కల్పన, తదితరులు పాల్గొన్నారు..

# బెస్ట్ అవేబుల్స్ స్కూల్‌లో విద్యార్థుల భవిష్యత్తు పరేషాన్

**-వెంటనే బకాయిలు విడుదల చేయాలని ఎన్ఎఫ్ప్రీ వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ డిమాండ్**

**బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 13 :-**

ఆదిలాబాద్ జిల్లాలోని బెస్ట్ అవేబుల్స్ స్కూల్ లో గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం నుండి బకాయిలు విడుదల కాకపోవడం వల్ల పేద కుటుంబాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ కారణంగా స్కూల్ యాజమాన్యం విద్యార్థులను తరగతులకు రానివ్వకపోవడం, "దసరా సెలవుల తర్వాత స్కూల్‌కు రావద్దు" అని హెచ్చరించడం తల్లిదండ్రుల్లో ఆందోళనకు దారి తీసింది. జాతీయ మానవ హక్కుల సంఘం (అంఫ్రా) అదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ శ్రీ రాథోడ్ సందీప్ ఈ




వ్యవహారంపై తీవ్రంగా స్పందిస్తూ "విద్య అనేది ప్రతి చిన్నారి యొక్క మౌలిక హక్కు. ఆర్థిక ఇబ్బందులు లేదా ప్రభుత్వ బకాయిల పేరుతో విద్యార్థుల భవిష్యత్తును ఆపడం చట్ట విరుద్ధం. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేసి విద్యార్థుల విద్య కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలి" అని పేర్కొన్నారు. ఈ సమస్యపై సోమవారం రోజు విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని విన్నపత్రం సమర్పించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.శ్రీ రాథోడ్ సందీప్ విద్యార్థుల తరఫున మాట్లాడుతూ "ప్రతి విద్యార్థి భవిష్యత్తు రక్షించడం ప్రభుత్వ బాధ్యత. విద్యను వ్యాపారంగా చూడడం మానవ హక్కులకు విరుద్ధం. జిల్లాలోని విద్యార్థులు చదువును కోల్పోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అని అన్నారు.

# డిజిటల్ హ్యుమానిటీస్ పై అధ్యాపక వికాస కార్యక్రమం గీతంలో ప్రారంభం

**-జాదవ్‌పూర్, ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్లు తమ నైపుణ్యాన్ని పంచుకుంటున్నారు**

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 11 తెలంగాణ పత్రిక**

గీతం (డీమ్డ్ టు బి యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్‌ఎస్)లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'డిజిటల్ హ్యుమానిటీస్' పై మూడు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్డీపీ) సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా సాంప్రదాయ మానవీయ శాస్త్రాలను ఆధునిక డిజిటల్ సాంకేతికతలతో అనుసంధానించే పద్ధతులపై అధ్యాపకులకు ఆచరణాత్మక శిక్షణ అందించబడుతోంది. ఇందులో టెక్స్ట్, ఆడియో డిజిటలైజేషన్, మెటాడేటా సృష్టి, డేటా విజువలైజేషన్, టెక్స్ట్ విశ్లేషణ వంటి అంశాలపై నిపుణులు మార్గనిర్దేశం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ కల్చరల్ టెక్స్ట్ అండ్ రికార్డ్స్ (ఎస్‌సీటీఆర్)



డైరెక్టర్ ప్రొఫెసర్ అభిజిత్ గుప్తా "డిజిటైజేషన్ అండ్ ఆర్కైవింగ్: ది జర్నీ ఆఫ్ ఎస్‌సీటీఆర్" అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు. ఆయన డిజిటల్ సంరక్షణ ప్రాధాన్యతను వివరించి, భవిష్యత్తు తరాలకు సమాచారాన్ని భద్రపరచడం ఎంత ముఖ్యమో వివరించారు. డాక్టర్ అమృతేష్ బిశ్వాస్ "జ్ఞానాన్ని సంగ్రహించడం: ఫోటోగ్రఫీ, డిజిటలైజేషన్, డిజిటల్ ఆర్కైవ్స్ నిర్మాణం", "వినగల గతాన్ని కాపాడటం: సౌండ్ ఆర్కైవింగ్, డిజిటలైజేషన్" అంశాలపై విలువైన విషయాలను పంచుకున్నారు. కార్యక్రమానికి స్వాగతం పలికిన డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, ఈ ఎఫ్డీపీ ప్రధాన లక్ష్యాలను వివరించిన ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్, డాక్టర్ బనేకర్ తుషార్ వినాయక్, డాక్టర్ రెస్మి పాడియన్ మద్దతుతో డాక్టర్ మండల్ సమన్వయం చేస్తున్నారు. రానున్న రోజుల్లో ఐఐటీ ఢిల్లీ ప్రొఫెసర్ అర్జున్ ఘోష్, జాదవ్‌పూర్ యూనివర్సిటీ పరిశోధకురాలు రీసూమ్ పాల్ వంటి నిపుణులు ఆచరణాత్మక అంతర్దృష్టులను పంచుకోనున్నారు. గత ఏడాది నిర్వహించిన డిజిటల్ హ్యుమానిటీస్ ఎఫ్డీపీకి కొనసాగింపుగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. విద్యా ఆవిష్కరణ, అంతర్‌శాఖ నైపుణ్యాల పెంపు పట్ల గీతం విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తోంది.

# ఓట్ చోరీని అడ్డుకుందాం ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం

**-ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు.**

**-ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం.**

**-మండల అధ్యక్షులు పెద్ది కుమార్.**

**హుజురాబాద్ అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)**

సోమవారం రోజున ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఏఐసీసీ , పిసిసి , డిసిసి హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో అవగాహన పెంచేందుకు "ఓట్ చోరీ" పేరిట సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైన హక్కు. ప్రజల ఓటుతోనే ప్రభుత్వం ఏర్పడుతుంది. కానీ దేశంలో ఎన్నికల సమయంలో ఓట్లు చోరీ చేయడం, ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగుతున్నాయి.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఓటు చోరీకి వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఓటు చోరీతో దేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలతో దేశ



ప్రజలను దయనీయమైన స్థితిలోకి నెడుతుంది.ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు. కాంగ్రెస్ పార్టీ దీన్ని తీవ్రంగా ఖండిస్తోంది అని అన్నారు. ప్రజల ఓటు విలువను కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ ఈ అవగాహన కార్యక్రమం ప్రారంభించింది. మా లక్ష్యం ప్రతి ఓటరికి తన ఓటు విలువను గుర్తు చేయడం,దాన్ని కాపాడుకోవడం.ప్రజాస్వామ్యం బలపడాలంటే ఎన్నికలు నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగాలి.ఓటు చోరీ ఆపు ప్రజాస్వామ్యాన్ని రక్షించు అనే నినాదంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఈ అవగాహన సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో



కనుమల్ల సంపత్, వంగ రామకృష్ణ, మేష రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మరి వీరారెడ్డి, మూడెడ్ల రమేష్, భోగం సాయిరాం, మేకల సురేష్, గుడిశాల పరమేశ్వర్, పెద్ది శివకుమార్, మారేపల్లి ప్రశాంత్, గొడుగు మానస, రేణిగుంట్ల రవీందర్, గూడెపు ఓదెలు, గంగారం మహేష్, భోగం చిరంజీవి, భోగం పృధ్వి, జక్కు కుమార్, దంసాని తిరుపతి, రాజేందర్, బొమ్మిడి సతీష్, సప్పి రవి, మొగిలిపాక శ్రీనివాస్, బుర్ర విజయ్ కుమార్ ,పైడిపల్లి దేవేందర్, జంగం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-గొప్ప మనసును చాటుకున్న తోటి స్నేహితులు**

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక):-**

అకాల మరణం చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి స్నేహితులు తమ గొప్ప మనసును చాటుకున్నారు.ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి శ్రీనివాస్ ఇటీవలే అనారోగ్యంతో ఆకాల మరణం చెందారు.కాగా 10వ తరగతి 2007 బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ స్నేహితులు,ఉపాధ్యాయులు కలిసి ఆదివారం సాయంత్రం శ్రీనివాస్ కుటుంబానికి రూ.55 వేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ కుటుంబానికి వారి పిల్లల చదువుకు భవిష్యత్తులో ఎల్లపుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు,2007 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన చంద్రయ్య



**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13**

జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి నూతన కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు బొమ్మకంటి చంద్రయ్య,కార్యదర్శి ఎల్ల వేణు,ఉపాధ్యక్షులుగా వీరన్న, గంగరాజు, సంయుక్త కార్యదర్శులుగా నారాయణ, యూసఫ్ ఎన్నికైనట్లు ప్రకటించారు. ప్రభుత్వ ఉద్యోగులు,ఉద్యోగ సంఘాలు, ప్రభుత్వంచే గుర్తించబడి జిల్లా స్థాయి సివిల్ సర్వీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ శాశ్వత సభ్యత్వం కలిగి వుండి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగే అధికారిక సమావేశాలకు అర్హత కలిగి ఉన్న తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం అనుబంధ జిల్లా శాఖ జగిత్యాల జిల్లా కార్యవర్గం కాలపరిమితి ఈ నెల 19వ తేదీతో ముగియనున్నందన కేంద్ర సంఘం ఆదేశాల మేరకు గత నెల 14వ తేదీ నుండి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించబడి 12 వ తేదీన జిల్లా సంఘం కార్యాలయం యందు జిల్లా సంఘం అధ్యక్షులు చంద్రయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో మూడు సంవత్సరములకు నూతన కార్యవర్గమును ఎన్నుకున్నట్లు ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రొసీడింగ్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ జిల్లా కలెక్టర్లతో పాటు జిల్లా స్థాయి అధికారులందరికి పంపినట్లు జిల్లా సంఘం అధ్యక్షులు బి. చంద్రయ్య, కార్యదర్శి ఎల్ల వేణు తెలిపారు. నాల్గవ తరగతి ఉద్యోగుల శాశ్వత నియామకాలను ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,ఔట్ సోర్సింగ్ పై పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, కారుణ్య నియామాల విషయంలో 5 శాతం నిష్పత్తి విధానాన్ని ఎత్తివేయాలని,నిత్యావసర వస్తువుల కొనుగోలు శక్తి పడిపోయిందని, ఉద్యోగులకు ఇవ్వవలసిన కరువు భత్యం ఇవ్వాలని, విద్యార్హతలున్న నాల్గవ తరగతి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, పలు తీర్మానాలను ఆమోదించినట్లు ప్రకటనలో తెలిపారు.

# చిన్నారుల కలల లోకం లోకి అడుగులు

**- ప్రగతిలో 3డి ప్లానిటోరియం అనుభవం!**




**రాయికల్, అక్టోబర్ 13(జర్నలిస్ట్ మిర్రర్):**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ప్రగతి పాఠశాలలో సోమవారం నిర్వహించిన 3డి ప్లానిటోరియం విజ్ఞాన కార్యక్రమం అన్ని వయసుల విద్యార్థులను ఆకట్టుకుంది. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు నక్షత్రాలు, గ్రహాలు, గెలాక్సీల అద్భుత ప్రపంచాన్ని ప్రత్యక్షంగా వీక్షించి మంత్రముగ్ధులయ్యారు.చిన్న తరగతుల విద్యార్థులకు సౌరమండల పరిచయం, భూమి-చంద్రుని కదలికలు, పగలు-రాత్రి మార్పు, ఋతువుల మార్పు వంటి అంశాలను సరళంగా చూపించగా,పెద్ద తరగతుల విద్యార్థులకు నక్షత్ర సమూహాలు,గెలాక్సీలు,బ్లాక్ హోల్‌లు,అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాల ప్రయాణం వంటి అధునాతన విషయాలను 3డి రూపంలో ప్రదర్శించారు.విద్యార్థులు తాము తరగతుల్లో చదివిన విషయాలను ప్రత్యక్షంగా వీక్షించడంతో ఆసక్తి మరింత పెరిగింది.శాస్త్ర విజ్ఞానం, ఖగోళ శాస్త్రంపై ఆసక్తి కలిగించే ఈ కార్యక్రమం పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాల నడుమ సాగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలె శేఖర్ మాట్లాడుతూ "విజ్ఞానం వినోదంతో మిళితమైతేనే విద్యార్థుల్లో ఆసక్తి పుడుతుంది. ఇలాంటి ప్రదర్శనలు పిల్లల్లో ఊహాశక్తి, ప్రశ్నించే స్వభావం, పరిశోధనా దృక్పథం పెంపొందిస్తాయి" అన్నారు.ఈ.కార్యక్రమం నిర్వహణలో ఉపాధ్యాయులు సక్రియంగా పాల్గొనగా, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై 3డి ప్రదర్శనను ఆస్వాదించారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయశ్రీ, అకాడమీ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు

# మధుసూదనాచారి జన్మదినం వేడుకలు

**పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక**



అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడలో తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా స్థానిక ఉద్యమకారులు రాజేశ్వర్ రెడ్డి, రాజు, కృష్ణ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మధుసూదనాచారి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ గల 499 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్న

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ పోలీసులు.

-సుజాతనగర్ పోలీస్ శాఖను అభినందించిన, జిల్లా, ఎస్పీ రోహిత్ రాజ్




కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం/ సుజాతనగర్:- భారీగా గంజాయి పట్టుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ పోలీసులు. గంజాయి కంటైనర్ పట్టుకున్న సుజాత్ నగర్ పోలీసులు సీసీఎస్ సిబ్బంది 2 కోట్ల 50 లక్షల రూపాయలు విలువ గల 499 కేజీలు గంజాయి స్వాధీనం.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి రాజస్థాన్ కు గంజాయి తరలిస్తున్న లారీ కంటైనర్ ను అదుపులోకి తీసుకున్న కొత్తగూడెం పోలీసులు.మహారాష్ట్ర, కర్ణాటకకు చెందిన జగదీశ్ జయరాం పాటిల్, సంజు కుమార్ లను అరెస్ట్ చేసిన పోలీసులు.గంజాయి పట్టుకున్న పోలీస్ సిబ్బందినీ అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారెంటీలు 420 హామీలు బాకీ

-ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారంటీల కోసం ప్రజలు నిలదీయాలి,

-చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్న్

బోయినపల్లి(తెలంగాణ పత్రిక,అక్టోబర్,13)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పర్యటించి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీఎం రేవంత్‌రెడ్డి, ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయక ప్రజలకు అనేక విధాలుగా బాకీ పడ్డారని, ఈ బాకీలపై ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, పిలుపునిచ్చారు. సోమవారం బోయినపల్లి మండల కేంద్రంలో, కాంగ్రెస్ బాకీ కార్డులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే, ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమవ్వడమే కాకుండా అధికారం చేపట్టిన 22 నెలల్లో రూ.లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కేవలం వంద రోజుల్లో రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీతో పాటు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా ఇస్తామని, పింఛన్లు రెట్టింపు చేస్తామని, విద్యార్థినిలకు స్కూటీలు అందిస్తామని, నిరుద్యోగులకు భృతి ఇస్తామని హామీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ప్రజలను పూర్తిగా వంచించారని ఆరోపించారు. అంతేకాకుండా గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ నాయకులు నేడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారని ప్రశ్నించారు? ప్రజలు వీరిని నిలదీయాలని, బీఆర్ఎస్ అందజేసిన బాకీ కార్డులను చూపించి వాటిని చెల్లిస్తేనే ఓట్లు వేస్తామని చెప్పాలని సూచించారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు




గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

మండల కేంద్రంలోని రైతు వేదికలో మోత్కూర్ ప్రాజెక్టు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసంలో భాగంగా సోమవారం సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఐసిడిఎస్ సిబ్బంది సూచన మేరకు పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు.ఆకుకూరలు,పప్పు దినుసులు సరైన పౌష్టికాహారం తీసుకొని సలహాలు పాటించినట్లయితే మహిళలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసన అక్షరాభ్యాసం తో పాటు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. పప్పులు,ఆకుకూరలు చిరుధాన్యాల తో ఏర్పాటు చేసిన వివిధ రకాల వంటకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ జోష్ణ, డైరెక్టర్ ఎండి సమీర్, ఎంపీడీఓ మెరుగు చండీరాణి, నయాబ్ తహాశీల్దార్ ఎన్ నీలిమ ఐసిడిఎస్ సూపర్వైజర్లు షమీంబి, యాకూబ్ పాషా బేగం, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు బాలింతలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానం ఈఓ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు

-రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి

సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 13, తెలంగాణ పత్రిక

అభివృద్ధి పనులు కొనసాగిస్తూనే శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లోనే దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించాలని ఆలయ ఈఓ వినతి పత్రం ఇచ్చిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరొందిన మహిమాన్వితమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు రాజన్న దర్శన భాగ్యాన్ని నిషేధిస్తూ రాత్రికి రాత్రే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కోట్లాది మంది భక్తులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. రాజన్నను దర్శించుకుందామని వస్తే భీమన్న వద్దకు వెళ్లాలని ప్రభుత్వం చెప్పడం భక్తుల మనోభావాలను దెబ్బతీయడమే. రాష్ట్ర ప్రభుత్వ చర్యలవల్ల రాజన్నను మాకు దూరం చేశారనే ఆవేదనతో భక్తులంతా బాధలో ఉన్నారు. దర్శన భాగ్యం లేకుండే చేస్తే ఆలయ శక్తి తగ్గుతుందనే ఆందోళన వారిలో నెలకొంది. భారతీయ జనతా పార్టీ రాజన్న ఆలయ అభివృద్ధికి వ్యతిరేకం కానేకాదు. భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకుని రాజన్న దర్శన భాగ్యం కల్పిస్తూనే సమాంతరంగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నదే బీజేపీ జిల్లా శాఖ డిమాండ్. రాజన్న ఆలయ పరిసరాల్లోనే దర్శనం చేసుకుంటేనే మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని భక్తుల భావన. హిందూ దేవాలయాల పునర్ నిర్మాణ చరిత్రను పరిశీలిస్తే దేశంలోని ప్రసిద్ధ ఆలయాల పునర్మిర్మాణ సమయంలో ఇదే విధానాన్ని అనుసరించారు. ఆ సమాచారాన్ని మీ ముందుంచే ప్రయత్నం చేస్తున్నాం.వారణాసిలోని అత్యంత పురాతన కాశీ విశ్వనాథ్ ఆలయాన్ని అక్కడి ప్రభుత్వం 2019లో పునర్నిర్మాణ పనులను ప్రారంభించి రెండేళ్లలో పూర్తి చేసింది. వందల కోట్లు ఖర్చు పెట్టి అత్యద్భుతంగా అలయ రూపు రేఖలను మార్చింది. ఒకవైపు దర్శన భాగ్యమిస్తూనే ఇంకోవైపు అభివృద్ధి పనులన పూర్తి చేసింది. ఆలయాలకున్న ప్రాధాన్యతని తగ్గించకుండానే ఆధునీకరణ అనే దైవ కార్యాన్ని పూర్తి చేశారు.2013లో వర్షాలు, వరదలవల్ల సంభవించిన విపత్తు అనంతరం ఉత్తరాఖండ్ లోని ప్రసిద్ధమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని వందల కోట్లు వెచ్చించి పునరుద్దరణ పనులు చేపట్టారు. యాత్రా సీజన్ నాటికి యధావిధిగా భక్తులకు దర్శనం, సేవలు కల్పించారు.అయోధ్య రామ మందిర నిర్మాణం సమయంలోనూ ఒకవైపు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తూనే మరోవైపు అత్యద్భుతంగా శ్రీ రామ జన్మభూమి మందిరాన్ని నిర్మించిన చరిత్ర మన కళ్లముందే కన్పిస్తోంది.శబరిమల యాత్రా సీజన్ లో కోట్లాది మంది భక్తులు అయ్యప్ప మాలాధారణతో అయ్యప్పను దర్శించుకుంటారు. అక్కడ కూడా 2019లో పునర్నిర్మాణ పనులు చేపట్టారు. కానీ యాత్రా సీజన్ లో ఎన్నడూ భక్తుల దర్శనానికి ఆటంకం కలిగించలేదు. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయంతోపాటు కాణీపాకం ఆలయ పునర్నిర్మాణ పనుల సమయంలోనూ భక్తులకు దర్శనం కల్పించారు. అనేకసార్లు ధ్వంసమైన సోమనాథ్ ఆలయాన్ని సైతం అభివృద్ధి చేసినా ఎన్నడూ మూసివేయలేదు.అంతెందుకు యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం మన కళ్లముందున్న ప్రత్యక్ష సాక్ష్యం. 2016 నుండి 2022 వరకు పునర్నిర్మాణ పనులు చేపట్టినా ఎన్నడూ యాదగిరి శ్రీ లక్ష్మీనర్సింహాస్వామిని దర్శించుకోకుండా భక్తులకు దూరం చేయలేదు. గర్భాలయ అభివృద్ధి పనులు జరిగేటప్పుడు కూడా యాదాద్రి కొండపైనే బాలాలయాన్ని శాస్త్రోక్తంగా ప్రాణ ప్రతిష్ట చేసి భక్తులకు దర్శనం కల్పించారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ ఆలయాన్ని కూడా అభివృద్ధి పేరుతో భక్తులను దూరం చేసిన దాఖాలల్లేవు. ఎక్కడా లేనివిధంగా ఒక్క వేములవాడ లోనే అభివృద్ధి పనుల పేరుతో భక్తులకు ఎములాడ రాజన్న ఆలయ దర్శన భాగ్యం లేకుండా ఏకపక్షంగా రాత్రికి రాత్రే నిషేధించడం కోట్లాది మంది ఇలవేల్పును వారిని దూరం చేయడమే. రాబోయే దీపావళి పండుగ తరువాత సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లాలనుకునే ప్రతి ఒక్కరూ తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల నుండి సైతం ఎములాడ రాజన్నను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని అమ్మవార్ల బాట పడుతారనే విషయం



మీకూ తెలుసు. మూలవిరాట్టును దర్శించుకునే అవకాశం లేకుండా భక్తులను నిషేధించడం ఎంత వరకు సమంజసం?అభివృద్ధి పేరుతో రాజన్నను దర్శించుకునే భాగ్యం భక్తులకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై హిందూ సమాజమంతా ఆగ్రహంతో ఉంది. వారి భావాలనే మీ ముందుంచుతున్నాం. మళ్లీ చెబుతున్నాం. రాజన్న ఆలయ అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కానేకాదు. అన్ని ఆలయాల అభివృద్ధి సమయంలో ఏ విధానాలను,సాంప్రదాయాలను అనుసరించారో వాటినే ఇక్కడ కూడా అమలు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ అభిమతం. వెంటనే ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే శ్రీరాజరాజేశ్వర స్వామి దర్శన భాగ్యాన్ని కల్పించి భక్తుల మనోభావాలను గౌరవించాలని విజప్తి చేస్తున్నాం. లేనిపక్షంలో స్థల విశిష్టత, పురాణ ఇతిహాస చరిత్రను దృష్టిలో పెట్టుకొని కోట్లాది మంది భక్తుల మనోభావాలకు అనుగునంగా బీజేపీ ఉద్యమిస్తుంది. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి బర్కం లక్ష్మి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి జిల్లా సెక్రెటరీ కర్నె హరీష మరియు రజిత జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జూకంటి అఖిల్ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మరియు మాజీ పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు బిజెపి సీనియర్ నాయకులు నామాల శేఖర్ వంతడుపుల సుధాకర్ రేగుల శ్రీకాంత్ మరియు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ లో రైతుల మహాధర్నా, రాస్తారోకో

-కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

-సన్నా వడ్లకు 500రూ: లు: బోనస్ వెంటనే చెల్లించాలి

-పంట పొలాలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయాలి

-రైతులు డిమాండ్

పోతంగల్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 13.

పోతంగల్ మండల కేంద్రంలో రైతుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో యాసంగి పంటకు బోనస్ డబ్బులు 500 రూపాయలు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, వరదల్లో నష్టపోయిన పంట పొలాల రైతులకు నష్టపరిహారం అందజేయాలని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని,సోయా కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని, వరి కొనుగోలు కేంద్రాలలో తరుగు లేకుండా ధాన్యాన్ని తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తూ పోతంగల్ నుండి బోధన్ వెళ్లే ప్రధాన రహదారిపై మహాధర్నా రాస్తారోకో చేపట్టారు.ధర్నా రాస్తారోకో సందర్భంగా కల్లూరి హన్మాండ్లు ప్రకాష్ పటేల్ మాట్లాడుతూ..... ఇటీవల భారీ వర్షాలు కురవడంతో పోతంగల్ మండల కేంద్రంలో మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న 14 గ్రామాల రైతుల పంట



పొలాలు వరదల్లో నష్టపోవడం జరిగిందన్నారు. వారికి ప్రభుత్వం వెంటనే 25వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. భూమిలేని రైతులకు ఆత్మీయ రైతు భరోసా ఇవ్వాలన్నారు. రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ కాని వారికి వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.రైతుల పండించిన సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ను రైతు ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలలో తరుగు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు . రైతుల పండించిన సన్న వడ్లకు బోనస్ రూపాయలను ఇచ్చే విషయంలో రైతులకు స్పష్టత ఇవ్వాలన్ని డిమాండ్ చేశారు. రైతులు రాస్తారోకో ధర్నా చేపడుతున్నారని సమాచారం తెలుసుకొని డిప్యూటీ తహసీల్దార్ అజీజ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆయన రైతులతో మాట్లాడారు. ధర్నా




రాస్తారోకోలు చేపట్టిన అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అజీజ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ అజీజ్ రైతులతో మాట్లాడుతూ... రైతులు కోరిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని రైతులకు హామీ ఇచ్చి సముదాయించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి గంగాధర్ పటేల్ బాన్సువాడ కోకన్వీనర్ ప్రకాష్ పటేల్ కౌన్సిల్ మెంబర్ మక్కయ్య కోటగిరి రుద్రూర్ బిజెపి మండల అధ్యక్షులు వేముల నవీన్ హరికృష్ణ నాయకులు వెంకటేశ్వర్లు విజయ్ పటేల్ ఓమన్న పట్టేల్ రాజుపటేల్ పబ్బ శేఖర్ సంతుపటేల్ రైతులు ముత్యాల రాజు హెగ్డేలి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుండి ఎంబిబిఎస్ క్లాసులు ఆఫ్లైన్లో ప్రారంభించబడతాయి

-ప్రిన్సిపాల్ మోహన్ దాస్

నర్సంపేట అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

ప్రిన్సిపల్ -ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల నర్సంపేట లో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరము విద్యార్థులకు ఆన్లైన్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభించడం జరిగింది. ఈ సంవత్సరము అనగా 2025 - 2026 సంవత్సరమునకు గాను మొత్తము 47 మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగింది వీరిలో ఆల్ ఇండియా ర్యాంక్ అయిదుగురు రాష్ట్ర స్థాయి ర్యాంకు 42 మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగింది వీరికి ఈరోజు ప్రిన్సిపల్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభించడం జరిగింది. 23-10-2025 నుండి కళాశాలలో ఆఫ్లైన్లో క్లాసులు ప్రారంభించబడును అని ప్రిన్సిపల్ ఓ ప్రకటన లో తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రభుత్వ కళాశాల నర్సంపేట



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రాష్ట్ర ప్రభుత్వ చిత్రపటానికి పాలభిషేకం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి ఎయంసి చేర్మన్ కొమిరిశెట్టి విజయ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిన్నటి రోజున బిజెపి నాయకులు వేములవాడ శ్రీరాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధిని అడ్డుకుంటు తెలంగాణ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఈరోజు తెలంగాణ ప్రభుత్వ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ రాజన్న ఆలయ అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది, భక్తులు ఆలయ అభివృద్ధి పనులు పూర్తి అయ్యేవరకు సహకరించాలని రాజన్న భక్తులకు విజ్ఞప్తి చేశారు దీనికి కొంతమంది రాజకీయం చేస్తు శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధిని బిజెపి ప్రభుత్వం



అడ్డుకుంటుంది అని మండిపడ్డారు ఏ పార్టీ చేయలేని అభివృద్ధి పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుంటే చూసి ఓర్వలేక ఇతర పార్టీలు రాజకీయ నాయకులు అడ్డుపడడం వారికి మంచిది కాదన్నారు, అంతె కాకుండా కాంగ్రెస్ పార్టీ పైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన స్థాయిని మరిచిపోయి ఇష్టం వచ్చినట్టు బిజెపి నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని ఘాటుగా వ్యాఖ్యానించారు బిజెపి పార్టీ కేవలం మతాల కులాల మధ్య చిచ్చు పెట్టడం మసీదులు మందిరాల పేరిట కాలయాపన చేయడం భక్తుల భక్తి భావాన్ని వాడుకొని రాజకీయ పంబ్బం గడపడం తప్ప ఎక్కడ అభివృద్ధి పనులు చేసింది లేదు అంటు వాక్యానించ్చారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిచ్చేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రకారం ఆలయ అభివృద్ధి చేస్తుఉంటే బిజెపి పార్టీ ఆలయ అభివృద్ధి నీ అడ్డుకోవడం సరి కాదని హేతువు పలికారు. అన్ని ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు శ్రీరాజరాజేశ్వర ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఎంసి డైరెక్టర్లు పాక్స్ డైరెక్టర్లు వివిధ హెూదాలలో ఉన్న మండల నాయకులు గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 27 ఫిర్యాదులు స్వీకరణ

-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక)

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు.సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 27 ఫిర్యాదులు స్వీకరించి,ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని



ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా,ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని,పోలీస్ అధికారులు,సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి,వినతులు,ఫిర్యాదులు స్వీకరించి,అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# సింగూరు ప్రాజెక్టు వద్ద ఘనంగా జారత్ మహబూబ్ఉర్సు ఉత్సవాలు

-అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

-పీఠాధిపతి మహమ్మద్ సమది

(తెలంగాణ పత్రక )అక్టోబర్13 సంగారెడ్డి జిల్లా

పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టు వద్ద ప్రవక్త అయిన జారత్ మహేబూబ్ ఉర్సు ఉత్స వాలు ఘనంగా జరిగాయి మొదటి రోజుగంధం .రెండవ రోజు .దీపారాధన .మూడవరోజు. జారత్. నిర్వహిస్తారు ఇట్టి ఉర్సు ఉత్సవాలకు మండల ప్రజలే కాకుండా ఆయా జిల్లాల నుండి భారీ ఎత్తున భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్ పూలతో సన్మానిస్తారు అనంతరం అట్టి దర్గా పీఠాధిపతి అయిన మహమ్మద్. సమద్ గారి ఆధ్వర్యంలో.ఖవ్వాలి (భజన) మూడు రోజులపాటు నడుస్తుందన్నారు పీఠాధిపతులు పేర్కొన్నారు ఈ ఉర్సు ఉత్సవాలు గత 19 సంవత్స రాలుగా కొనసాగుతుందని వారన్నారు తమ మొహమ్మద్



ప్రవక్త అయిన సల్లెల్లాహు అలైహి వ సల్లం గారి ఆశీర్వాదంతో ఇక్కడికి వచ్చిన భక్తుల కోరుకున్న కోర్కెలను తీర్చడమే కాకుండా వారి కుటుంబాలను అనునిత్యం సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని తమ.మురుష్యత్ (స్వామి) వారైనా మహమ్మద్ జారత్ మై హే బూబ్ గారి ఆశీస్సులతో తమను నమ్మిన భక్తులకు ఏ లాంటి



ఆపదలు రాకుండా తమ స్వామి గారి ఆశీస్సులతో ప్రజలు ఎల్లప్పుడూ రైతులు పచ్చని పంటలతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా తమ జీవితాలను కొనసాగించా లని ఆ భగవంతుడు తమకు నమ్మిన భక్తులకు ఎలాంటి కష్టాలు రాకుండా చూస్తారన్నారు ఈ ఉత్సవాల కు వచ్చిన భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు ఈ ఉర్సు ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పుల్కల్ పోలీసులు గట్టి భద్రత ఏర్పాట్లను నిర్వహించారు దీంతో ఉర్సు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాస్తా రోకో

జన్నారం మండల ప్రతినిధి అక్టోబర్13(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య డిమాండ్ చేశారు. సోమవారం జన్నారం మండల కేంద్రంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరి చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన, బీసీ బిల్లు ఆమోదం, జీవో నెంబర్ 9 విడుదల చేసినా, రెడ్డి జాగృతి సంఘం హైకోర్టులో కేసు వేయడంతో స్టే విధించబడిందని, ఎన్నికలు నిలిచిపోయాయని తెలిపారు. స్టే ఎత్తివేసి 42



శాతం బీసీ రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ కడార్ల నర్సయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, జన్నారం మండల బీసీ సంఘం అధ్యక్షుడు గూడ అశోక్ , మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ , ప్రధాన కార్యదర్శి సంద గోపాల్ , మామిడి విజయ్ , ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు ఐలవేణి రవి , మహేంద్ర సంఘం నాయకుడు పిల్లి మల్లయ్య, కోడి జుట్టు రాజయ్య , ఒడిపెల్లి రామన్న , ఒడిపెల్లి రాజేష్ , ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంద్ర పురుషోత్తం , పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న , మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్ , మున్నూరు కాపు సంఘం పొన్కల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ముంజంపెల్లి సాయి , కనికరపు గంగాధర్, గడ్డం సత్తయ్య , ఈర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలి

-ఉపాధ్యాయ, విధ్యా రంగ సమస్యల సాధన కోసం నిరంతర పోరాటం

కోదాడ : అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )

రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. భిక్షం ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మెస్ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన టిపిటిఎఫ్ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కోదాడ డివిజన్ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను పిఆర్సి నివేదిక ప్రభుత్వ బడుల బలోపేతం విద్యారంగ సమస్యలు నాణ్యమైన విద్య ప్రభుత్వ విధానాలు టి పి టి




ఎఫ్ వ్యవస్థాపక లక్ష్యాలు గురించి సమావేశంలో చర్చించడం జరిగింది. ఉపాధ్యాయుల విద్యారంగ సమస్యల సాధనలో టి పి టి ఎఫ్ ముందుండి నిరంతరం పోరాడుతుందని తెలిపినారు. టి పి టి ఎఫ్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యోగ విరమణ పొందిన సీనియర్ కార్యకర్తలు ఉపాధ్యాయులు శ్రీ పొనుగోటి కోటయ్య స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ త్రిపురవరం, రాపర్తి రామ నర్సయ్య స్కూల్ అసిస్టెంట్ ఫిజిక్స్ బాలాజీ నగర్ కోదాడ లను మెమొంటో శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ విద్యాసంస్థల అధినేత పందిరి నాగిరెడ్డి , టి పి టి ఎఫ్ జిల్లా శాఖ బాధ్యులు హనుమంతరావు, కైలాసం వెంకటేశ్వర్లు, కొల్లు శ్రీనివాసరావు ఎం. సత్యనారాయణ, కె . రామారావు, ఉమామహేశ్వరరావు, బోటనీ సత్యనారాయణ, ఎం డి మౌలానా, టి పి టి ఎఫ్ విశ్రాంత సీనియర్ నాయకులు ముత్తవరపు రామారావు, జె ఆర్ కె మూర్తి, డి ఎన్ స్వామి, పోటు నరసింహారావు మహిళా ప్రతినిధి ఎం .వరలక్ష్మి, కోదాడ డివిజన్ టిపిటిఎఫ్ సంఘం బాధ్యులు రాజేందర్, విజయ్, పాల్గొన్నారు.

# సీ ఎం అర్ ఎఫ్ చెక్కుల పంపిణి



తెలంగాణ పత్రిక(బోయినిపల్లి అక్టోబర్,13)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి, వెంకట్రావుపల్లి, మల్కాపూర్,గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి వెళ్ళి సిఏం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

-రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు



సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 13, తెలంగాణ పత్రిక

నేరల్ల పాక్స్ పరిధిలోని జిల్లెళ్ళ నేరాళ్ల చిన్న లింగపూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను పాక్స్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పాక్స్ ఛైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకునేందుకు ఏర్పాటు చేసిన ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు వడ్ల కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వేగంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి, వారికి సకాలంలో డబ్బులు అందేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్లు అనిల్ రెడ్డి, రాజిరెడ్డి, గణేష్ గౌడ్, రవీందర్ రావు, నారాయణ గౌడ్, పొన్నాల కిషన్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు లింగారెడ్డి, రవి, శ్రీనివాస్ గౌడ్, శోభా, పాక్స్ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

-విద్యార్థులు అభిరుచి కలిగిన రంగాలలో ప్రతిభను చూపాలి

-ఎండి. సలీం షరీఫ్ కోదాడ మండల విద్యాధికారి



కోదాడ : అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక )

విద్యార్థులు చదువుతోపాటు తమకు అభిరుచి కలిగిన రంగాలలో ప్రతిభను చూపాలి. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు అభిరుచి మేరకు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవటానికి తగిన ప్రోత్సాహాన్ని సహకారాన్ని అందించాలన్నారు.శనివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 'వెయిట్ లిఫ్టింగ్ – అండర్ 17 పోటీలలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్ డి. సాదిక్ 10 వ తరగతి గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావటం సోమవారం పాఠశాల యందు విద్యార్థికి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలపడం జరిగింది. భవిష్యత్తులో ఒలంపిక్స్ క్రీడలలో వెయిట్ లిఫ్టింగ్ విభాగం నందు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి బంగారుపథకం సాధించాలని కోరారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థికి అభినందనలు తెలిపారు.

# సీ ఎం అర్ ఎఫ్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి



తెలంగాణ పత్రిక(బోయినిపల్లి అక్టోబర్,13)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం జగ్గారావు పల్లి గ్రామపంచాయతీలో చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి వెళ్ళి సిఏం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొట్టేపల్లి సుధాకర్ సెస్ డైరెక్టర్ ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



## మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం

సదాశివపేట,అక్టోబర్ 13,(తెలంగాణ పత్రిక )

తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారంనాడు సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మి, కాలభైరవ, కుబేర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మదుపతి సంతోష్ స్వామి ఆధ్వర్యంలో సృష్టి స్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, కావున ఆరోజు ప్రతి ఒక్కరూ అర్చకులు లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించరూ.ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్యా మహాస్వామి ధనసిరి అప్పగారు పాల్గొని భక్తులకు ఉపన్యాసం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యనిర్వహక్కులు,గౌతమ్ స్వామి,అయ్యప్పస్వామి,ఆడివయ్య స్వామి,రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య స్వామి ,నరేష్ స్వామి,నగేష్ స్వామి,బసవలింగం స్వామి,తదితర అర్చకులు పాల్గొన్నారు.ు

## అకాల వర్షంతో తడిసి ముద్దయిన పత్తి, మరియు వరి ధాన్యం లబోదిబో మంటున్న రైతన్నలు.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 13.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గోపరాజుపల్లి ఆరూరు, మల్లె పెల్లి, నాగారం సంగం, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో రాత్రి రెండు గంటల 30 నిమిషాల నుండి భారీ వర్షం కురవడంతో రైతన్నలు అకాల వర్షానికి వరి ధాన్యం పత్తి,చాలా నష్టపోయినమని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంగం గ్రామం నుండి మీడియాతో మాట్లాడుతూ. వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వర్షానికి ధాన్యం తడవడంతో తీవ్ర ఆవేదం వ్యక్త పరిచినారు. పత్తి సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నిండా ముంచాయని ఆగకుండా కురుస్తున్న వానలతో పత్తి కాయలు నల్లగా మారగా లోపలి దూది ఎరుపు నలుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో కాయల్లోని గింజల నుంచి మొలకలు వస్తుండటం దూది ఎరుపు నలుపు రంగులోకి మారుతుండడంతో ఆందోళనకు గురైతున్నారని, కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసినారు .

## అకాల వర్షంతో తడిసి ముద్దయిన పత్తి, మరియు వరి ధాన్యం,లబోదిబో మంటున్న రైతన్నలు. వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 13.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గోపరాజుపల్లి ఆరూరు, మల్లె పెల్లి, నాగారం సంగం, దాసిరెడ్డిగూడెం గ్రామాలలో రాత్రి రెండు గంటల 30 నిమిషాల నుండి భారీ వర్షం కురవడంతో రైతన్నలు అకాల వర్షానికి వరి ధాన్యం పత్తి,చాలా నష్టపోయినమని ప్రభుత్వము వెంటనే ఆదుకోవాలని, బీసీ సంఘం మండల నాయకులు కూనపురి శంకర్ మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ. వడ్ల కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, వర్షానికి ధాన్యం తడవడంతో తీవ్ర ఆవేదం వ్యక్త పరిచినారు. పత్తి సాగు చేసిన రైతులను అకాల వర్షాలు నిండా ముంచాయని ఆగకుండా కురుస్తున్న వానలతో పత్తి కాయలు నల్లగా మారగా లోపలి దూది ఎరుపు నలుపు రంగులోకి మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇటీవల కురిసిన వర్షాలతో కాయల్లోని గింజల నుంచి మొలకలు వస్తుండటం దూది ఎరుపు నలుపు రంగులోకి మారుతుండడంతో ఆందోళనకు గురైతున్నారని, కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేసినారు .

## భిక్నూర్ మండల ప్రజావాణి లో 2 ఫిర్యాదులు

భిక్నూర్, అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక మండల రిపోర్టర్ )

భిక్నూర్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు కొనసాగినది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో ,ఎండిఓ సూపర్డెంట్, మండల ఐకెపి టి వెంకటేశం, ఇరిగేషన్ ఏఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రజావాణికి రెండు దరఖాస్తులు భూ సమస్యలపై వచ్చినయని ఎమ్మార్వో సునీత తెలియజేసారు.

## అమ్మ దీవెనలే మన జీవితానికి రక్షణ కవచం, అమ్మ ఆశీర్వాదమే మన విజయానికి ఆధారం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 13

పెబ్బేరు పట్టణ కేంద్రం: అమ్మ మనకు జీవం ఇచ్చినది మాత్రమే కాదు, జీవించడమే ఎలా అనేది నేర్పినది. చిన్ననాటి నుంచి మన ప్రతి అడుగులో ఆమె నీడలా ఉంటుంది. మనం పడిపోతే లేపుతుంది, ఏడ్చితే ఆదరిస్తుంది, నవ్వితే సంతోషిస్తుంది. ఆమె కన్నీళ్లు మన బాధల్లో జారిపోతాయి, ఆమె చిరునవ్వు మన విజయాల్లో వెలుగుతుంది. తల్లి ప్రేమ నిస్వార్థమైనది, అహంకారంలేనిది. మనం ఎంత పెద్దవాళ్లమైనా, ఆమె దృష్టిలో ఎప్పటికీ చిన్నపిల్లలమే. తన ఆకలి మరిచి మనకు తినిపిస్తుంది, తన నిద్రను త్యజించి మనం నిద్రపోవడాన్ని కాపాడుతుంది. ఆమె మన కోసం ఎంత బాధపడినా, మన ముందు మాత్రం చిరునవ్వు చిందిస్తుంది అదే తల్లి మహత్తు. ప్రపంచంలో ఎన్నో సంబంధాలు మన చుట్టూ తిరుగుతాయి, కానీ వాటన్నింటికీ పునాది అమ్మా అనే ఒకే ఒక్క అద్భుతమైన సంబంధం. ఈ మూడు అక్షరాల పదం వెనుక ఉన్న ప్రేమ, త్యాగం, మమకారం ఏ నిఘంటువులోనూ పూర్తిగా వివరించలేము. ఈ లోకంలో ప్రతి ఒక్కరు మనల్ని ఒక దశలో వదిలి వెళ్ళవచ్చు, కానీ అమ్మ మన హృదయంలో ఎప్పటికీ ఉంటుంది. ఆమె ఆశీర్వాదం మనకు అజరామరం అయిన కవచం. ప్రపంచంలో సర్వోన్నతమైన పదం ఏదైనా ఉందంటే అది "అమ్మా" అనే రెండు అక్షరాల మధురమైన మాట. ఈ మాటలో ప్రేమ, త్యాగం, మమకారం, సాహసం, సానుభూతి అన్నీ కలిసిన అద్భుతమైన భావం దాగి ఉంది. అమ్మ అనేది మన జీవితానికి మూలాధారం. మనం పుట్టకముందే మన ఉనికిని తన గర్భంలో మోసి సంతోషంగా, బాధగా, ఆశగా, భయంగా అనుభవించే మహత్తర వ్యక్తి ఆమె. మన మొదటి ఊపిరి నుంచి చివరి శ్వాస వరకు మనతో ఉంటుందే ఒకే జీవి–అది అమ్మ. తల్లి ప్రేమకు సరిహద్దులు



లేవు. ఆ ప్రేమకు ప్రతిఫలం ఆశ లేదు. ఆమె ప్రేమ పర్వతాల్లాంటి ధృడత, సముద్రాల్లాంటి లోతు కలిగి ఉంటుంది. మనం తప్పుడు మార్గంలో నడిచినా, మనల్ని వదిలిపెట్టకుండా సరికొత్త దారిలో నడిపిస్తుంది. అమ్మ మన మొదటి గురువు, ఆమె పాఠాలు పుస్తకాలలో రాయబడవు కానీ జీవితమంతా మనలో నిలిచిపోతాయి. ఆమె మాటలలో నీతి ఉంటుంది, ఆమె చూపులో దయ ఉంటుంది, ఆమె హృదయంలో పరమాత్మ ఉంటాడు. తల్లి అనేది త్యాగానికి ప్రతీక. తన ఆనందం పక్కన పెట్టి మన సంతోషం కోసం బ్రతుకుతుంది. మన కోసం ఆకలితో ఉండి కూడా నవ్వుతుంది. మన బాధ ఆమెకే ఎక్కువగా బాధిస్తుంది. అలాంటి నిస్వార్థమైన ప్రేమను ఎక్కడ వెతికినా దొరకదు. అమ్మకు రూపం ఉంటే అది దేవత యొక్క రూపమే. కాబట్టి "అమ్మే దేవుడు, దేవుడే అమ్మ" అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఆమె దీవెనలే మన జీవితానికి రక్షణ కవచం, ఆమె ఆశీర్వాదమే మన విజయానికి ఆధారం. అమ్మ అంటే శాంతి, ప్రేమ, దయ, త్యాగం–అన్నింటినీ కలిపిన దివ్యస్వరూపం. ఆమె లేకుంటే ఈ ప్రపంచం కూడా వెలసిపోతుంది. మన జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా, మన పాదాల కింద నేలగా, మన తలపై ఆశీర్వాదపు చేతులుగా నిలిచేది అమ్మ మాత్రమే. జగమంతా వదిలినా సరే, అమ్మ ప్రేమ మాత్రం ఎప్పటికీ వదలదు. జగమంతా చీకటైనా, వెలుగై నిలిచేది అమ్మా, జీవితంలో బాధలైనా, నెమ్మదిచ్చేది అమ్మా. తన గర్భంలో మోసి మనసుని పుట్టించిన సాక్షాత్ దేవత, తన చేతిలో పెంచి మనల్ని మలచిన పరమాత్మ. తన ఆకలిని మరిచి మనకు తినిపించే అనురాగమూర్తి, తన నిద్రను మరిచి మనపై కాపలా కాస్తే ఆ దివ్యశక్తి. మన కన్నీటిలో తడిచే ఆమె హృదయం, మన నవ్వులో మెరుస్తుంది ఆమె ఆనందం. తల్లి ప్రేమకు లేని సరిహద్దులు, లేని అర్థం, ఆ ప్రేమే ఈ లోకంలో మధురమైన వర్థం. మన తప్పుల్ని క్షమించి ప్రేమతో మార్గం చూపే తల్లి, తన మాటలలో జీవం, తన చూపులో వెలుగు పల్లి. తల్లి ఆశీర్వాదమే మన రక్షణ కవచం, తల్లి పాదాల దగ్గరే మనకు నిజమైన స్వర్గం. అమ్మ అనేది దేవతా రూపం, ప్రేమకు ప్రతీక, ఆమె లేని లోకం చీకటి, జీవితం నిర్భీక. ప్రతి శ్వాసలో అమ్మా పేరు, ప్రతి హృదయంలో ఆమె రూపం. ఆమె ప్రేమే మన జీవిత గీతం. జగమంతా చీకటైనా వెలుగై నిలిచె అమ్మా, జీవనంలో బాధలైనా చిరునవ్వు చిందె అమ్మా. తన గర్భమందు మోసి మన జాతిని పుట్టించె, తన ప్రేమతో పరమాత్మ స్వరూపమై వెలిగించె. తన ఆకలిని మరిచి మనకు అన్నమిచ్చె తల్లి, తన నిద్రను మరిచి కాపాడె ప్రేమపల్లి. మన కన్నీరు జారగానే తడిచె ఆమె గుండె, మన నవ్వులు విరిసెదాకా సంతోషమె ఆమె వృత్తె. పాపం చెయ్యగా కోపముకాదు ప్రేమతో దారిచూపె, పడి లేవగా క్షమముతో హృదయాన్ని నింపె. తల్లి మాటలు మధురమై మంత్రాలవంటి వరమై, తల్లివే దివ్యజ్యోతి దైవమై నిలచె సురమై. తల్లి దీవెనలే మనకు రక్షణ గోడలవై, తల్లి పాదములే స్వర్గధామములై. అమ్మ లేని లోకం చీకటి, జీవితం నిర్జీవమై, ఆమె ప్రేమే పరమార్థం, మనసు సజీవమై. ప్రతి శ్వాసలో అమ్మా పేరు మ్రోగు, ప్రతి హృదయంలో అమ్మా రూపం వెలుగు.

## హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ సమీపంలో కొత్త బస్‌స్టాప్‌ను ప్రారంభించిన

–గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ వి. గంగాధర్ రెడ్డి..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 13,(తెలంగాణ పత్రిక)





శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండా ప్రాంతంలో హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ సమీపంలో కొత్త బస్‌స్టాప్‌ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి, గంగాధర్ రెడ్డి, బార్కత్పురా డిపో మేనేజర్ శ్రీమతి ఆర్. మంజుల,తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ ఈ బస్‌స్టాప్ ఏర్పాటు వలన పరిసర ప్రాంత నివాసితులకు రవాణా సౌకర్యాలు మరింత సులభతరం కానున్నాయని, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులకు ఇది ఎంతో ఉపయుక్తమవుతుందని తెలిపారు. అలాగే, బస్‌స్టాప్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం షెడ్ నిర్మాణానికి తన వ్యక్తిగత నిధులు వెచ్చిస్తానని తెలిపారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసులను పెంచాలని, కొత్త రూట్లను ప్రవేశపెట్టాలని అభ్యర్థించారు. ఇందుకు శ్రీమతి మంజులా, సానుకూలంగా స్పందించి, వారి వినతులను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ బస్ స్టాప్ ప్రారంభం స్థానిక ప్రాంత ప్రజలకు రవాణా సౌకుమార్యం మెరుగుపడటానికి ఒక మంచి ముందడుగనీ కార్పొరేటర్ పేర్కొన్నారు. అనంతరం బ్రిక్స్ స్కైవుడ్స్ గేట్ కమ్యూనిటీ క్లబ్ హౌస్‌లో జరిగిన సమావేశానికి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ నివాసితులు తమ ప్రాంతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రహదారుల పనులు, పాత్ హెూల్స్ మరమ్మత్తులు, ఓపెన్ నాలా కవరింగ్, లేక్ డెవలప్మెంట్, స్మశాన వాటిక సుందరీకరణ, తాగునీటి వసతి మెరుగుదల, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు మరియు పారిశుధ్య పనులను మెరుగుపరచాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ని కోరారు. ఈ విషయాలపై వెంటనే స్పందించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సంబంధిత జిహెచ్ఎంసి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓపెన్ నాలా కవరింగ్,పాత్ హెూల్స్ మరమ్మత్తులు, లేక్ డెవలప్మెంట్, స్మశాన వాటిక సుందరీకరణ,మరియు డ్రైనేజ్ వ్యవస్థల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేసి అమలు చేస్తామని తెలిపారు. అలాగే, పెరుగుతున్న జనాభా దృష్ట్యా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ సామర్థ్యాన్ని పెంచి, సరైన లెవల్స్‌తో అనుసంధానం చేస్తూ, ఒక్క కాలనీ నుండి మరొక కాలనీకి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, బ్రిక్స్ స్కైవుడ్స్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,సెక్రెటరీ బి ఆర్ రెడ్డి,హెూనర్ ఆక్వాంటిస్ ప్రెసిడెంట్ చిదంబరం, వైస్ ప్రెసిడెంట్ సందీప్,కమ్యూనిటీ సభ్యులు నవీన్, శంకర్, సీనియర్ నాయకులు గోపి నాయక్, రాజు నాయక్,సుమన్, నరసింహ, నర్సింగ్, ప్రకాశ్, రాథోడ్, శ్రీశైలం,హెూనర్ ఆక్వాంటిస్ మరియు బ్రిక్స్ స్కైవుడ్స్ అపార్ట్మెంట్ వాసులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు..

## దేశి శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది ఇన్ పుట్ డీలర్లకు డిప్లమా సర్టిఫికెట్ల అందజేసిన

–డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి, బాబురావు

చుంచుపల్లి మండల రిపోర్టర్, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి రైతు వేదిక లో సోమవారం దేశీ ( డి ఏ ఈఎస్ఐ ) కోర్సు పూర్తి చేసిన 40 మంది ఇన్‌పుట్ డీలర్లకు జిల్లా వ్యవసాయ అధికారి బాబు రావు డిప్లొమా సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులను అభినందిస్తూ, ఇప్పటి నుండి మీరు పారా ఎక్స్‌టెన్షన్ (పర ఎక్సటెన్షన్ ) ప్రొఫెషనల్స్ గా పిలవబడతారు అని అన్నారు. రైతులకు సకాలంలో సాంకేతిక సహాయం అందిస్తూ, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను గుణాత్మకంగా అవగాహన చేసుకొని, పంటల మార్పిడి, ఆయిల్ పామ్,మునగ సాగు, వ్యవసాయ భూములలో సేంద్రీయ కర్బనము పెంపొందించడం ద్వారా రైతులకు లాభదాయకంగా మార్పులు చేయాలి అని పేర్కొన్నారు. బి. సరిత్, ఆత్మ డిపిడి మాట్లాడుతూ రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులను తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతుల వైపు రైతులను ప్రేరేపించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. డాక్టర్ సుధాకర్, కొత్తగూడెం ఏ డి ఏ మాట్లాడుతూ, యూరియా ఎరువుకు బదులుగా కొంత శాతం నానోయూరియాను వాడకాన్ని సూచించారు. జిల్లా ఎరువుల డీలర్ల ప్రెసిడెంట్ సోమసుందరం, ఇన్‌పుట్ డీలర్లు తమ వ్యాపారంతోపాటు వ్యవసాయ రంగంలో సాంకేతిక మార్పులను రైతులకు చేరవేసి అధిక దిగుబడుల వైపు ప్రోత్సహించాల్సిన అవసరాన్ని తెలిపారు.ఫెసిలిటేటర్ జె. డేవిడ్ జయపాల్ రావు మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ శాఖలైన ఉద్యాన, పాడి పరిశ్రమలు మరియు చెరువుల పెంపకం పై అవగాహన కల్పించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రిగోల్డ్ సర్టిఫికెట్ పొందినవారు: భీమ్ రెడ్డి సత్యదారాయణ రెడ్డి, రాజపురం సిల్వర్ సర్టిఫికెట్ పొందినవారు: తన్నీరు రాంబాబు, గోపల్లిబీ బ్రాంగ్ సర్టిఫికెట్ పొందినవారు: పొన్నోజు ప్రేమాచారి, లేడులపల్లి. సర్టిఫికెట్ పొందిన వారిని జిల్లా వ్యవసాయ అధికారి వి. బాబు మెడల్స్ మరియు శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, పారువుల డీలర్ల సంఘం కోశాధికారి, ప్రసాద్ , ఎరువుల డీలర్ల సంఘం అధ్యక్షులు, రంజిత్ మరియు టీ.ఎన్. 2675 డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో అక్రమాలకు తావి స్తే క్రిమినల్ కేసులు

**- రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు**

**-కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, తెలంగాణ పత్రిక




వానాకాలం సీజన్‌లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు పెడతామని నిజామా బాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి కలక్టరేట్ నుండి సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సబ్ కలెక్టర్లు, ఆర్డీఓ, తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, సిబ్బంది తప్పిదాల వల్ల ఎక్కడైనా రైతులు ఆందోళనలకు దిగితే, సంబంధిత అధికారులనే బాధ్యులుగా పరిగణిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో తహసిల్దార్లు క్రియాశీలక పాత్ర పోషిస్తూ, బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ, ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించా లన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చు కోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంటదివెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంటదివెంట నమోదు చేస్తూ, రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సేకరించిన ధాన్యాన్ని ఏ మిల్లుకు తరలించాలనేది జిల్లా యంత్రాంగం నిర్ణయిస్తుందని, ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని, అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీఆర్డీఓ సాయగౌడ్, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డీసీఓ శ్రీనివాస, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, జిల్లా రవాణా శాఖ అధికారి ఉమామహేశ్వర్ రావు, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగవ్వ, అన్ని మండలాల తహసిల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించిన పనులు సకాలంలో పూర్తి చేయాలి

**- భద్రాద్రి జిల్లా,కలెక్టర్ జిటిసి వి పటేల్**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక)





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మంజూరైన కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి తాత్కాలిక తరగతి గదులకై కేటాయించబడిన భవనానికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. పాత కొత్త గూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆనంద ఖనిలో గల భవన సముదాయాన్ని పరిశీలించి కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వారు సూచించిన సూచనలకు అనుగుణంగా మార్పులు చేయుటకు ప్రతిపాదనలు రూపొందించి అందజేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పనులు త్వరితగతిన పూర్తయి వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కల్లా కేంద్రీయ విద్యాలయం తరగతిలు ప్రారంభించేటట్లుగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, విద్యాశాఖ ఇంజనీరింగ్ విభాగ అధికారి రాజగోపాల్ పాల్గొన్నారు. అనంతరం పక్కనే గల పట్టణ గురుకుల పాఠశాల (బాలురు) సందర్శించి అక్కడ విద్యార్థులతో మాట్లాడి పిల్లలకు ఏమైనా అవసరాలు ఉంటే తనకు తెలియజేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

# వీడిఓస్ కాలనీలో ఉద్రిక్తత

**- కార్పొరేటర్ మిక్కిలినేని ఇంటి పై దాడికి యత్నం**

**-మిక్కిలినేని దంపతులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**

ఖమ్మం (తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)





ఖమ్మం నగరంలోని 54 డివిజన్ వీడిఓస్ కాలనీలో ఉద్రిక్త పరిస్థితులు నెలకోన్నాయి. శనివారం సాయంత్రం నుండి ఆదివారం వరకు ఇదే పరిస్థితి నెలకొనడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ భర్త ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ పై దాడికి కొంతమంది ప్రయత్నించారని ఆరోపిస్తూ మిక్కిలినేని వర్గీయులు ఆందోళనకు దిగారు. శనివారం సాయంత్రం నుండి కార్పొరేటర్ మంజుల తన వర్గీయులతో కలిసి రోడ్డు పై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అర్ధరాత్రి పోలీసులు వారికి సర్దిచెప్పి ఆందోళన విరమింప చేశారు. ఆదివారం ఉదయం కొంతమంది వ్యక్తులు మిక్కిలినేని ఇంటిపై దాడికి ప్రయత్నించడంతో పరిస్థితి తిరిగి ఉద్రిక్తంగా మారింది. దాడి జరిగిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో మిక్కిలినేని వర్గీయులు వారిని అడ్డుకోవడంతో పరిస్థితులు మరింత భయానకరంగా తయారయ్యాయి. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్ ఆమె భర్త కాంగ్రెస్ నాయకుడు మిక్కిలినేని నరేందర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో ఆయన వర్గీయులు భారీ స్థాయిలో పోలీస్ స్టేషన్ కి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సమీపంలో కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాటల్లో గత 32 రోజులుగా డివిజన్ పరిధిలో వీడివోస్ కాలనీలో చెరుకూరి సుజాత చంద్రశేఖర్ దంపతులు రౌడీలతో ఇష్యు చేస్తున్నారు. నిన్న నా భర్త నరేందర్ పై దాడి చేసి బెదిరించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో వారి పై చర్యలు తీసుకోవాలని కేసు పెట్టాను. నిన్న రాత్రి వరకూ వారి పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అయినా మేము శాంతియుతంగా వ్యవహరించాము. ఆదివారం ఉదయం ఓట్ ఫర్ చోరీ కార్యక్రమం జరుగుతుంటే సుజాత చిటికెలు వేసి అవహేళన చేసింది. మేము మరలా నిరసనకు దిగితే మమ్మల్ని స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు రాకేష్ పై డోర్నకల్ రౌడీలు దాడి చేశారు. రాకేష్ పరిస్థితి ఎలా ఉందో కూడా మాకు తెలియట్లేదు. నా డివిజన్‌లో రౌడీ మూకలను ఉంచొద్దని ఎన్నిసార్లు మొత్తుకున్నా పోలీసులు పట్టించుకోవట్లేదు. ఖమ్మం లో ఎప్పుడూ లేని విధంగా రౌడీ బ్యాచ్‌లు తిరుగుతుండటం స్థానికులను భయాందోళనకు గురి చేస్తోంది. నాకు న్యాయం జరిగే వరకూ నేను పోరాటం చేస్తూనే ఉంటానని తెలిపారు.

# డిగ్రీ కళాశాలలో గణిత అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

వాంకిడి, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక):-

కొమరం భీం జిల్లా వాంకిడి మండలం బెండార గ్రామంలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరం కోసం గణితశాస్త్రం విభాగంలో ఒక అతిథి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని ,దీనికి సంబంధించి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కనకయ్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు కనీసం ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందినవారు 50% మార్కులు మరియు ఇతర వర్గాల అభ్యర్థులు 55% మార్కులతో పాస్ అయి ఉండాలి. నెట్, సెట్, పిహెచ్డీ ఉన్న అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 16 అక్టోబర్ 2025 (గురువారం) సాయంత్రం 4 గంటల వరకు తమ దరఖాస్తులను స్వయంగా కళాశాలకు అందజేయాలి.



## మహన్యాస పూర్వక శత రుద్రాభిషేకం



సదాశివపేట,అక్టోబర్ 13,(తెలంగాణ పత్రిక )

తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారంనాడు సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మి, కాలభైరవ, కుబేర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ స్వామి ఆధ్వర్యంలో సృష్టి స్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, కావున ఆరోజు ప్రతి ఒక్కరూ అర్చకులు లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడి పంటలు సమృద్ధిగా పండడానికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించరూ. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ 108 వీరేశ్వర శివాచార్యా మహాస్వామి ధనసిరి అప్పగారు పాల్గొని భక్తులకు ఉపన్యాసం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యనిర్వహక్కులు, గౌతమ్ స్వామి, అయ్యప్ప స్వామి, ఆడివయ్య స్వామి, రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య స్వామి ,నరేష్ స్వామి,నగేష్ స్వామి, బసవలింగం స్వామి, తదితర అర్చకులు పాల్గొన్నారు.

## ఘనపూర్ ప్రాజెక్టు వద్ద చేపల వేటకు వెళ్లి యువకుడు గల్లంతు.

**- ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందంతో గాలింపు చర్యలు చేపట్టిన కొల్చారం పోలీసులు.**



తెలంగాణ పత్రిక/ కొల్చారం :

ఘనపూర్ ఆనకట్ట దిగువ భాగంలో మంజీరా నదిలో చేపల వేటకు వెళ్లి నదిలో పడి యువకుడు గల్లంతైన సంఘటన సోమవారం సాయంత్రం జరిగింది. కొల్చారం పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బుడ్డెన్నోళ్ల సురేష్ (23) సోమవారం సాయంత్రం మంజీరా ప్రవాహం తగ్గడంతో ఆనకట్ట దిగువ భాగంలోని నది పాయలో చేపలు పట్టడానికి వెళ్ళాడు. అదుపుతప్పి నది లో పడి గల్లంతయ్యాడు. వెంటనే సమాచారాన్ని స్థానిక జాలర్లు కొల్చారం పోలీసులకు అందించడంతో కొల్చారం ఎస్ఐ మహమ్మద్ మొయినుద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని ఎన్డిఆర్ఎఫ్ బృందాలను పిలిపించి యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మౌలిక వసతుల కల్పన పై కూనంనేని ప్రత్యేక దృష్టి

**- మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణాలకు రూ.20 లక్షలు మంజూరు**

**- సుజాతనగర్ కేంద్రంలో చేపట్టనున్న నిర్మాణాలు**

**- త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం : ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక )



కొత్తగూడెం సుజాతనగర్ నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతుల కల్పన పై కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని, సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో నియోజక వర్గంలో అభివృద్ధి పనులు శర వేగంగా జరుగుతుండగా, అనేక అభివృద్ధిపనులు పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తాజా గా సుజాతనగర్ మండల కేంద్రంలో మరుగుదొడ్లు, బస్ షెల్టర్, వేపలగడ్డలో మరో బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సుజాతనగర్ మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.10లక్షలు, సుజాతనగర్ మండల కేంద్రం, వేపలగడ్డ గ్రామ సెంటర్లో బస్ షెల్టర్ల నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అభివృద్ధి పనులు, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి వివక్ష ఉండబోదని, నియోజకవర్గంలో ప్రజలకు కావాల్సిన అవసరాలు గుర్తించి ఇప్పటికె ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖలకు అందించామని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

## దశ దిన కార్య క్రమంలో పాల్గొన్న బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా, బానోతు సారంగపాణి



నల్లబెల్లి అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

మూడు చెక్కల పల్లి గ్రామ బిఆర్ ఎస్ పార్టీ నాయకులు బొమ్మిడి శివ రెడ్డి బాపమ్మ బొమ్మిడి తులసమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఈరోజు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి, మాజీ ఎంపీటీసీ సపావత్ దేవ్ నాయక్, మాజీ సర్పంచ్ కరివేదుల వెంకట్ రెడ్డి, తంగెళ్ళ నిర్మల, చిట్యాల సీతారాం రెడ్డి, ముదిరెడ్డి సతీష్ రెడ్డి, బొమ్మిడి రాజు, బొమ్మిది వెంకన్న, పెన్ రెడ్డి తిరుమల్ రెడ్డి, వెన్నం అశోక్ రెడ్డి, బానోతు సాయిలు, బొమ్మిడి కొమురి రెడ్డి, ముదిరెడ్డి వెంకన్న నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## భద్రత నియమాలు పాటించి ప్రమాదాల నుండి రక్షణ లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

పనులు చేసే సమయంలో భద్రత నియమాలను పాటించడం అత్యవసరం అని పటాన్చెరు లేబర్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ విధులను జాగ్రత్తగా, భద్రతా ప్రమాణాలను కట్టుబడి నిర్వహించాలి అని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం, తెలంగాణ రాష్ట్ర లోక్ జనశక్తి పార్టీ రామ్ విలాస్ లేబర్ సెల్ ఆధ్వర్యంలో, భెల్ టౌన్ షిప్‌లో కాంట్రాక్ట్ కార్మికుల కు లేబర్ సంబంధిత విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రవీణ్ కుమార్ తొలి సారి హాజరయ్యారు. కార్యక్రమంలో జనశక్తి మజ్దూర్ సభ అధ్యక్షులు సురేందర్ ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. పెంటయ్య, చారి, జనార్ధన్, సూర్యనారాయణ, ఏం. పెంటయ్య, నీరుడి రాజు, శివ, అరుణ్ కుమార్, చాంద్, గౌస్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఓట్ చోరీ గద్దె చోడ్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మల




(తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

క్యాంప్ కార్యాలయంలో ర్యాలీ జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్న మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ మంత్రి తుమ్మల కామెంట్స్ రాహుల్ గాంధీ పిలుపుతో ప్రజా ఉద్యమంలా ఓట్ చోరీ సంతకాల కార్యక్రమం ప్రతి పౌరుడు ఓట్ హక్కు వినియోగించేలా ఓట్ చోరీ తో దేశ వ్యాప్తంగా ఉద్యమం మోదీ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఓట్ చోరీ ర్యాలీ ఒకే రోజు ఖమ్మం నియోజక వర్గంలో ఓట్ చోరీ సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులకు అభినందనలు.

## జిల్లాస్థాయి ఎస్ జిఎఫ్ అండర్-17 వాలీబాల్‌లో ఎంజెపి విద్యార్థి ఎంపిక



అక్టోబర్ 13 కొనిజర్ల (తెలంగాణ పత్రిక)

జిల్లా స్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అండర్ - 17 వాలీబాల్ పోటీలో సెలెక్ట్ అయిన మహాత్మ జ్యోతిరావు పూలే వైరా బాయ్స్ స్కూల్ విద్యార్థి బానోత్ సిద్దు ఎంపిక కావడం జరిగింది ఈఎంపికలో స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డు నాగమణి, ఏటిపి రంజిత్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పెట భాస్కర్ విద్యార్థిని స్కూల్ సిబ్బంది అభినందించారు.

# షిర్డీహిల్స్‌లో హైమ్యాక్స్ లైట్లు ప్రారంభం

**- ప్రజా సమస్యల పరిష్కారానికి పాదయాత్ర చేసిన బీజేపీ నాయకులు రావుల శేషగిరి**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 13:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి షిర్డీహిల్స్ కాలనీలో ప్రజా అవసరాల ను గుర్తించి బీజేపీ నాయకులు, గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పలు అభివృద్ధి కార్య క్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా షిర్డీహిల్స్ కాలనీ లో హైమ్యాక్స్ లైట్లను ప్రారంభించి, కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, సెంటర్ లైటింగ్ సమస్యలపై స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ ప్రజలతో ప్రత్యక్షంగా కలుస్తూ వారి సమస్యలను తెలుసు



కోవడం ద్వారానే పరిష్కారం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి త్వరలోనే కాలనీకి తగిన అభివృద్ధి పనులు చేపడ తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షిర్డీహిల్స్



కాలనీ ప్రెసిడెంట్ సత్య, జీఎస్ రమేష్, నిజాంపేట్ బీజేపీ అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, మహాదేవ పురం ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, జగదీష్ రెడ్డి, మహిళా నాయకురాలు వినాయక కాలనీ అధ్యక్షురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 80 ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదు లు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో పాటు అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. స్వీకరించిన 80 అర్జీలలో అధికంగా రెవెన్యూ 40, జిడబ్ల్యూఎం సి 6, హౌసింగ్ 4,డి ఆర్ డి ఓ 4, మిగతా 26 దరఖాస్తులు వివిధ శాఖల దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందిస్తూ, అర్జీలను



పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులై వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ తల్లిదండ్రుల పోషణ బాధ్యతలను విస్మరించారని వృద్ధులైన తల్లిదండ్రులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు



విన్నవించుకోగా, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వారి పిల్లలకు చారవాణిలో సంభాషించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ పిడి గణపతి, ఆర్డీఓ ఉమారాణి, డిడబ్ల్యు ఓ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, అక్టోబర్ 13 (తెలంగాణ పత్రిక):

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే వరి ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.సోమవారం ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్, చిక్కుడువానిపల్లి, అనంతారం, ముస్కానిపేట, గాలిపెల్లి, పొత్తూరు గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ ఏడాది ధాన్యం మద్దతు ధర పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని తెలిపారు.ఏ గ్రేడ్ వరికి క్వింటా రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369



మద్దతు ధరగా నిర్ణయించిందని పేర్కొన్నారు. వర్షాల సాకుతో దళారులకు అమ్మి నష్టపోకుండా, రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఆయన సూచించారు. ధాన్యాన్ని భద్రపరచలేక కొంతమంది రైతుల వద్దకు వెళ్లి దళారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని, అటువంటి మోసాలకు గురికావొద్దని రైతులను హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు సజావుగా సాగేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్, వెంకటరెడ్డి, పసుల వెంకటి, అంతగిరి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, గొడుగు హరికుమార్, సంజీవ్, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో**

ముస్తాబాద్ అక్టోబర్ 13(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆనాడు పీసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం 100 కోట్ల రూపాయలు ఇస్తానని మోసం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే వచ్చే వంద సంవత్సరాల వరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దక్షిణ కాశీ వేములవాడ రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చి ఈనాడు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొరవతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా ముందడుగులు వేస్తుంటే ఈ బీజేపీ ఓర్వ కుండా అనవసర రాద్ధాంతం చేస్తుందని అన్నారు. కేవలం మతం పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టి రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం ఇకనైనా మానుకోవాలని అన్నారు.బిజెపి నాయకులకు రాజన్న ఆలయ అభివృద్ధికి కేంద్రం నుంచి ఒక్క రూపాయి తేవడం చాతకాదు కానీ ఆలయ అభివృద్ధిపై అబాండాలు వేస్తున్నారా మీరా నిజమైన హిందువులు చిత్తశుద్ధితో శృంగేరి పీఠాధిపతులచే శాస్త్రబద్ధంగా ఆలయ అభివృద్ధిని చేపడుతున్న మేము నిజమైన హిందువులం అని అన్నారు.ఆలయ అభివృద్ధిలో భాగంగా పెద్ద పెద్ద పిల్లర్ల నిర్మాణం ఉంటుంది కావున అక్కడ భక్తులకు ఇబ్బంది కలుగుతుంది అనే ఉద్దేశంతో రాజన్న గర్భగుడిలో ఏకాంత సేవలు జరుగుతూనే ఉంటాయి మరియు భక్తుల యొక్క మొక్కులు మరియు ఆర్జిత సేవలు భీమేశ్వరాలయంలో చేసుకోవచ్చు అని సకల సౌకర్యాలతో భీమేశ్వర ఆలయంలో ఏర్పాటు చేశారు దానిని తప్పుపడుతూ వ్యాఖ్యలు చేయడం నిజంగా సిగ్గుచేటు అన్నారు. బిజెపి వాళ్లను ఆలయ అధికారులు ఆలయంలోకి తీసుకెళ్లి రాజన్నకు అన్ని సేవలు యధాతథంగా నడుస్తున్నాయి అని చూపించి వారి యొక్క అన్ని సందేహాలను నివృత్తి చేసినా కూడా కేవలం రాజకీయ లబ్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఇకనైనా ఇలాంటి పిచ్చి పిచ్చి ప్రకటనలు మానుకోవాలి అని,బండి సంజయ్ మీ హోదాకు తగ్గట్టు ప్రవర్తించండి అని హితవు పలికారు. ప్రజా ప్రభుత్వంపై ప్రజల నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎన్ని శాపనార్థాలు పెట్టిన అరిచి గోల పెట్టిన దేవుడు అన్ని గమనిస్తున్నాడు ధర్మం న్యాయం మావైపే ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి-రాణి నర్సింలు,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు,జిల్లా నాయకులు,మండల నాయకులు,ప్రజలు,మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం పాడి రైతాంగానీ ఆదుకోవాలి

- మదర్ డైరీ చైర్మన్ రాజీనామా చేయాలి.
- ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి.
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు.
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి.

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

దీపావళి పండుగ లోపు మదర్ డైరీలో పెండింగ్‌లో ఉన్న 7పాల బిల్లులను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని లేకుంటే మదర్ డైరీ చైర్మన్ రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామ చంద్రారెడ్డి, మాజీ మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పాల సెంటర్ సమీపంలో రౌండ్ టేబుల్ సమావేశం బోల్ల కొండల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమా వేశానికి



హజారే మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ రంగారెడ్డి జిల్లాలో మొదటి వ్యాపార సంస్థ సుమారు 30 వేల మంది పాడి రైతులకు ఏడు బిల్లుల చొప్పున భారీగా బకాయిలు పెండింగ్లో ఉన్నాయన్నారు. పాడి రైతుల కష్టార్జితానికి తక్షణ న్యాయం జరగాలన్నారు. మదర్ డైరీ సంస్థ రైతులకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఐదు రూపాయల ఇన్సెంటివ్ కూడా వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ న్యాయమైన డిమాండ్ తక్షణమే నెరవేర్చని పక్షంలో తీవ్రమైన ఆందోళనకు దిగుతామని మదర్ డైరీ సంస్థ తీవ్ర పరిణామాలను నిలుపువలసి వస్తుందని హెచ్చరిం చారు. పాడి రైతులను దెబ్బ తీసే ఏ నిర్ణయానికి తాము మౌనం వహించబోమని స్పష్టం చేశారు. రైతుల శ్రమదోపిడిని ప్రభుత్వం దోచుకోవద్దన్నారు. ప్రభుత్వం రైతు రాజు అన్నమాట ఉత్త మాట అన్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో పాడి రైతులను ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్‌లు రామ్ రెడ్డి, మల్లేష్, మంగ నరసింహులు, రాచకొండ జనార్ధన్, పుట్ట మల్లేష్, తునికి దశరథ, సోమిరెడ్డి, జంగస్వామి, లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, సత్య రాజయ్య, చాడ సురేందర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడి జరిగిన వెంటనే తేరుకొని, దోపిడీ దొంగలను వెంబడించి పోలీసులకు ఆధారాలను సంపాదించిన బాధితుడు

- శాలువాతో సత్కరించి అభినందించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 13

దారి దోపిడీ దొంగలను రెండు రోజుల్లో పట్టుకుని జిల్లా జైలుకు తరలించిన మావల పోలీస్ సిబ్బంది. ముగ్గురు దారి దోపిడీ దొంగల అరెస్ట్, రిమాండ్. పంపడం జరిగింది అని అన్నారు. ఈ నెల ఏడవ తారీఖున సాయంత్రం సమయంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితుడు వికాస్ మోజే స్థానిక వ్యాపారి వద్ద గుమస్తాగా పని చేస్తూ ఇచ్చోడ పట్టణానికి వెళ్లి అక్కడ డబ్బులను తీసుకొని అదిలాబాద్ కి తిరిగి వస్తుండగా ముగ్గురు నిందితులు ఆదిలాబాద్ శివారులో గల దేవాపూర్ చెక్ పోస్ట్ దాటిన వెంటనే అతనిని పట్టుకొని దాడి చేసి అతని వద్ద ఉన్నటువంటి దాదాపు 4,15,000 రూపాయలను తీసుకొని పారిపోయే క్రమంలో, బాధితుడు వెంటనే గ్రహించి వారిని ఎలాగైనా పట్టుకోవాలని ఉద్దేశంతో పారిపోతున్న నిందితులను ప్రాణాలకు తెగించి అత్యంత వేగంతో వాహనాన్ని నడిపి వారి వాహనం మరియు ముఖచిత్రాలు



కనబడేలా వీడియోను చిత్రీకరించడం జరిగింది. నిందితులు ముగ్గురు 1) జాదవ్ అంకుష్ , 2) ముండే సచ్చిదానంద్ , 3) కేంద్ర శంకర్ (ప్రధాన నిందితుడు ముగ్గురులో ఇద్దరిని 9వ తారీఖున మరియు ప్రధాన నిందితుడిని 11 వ తారీఖున అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితులు పారిపోయే క్రమంలో బాధితున్ని తన్నే ప్రయత్నం చేసి ప్రమాదానికి గురి చేసే ప్రయత్నం చేయడం జరిగింది బాధితుడు ఎలాగైనా వారిని పట్టుకోవాలని ఆలోచనతో వారిని వెంబడించగా జాతీయ రహదారి నుండి కిందికి బట్టి సావర్గం గ్రామం సైడు వెళ్తూ వాహనాన్ని విడిచిపెట్టి కంచెను దూకి పంట పొలాలలోకి వెళ్లి పారిపోవడం జరిగింది. ఈ ఘటనపై డయల్ 100 ద్వారా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆదిలాబాద్ డిఎస్పి మరియు మావల సీఐ కేసును దర్యాప్తు ప్రారంభించి, జిల్లా ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల్లో పూర్తి చేసి నిందితులను పట్టుకోవడం జరిగింది. వారిని పట్టుకొని వారి వద్ద నుండి 45000 నగదు మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. బాధితుడు తన ప్రాణాలకు తెగించి నిందితుల ముఖచిత్రాలు కనబడేలా ఉన్నటువంటి ఆధారాలను సేకరించి పోలీసులకు అందజేయడం తో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. సోమవారం రోజు బాధితున్ని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తన కార్యాలయానికి ఆహ్వానించి మావల సీఐ కర్ర స్వామి తో కలిసి బాధితులైనటువంటి వికాస్ మోజేను శాలువాతో సత్కరించి తన వీరోచిత, సాహసోపేతంగా తెగించి వెంబడించి దొంగలు భయపెట్టిన భయపడకుండా ఆధారాలను సేకరించినందుకు అభినందించడం జరిగింది. నిందితులపై మావల పోలీస్ స్టేషన్ నందు.

# అవకాశం వస్తే ప్రజాసేవకు అంకితం ప్రొఫెసర్ డాక్టర్ నూనావత్ మంగీలాల్ జాదవ్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం కార్పొరేషన్ ఒకటో డివిజన్ రైల్వే కాలనీలో నివాసం ఉంటున్న ప్రొఫెసర్ డాక్టర్ నూనావత్ మంగీలాల్ యాదవ్ మంగళవారం తన మనసులోని భావాన్ని ఆంధ్రప్రభ తో పంచుకున్నారు.ప్రొఫెసర్ గా ఎందరో విద్యార్థులు జీవితాలలో వెలుగులు నింపి ఉన్నతమైన శిఖరాలను చేరుకునే విధంగా తమ వంతు ప్రయత్నం గతంలో చేశానని,అదే మాధురి విద్యావంతుడునైన నన్ను రానున్న కాలంలో ప్రజలు కోరుకుంటే అవకాశం కల్పిస్తే ప్రజాసేవకు అంకితం అవుతానని మంగీలాల్ వెల్లడించారు. ఎలక్ట్రికల్ ఇంజనీరుగా పీహెచ్డీ మరియు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ జర్నలిజం 13 సంవత్సరాల పాటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్గా విద్యార్థులకు బోధించిన అనుభవం తనకు ఉందని వారు తెలియజేశారు.గత ఐదు సంవత్సరాలుగా పాండురంగాపురం రైల్వే కాలనీ జై నగర్ కాలనీ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా కాలనీ ప్రజాసేవలో నిత్యం ఉంటూ అనేకమంది



ఉద్యోగులకు ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ తమదైన పాత్ర పోషించి అన్ని వర్గాల మనలను అందుకుంటున్నానని చెప్పారు. నా బోధనతో చాలా మంది విద్యార్థులు కేంద్ర స్థాయిలో ఇంజనీర్లుగా సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా విదేశాల్లో ఉద్యోగులుగా తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మంచి స్థాయిలో టీఎస్ జెన్కో ట్రాన్స్కో లలో ఏఈడీలుగా మరియు ప్రభుత్వ శాఖ వివిధ రకాల ఉద్యోగాలలో ఎందరో స్థిరపడే విధంగా తమ వంతు పాత్ర ప్రొఫెసర్గా పోషించానని అది తమ జీవితానికి ఎంతో సంతోషాన్ని ఆనందాన్ని కలిగించిందని మంగీలాల్ వ్యాఖ్యానించారు. ఖమ్మం పట్టణ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ కార్పొరేటర్ గా ప్రజలు అవకాశం కల్పిస్తే రానున్న కాలంలో అధికార కాంగ్రెస్ పార్టీ పక్షాన బరిలో నిలిచే విధంగా ప్రజలందరూ సహకారంతో ముందుకు సాగుతానని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కైకొండాయిగూడెం విద్యా నగర్ రైల్వే కాలనీ వినాయక నగర్ ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ ఏరియా గణేష్ టౌన్షిప్ ఏరియా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటంతో పాటు కాలనీలోని రోడ్లు డ్రైనేజీలు మౌలిక సదుపాయాల కల్పనకు ముఖ్య పాత్ర పోషించి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో డివిజన్ అభివృద్ధికి రానున్న కాలంలో మరింత పాత్ర పోషిస్తానని వారు తెలియజేశారు.

# దుబ్బాక బస్ డిపో పునరుద్ధరణకు ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి

దుబ్బాక, అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక:

దుబ్బాక బస్ డిపోను పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని కోరుతూ సోమవారం హైదరాబాద్ బస్సు భవన్ లో టి.జి.ఎస్.ఆర్.టి.సి ఛైర్మన్, యండి నాగిరెడ్డిని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ 1996 సెప్టెంబర్ 9న ప్రజల విరాళాలతో సుమారు 5 ఎకరాల స్థలాన్ని బస్ డిపో కోసం కేటాయించగా, 1998 ఆగస్టు 26న 54 బస్సులతో డిపో ప్రారంభమైందని తెలిపారు. ప్రారంభం అయిన నుండి దుబ్బాక డిపో అత్యుత్తమ సేవలు అందిస్తూ, 137 మంది సిబ్బంది ప్రతిరోజు 14,014 కి.మీ. ప్రయాణం చేసి, రూ.8 లక్షల దినసరి ఆదాయం సాధిస్తున్నారని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్టీసీ నష్టాల కారణంగా 2006 డిసెంబర్ 31న డిపో మూసివేయబడినప్పటికీ, ప్రజలు, ప్రజాప్రతినిధుల నిరసనలతో వారం రోజుల్లోనే 10 బస్సులతో పునఃప్రారంభమైందని తెలిపారు. నేడు బస్సుల సంఖ్య 35కి పెరిగి, రాష్ట్ర స్థాయిలో ఆదాయ పరంగా ముందున్న డిపోలలో దుబ్బాక డిపో ఒకటిగా నిలుస్తోందని, ఇటీవల 2025 రాఖీపూర్ణిమ సందర్భంగా రాష్ట్రంలో 8వ స్థానం, ఉమ్మడి జిల్లాలో 2వ స్థానం సాధించిందని చెప్పారు. దుబ్బాక డిపో నుంచి



నిజామాబాద్, శ్రీశైలం, కరీంనగర్, వేములవాడ, ముస్తాబాద్, రామాయంపేట, దౌల్తాబాద్, చేగుంట, దొమ్మాట, యాదగిరిగుట్ట వంటి రూట్లలో కొత్త సర్వీసులు ప్రారంభించాల్సిందిగా ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి చేశారు. దుబ్బాక బస్ డిపోకు కొత్త డిపో మేనేజర్‌ను నియమించి, 60 బస్సులతో పూర్తిస్థాయి పునరుద్ధరణ చేపట్టాలని ఎండీ నాగిరెడ్డి గారిని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి వేడుకలు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 12:

ఆదివారం నాడు ఏనుకూరు మండల కేంద్రంలో కొమరం భీం ఫౌండేషన్ ఏనుకూరు వారి ఆధ్వకొమరం భీమ్ 85వర్ధంతినిర్వంలో ఆదివాసీల ఆరాధ్య దైవం ఆదివాసీల గోండు బొబ్బిలి కొమరం భీమ్ 85వర్ధంతి ని నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఆదివాసీ నాయకులు. మల్కం గంగులు గారు వాసం శ్రీకాంత్, పూసం సుధీర్, ముక్తి ఫణిందర్, వాసం సాంబశివరావు, ఆదివాసి ఉద్యోగులు బొల్లి గోపాల్, వాసం నరేష్ బాబు, సిద్ది భాయిన వెంకటేశ్వర్లు ఆదివాసి గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 13

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2003-2004 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కె.బి.ఆర్ గుండ్లగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భం గా విద్యార్థులు ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పాఠశాలలో జరిగిన సన్నివేశాలను ఒకరికొకరు చర్చించుకుంటూ మాట్లాడారు. పాఠశాల లో విద్యార్థులు చెప్పే బోధనాను విన్న సన్నివేశాలను జరిగిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. క్లాస్ రూములలో అల్లర్లు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులకు షీల్డ్ బహుకరించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులతో కలిసి సంక్షిప్త భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూద, గోపాల్, విద్యార్థులు బీసు ఉదయ్ కుమార్, బండి మల్లేష్, బోడ సురేష్, శ్రీనివాస్ ,సిద్దిరాజు, మల్లేష్, స్వప్న, మమత, కవిత, స్వప్న, మహేశ్వరి ఉపేంద్ర ,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలై పాదయాత్రగా అయ్యప్ప స్వాములు



ముధోల్: 13 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు ఆయా మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు కేరళలోని ప్రసిద్ధిగాంచిన అయ్యప్ప స్వామి ఆలయానికి పాదయాత్రగా బయలుదేరారు. దీంతో అయ్యప్ప స్వాములు దీక్షలను స్వీకరించి భక్తిశ్రద్ధలతో 41 రోజులపాటు నియమ నిబంధనలతో పూజలను చేసి అయ్యప్ప పై నమ్మకంతో పాదయాత్రను చేస్తారు. మండల కేంద్రమైన ముధోల్ కు చెందిన నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్ రమేష్, మోహన్ యాదవ్, జీవన్ బత్తినోళ్ళ సాయి పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప స్వాములకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అయ్యప్ప స్వామి దర్శనానికి స్వాములు సుమారు 2వేల కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేయడంతో స్వాములను సాగనంపారు.

# కేటీఆర్ కు తన కూతురు వివాహా పత్రిక అందజేసిన కరువారి శంకర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావు పేట మండల కేంద్రంకు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరువారి శంకర్ తన కూతురి వివాహానికి రావాలంటూ నేడు కేటీఆర్‌ను హైదరాబాద్ నంది నగర్‌లోని తన నివాసంలో కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు పత్రిక అందుకున్న కేటీఆర్ తప్పకుండా వస్తానని హామీ ఇచ్చినట్లు శంకర్ తెలిపారు ఆహ్వాన పత్రిక అందించిన వారిలో నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్ నాయకులు చేరాల వెంకటస్వామి గౌడ్, పిట్ల బాబు చిట్టంపల్లి రాజు పాపగారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రదానం



బోయినపల్లి తెలంగాణ పత్రిక, అక్టోబర్,13

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం చంద్ర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వెంకట్రావుపల్లి ఆధ్వర్యంలో మండలంలో ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసిన 20 మంది ఉపాధ్యాయులను మెమొంటోలతో కండువాళ్ళతో పూలతో ఘనంగా సోమవారం సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో చంద్ర ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ చెన్న మాధవుని రామరాజు, మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి నాయక్, ఉషారాణి, శ్రీనివాస్, పరుశు రాములు, పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సిడిపివో స్వరాజ్యం.




ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

పోషకాహారమే ఆరోగ్యానికి బలమని పోషకాహారంతోనే మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని ఆలేరు ప్రాజెక్టు సిడిపివో స్వరాజ్యం రేఖల అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని అంగన్వాడీ లో పోషక మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు తల్లులకు పోషకా ఆహారంపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లిపాల ప్రయోజనాలు పోషకాహారం ప్రాముఖ్యత వంటి అంశాలపై అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, జంగమ్మ, రమణ, అంగన్వాడి టీచర్లు శోభా, సిద్ధమ్మ, రాధిక ,అనురాధ, రాణి ,భాగ్యలక్ష్మి గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## 5 సార్లు అక్రమ నిర్మాణం పైన ప్రజావాణిలో ఫిర్యాదు చర్యలు శూన్యం

**- 6వ సారి మళ్ళీ ఫిర్యాదు**

భిక్నూర్, అక్టోబర్ 13 ( తెలంగాణ పత్రిక మండల రిపోర్టర్ )



కామారెడ్డి కలెక్టర్ ఆఫీసులో జరిగిన ప్రజావాణిలో సరైన అనుమతులు లేని అక్రమ రిసార్ట్ నిర్మాణం పై పిర్యాదు చేయడం జరిగింది. వివరాల్లోకి వెళితే బిక్కనూరు గ్రామంలో సిద్ధిరామేశ్వర టెంపుల్ వెనక బిల్లం రజిత w/o రాజ శేఖర్ రెడ్డి అనే వారు నాలా కన్వర్షన్ కాకుండానే అట్టి స్థలంలో రిసార్ట్ నిర్మాణం చేస్తున్నారు అని ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేస్తున్నటువంటి అలాంటి నిర్మాణం పైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు దారు పెర్మల భూపాల్ కలక్టర్ ని కోరడం జరిగింది.

## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఏఎస్సై గా ఉద్యోగన్నతి..

**- అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**





తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఏఎస్సై)గా ఉద్యోగన్నతి పొంది ఖమ్మం కమిషనరేట్ కు కేటాయించబడిన పోలీస్ అధికారులు సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని పోలీస్ కమిషనర్ అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ విద్యార్థుల పాలేరు హైడెల్ పవర్ ప్లాంట్ సందర్శన

తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 కూసుమంచి

స్థానిక పొన్నేకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాలేరు మినీ హైడెల్ పవర్ ప్లాంట్ మరియు దాని పక్కనే ఉన్న సబ్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ పర్యటన ద్వారా ఇంజనీరింగ్ కాన్సెప్ట్స్‌కు ప్రాక్టికల్ కనెక్షన్ ఏర్పడుతుంది, తద్వారా అకడమిక్ జ్ఞానం మరియు విద్యుత్ ఉత్పత్తి మరియు పంపిణీ వ్యవస్థలపై ప్రాక్టికల్ అవగాహన పొందారు. పాలేరు జలాశయం ఆధారంగా పనిచేసే ఈ హైడెల్ పవర్ ప్లాంట్ సామర్థ్యం 2 మెగావాట్లు. ఈ ప్లాంట్ నీటి ప్రవాహం ద్వారా టర్బైన్ మరియు జనరేటర్ తిరిగి విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. విద్యార్థులు ఈ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించారు. కళాశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ మాట్లాడుతూ థియరీ కి ప్రాక్టికల్ అనుభవం కలిస్తేనే విద్యార్థి సంపూర్ణ ఇంజనీర్‌గా ఎదుగుతాడు అని, పరిశ్రమలో జరిగే ప్రాసెస్‌లను తెలుసుకోవడం ద్వారా ఇది భవిష్యత్తులో ఉద్యోగ నియామకాలలో ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా




విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో, పరిశ్రమ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని కళాశాల అధికారులు తెలిపారు. కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థుల ప్రాక్టికల్ నైపుణ్య అభివృద్ధి కోసం ఇటువంటి ఇండస్ట్రియల్ విజిట్లను తరచుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఇలాంటి ఇండస్ట్రియల్ విజిట్స్ ద్వారా విద్యార్థులు పుస్తకాలలో ఉన్న సబ్జెక్టుకు తోడుగా ప్రాక్టికల్ నాలెడ్జ్ పొందవచ్చు అని మాట్లాడుతూ ఇండస్ట్రీ ఎక్స్పోజర్ ద్వారా విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను పెంపొంది చ్చుకోవచ్చు అని అన్నారు. కళాశాల ఎలక్ట్రికల్ హెడ్



సిహెచ్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యుత్ ఉత్పత్తి పద్ధతులు, టర్బైన్ పని విధానం, కంట్రోల్ ప్యానెల్ ఆపరేషన్స్ వంటి అంశాల పై అవగాహన పొందారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకాడమిక్స్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, ఎలక్ట్రికల్ విభాగ అధిపతి సిహెచ్ కృష్ణ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,మరయు వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ జ్యోతి, శ్రీ కుమార్ ఎలక్ట్రికల్ విభాగ అధ్యాపక బృందం హరినాథ్, వసుంధర, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు కాలానికనుగుణంగా బోధించాలి

**- ఏం ఈ ఓ శైలజ**

లక్షెట్టిపేట, అక్టోబర్ 13, తెలంగాణ పత్రిక:

ఉపాధ్యాయులు మారుతున్న కాలానికనుగుణంగా నూతన బోధన పద్ధతులను అవలంభించాలని మండల విద్యాధికారి శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల /కళాశాలలో జన్నారం,దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృజనత్మాకతతో కూడిన బోధన పద్ధతులు విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటాయని, ఉపాధ్యాయులు ఆ దిశగా ఆలోచించాలని




సూచించారు. ముఖ్యంగా ఫిజికల్ సైన్స్‌లో బోధన ప్రమాణాలు ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఏ బుక్ ఆన్ డిజిటల్ లీటరసీ గురించి మూడు రోజులు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమాజంలో వస్తున్నా మార్పులకనుగుణంగా తమను తాము మలచుకోవాలని హితబోధ చేశారు.




గురుకుల పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్‌లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమ కళ్యాణి, ఎస్ ఆర్పీలు రాజన్న, అంజన్న, ఆర్పీలు ఏం శ్రీనివాస్,ఎన్ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మధిరలో ఘనంగా టీడీపీ సన్నాహక సమావేశం హాజరైన రాష్ట్ర నేతలు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం మధిర నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి పొలిట్ బ్యూరో సభ్యులు జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కిని నరసింహులు గారు, మరియు అధికార ప్రతినిధి, తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి గారు, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు హాజరై మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తల కృషి అంకితభావం వల్లనే తెలంగాణలో 188000 సభ్యత్వాలు నమోదు చేయగలిగామని, గత ప్రభుత్వ హయాంలో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్రప్రదేశ్ ను సీఎం చంద్రబాబు గారు, ప్రస్తుతం గాడినపెట్టే పనిలోవున్నారని, త్వరలోనే తెలంగాణపై కూడా దృష్టి పెడతారని చెక్కుచెదరని కార్యకర్తల మనోబలంతో పార్టీ పునర్వైభవం సాధిస్తుందని ధీమా వ్యక్తం



చేశారు, తెలంగాణలో టిడిపి అధికార ప్రస్థానం ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభం కావాలని, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన టిడిపి సీనియర్ కార్యకర్త పోతినేని వరమ్మ గారికి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వరమ్మ గారి స్వగృహంలో జరిగిన దశదిన కార్యక్రమంలో పాల్గొని వరమ్మ గారి కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాపా కృష్ణ మోహన్, రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మల్లెంపాటి అప్పారావు, వేమూరి సునీల్, యల మంచిలి శివ, దోమందుల సామేలు, మార్నీడి పుల్లా



రావు, చెరుకూరి చలపతిరావు. నున్నా తాజుద్దీన్, వంగాల రామకోటి, రాజరాజేశ్వరి, వనమా వాసు, నాగార్జునపు శ్రీనివాస్, గడిపడి వెంకటేశ్వరరావు, పాలడుగు కృష్ణ ప్రసాద్, బోయిన వెంకన్న, చట్టు వెంకటేశ్వర్లు, మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, అనుమోలు సతీష్, గద్దల ప్రకాశరావు, చటారి మునలి, వాసిరెడ్డి ప్రకాశరావు, ఉపేంద్ర, వేల్పుల కొండ, వినుకొండ కృష్ణమూర్తి, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు, మహిళా విభాగం బాధ్యులు కోనేరు రాణి, మేడేపల్లి రాణి, రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు. .

## సీఎంఆర్ఎఫ్ సాయంతో పేదలకు భరోసా

**- 20 విడతల్లో 1129 మందికి రూ.2.93 కోట్ల సాయం**

**- చెక్కులు పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వెల్లడి**

ఇల్లంతకుంట, అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక



ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పిస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం ఇల్లంతకుంట మండల పరిషత్ కార్యాలయంలో 71 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ప్రభుత్వం ప్రైవేటు దవాఖానల్లో చికిత్స పొందిన నిరుపేదలకు ఆర్థికంగా చేయూతనందించేందుకు సీఎంఆర్ఎఫ్ కింద సహాయం అందిస్తున్నదన్నారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం త్వరితగతిన సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. ఇల్లంతకుంట మండలంలో ఇప్పటి వరకు 20 విడతల్లో 1129 మందికి రూ. 2,93,00,500 విలువ చేసే చెక్కులు పంపిణీ చేశామని, 20వ విడతలో 71 మందికి రూ. 18,16,500 మంజూరు చేసి చెక్కుల రూపంలో అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై. శశికళ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎనగందుల ప్రసాద్, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి, రాజేశం, వీరేశం, రజనీకాంత్, కె.రాంప్రసాద్, వెంకటరెడ్డి, తీగల పుష్పలత, జ్యోతి, సురేందర్ రెడ్డి, మామిడి రాజు, గౌడుగు హరికుమార్, సంజీవ్, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతకింది వెంకటేష్ ఆరో వర్ధంతి

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

చేనేత కార్మికులకు పద్మశాలి సామాజిక వర్గానికి చింతకింది వెంకటేష్ చేసిన సేవలు మరువలేనివని ఎన్ని ఆటంకాలు వచ్చిన మొక్కవోని ధైర్యంతో ముందుకు నడుస్తూ చేనేత కార్మికుల హక్కుల కోసం చివరికంట కొట్లాడిన నాయకుడు అని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో చేనేత సహకారం సంఘం మాజీ అధ్యక్షులు చింతకింది వెంకటేష్ 6 వ వర్ధంతి సభ నిర్వహించారు ముందుగా ఫోటోకి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం పలు పార్టీల నాయకులు సహకారం సంఘం డైరెక్టలు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున



హాజరైయ్యారు. చింతకింది రామానుజం అధ్యక్షతన జరిగిన ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం రాజిపడ కుండా అనునిత్యం చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చివరి ఊపిరి ఉన్నంత వరకు కృషి చేసాడని అలాంటి నాయకుడిని కోల్పోవడం చేనేత వర్గానికి తీరని లోటు అని అన్నారు. ఆశయాలు ముందుకు తీసుకు పోవడం కోసం ప్రతి ఒక్కరు ముందుకు నడవాల్సిన అవసరం ఉందని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు రాచకొండ జనార్దన్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు ఆడెపు బాలస్వామి, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, గుజ్జ అశోక్, బింగి నర్సింహులు, అంకం మల్లేష్, రేగోటి వెంకటేష్, రచ్చ సత్య నారాయణ, చింతకింది మార్కం దేయ, ఎలగందుల యాదగిరి, గుజ్జ వెంకటేష్ కుటుంబ సభ్యులు చింతకింది సత్యనారాయణ, భోగ సంతోష్ తదితరు లు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వా నికి పాలాభిషేకం చేసిన మేడిపల్లి మండల కాంగ్రెస్ నాయకులు

మేడిపల్లి తెలంగాణ పత్రిక అక్టోబర్ 13

రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మరియు మేడిపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్ ఆద్వర్యంలో సోమవారం మేడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి పాలభిషేకం చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో అభివృద్ధి విస్తరణ పనులు ప్రారంభం అయ్యాయి. వేములవాడ రాజన్న అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు 150 కోట్ల తో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం చేసుకున్నాం.శృంగేరి పీఠాదిపతులు,శాస్త్ర ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అత్యంత ప్రాచీనమైన భీమేశ్వర ఆలయంలో ప్రత్యామ్నాయంగా ఆర్జిత సేవలు ఏర్పాటు చేయడం జరిగింది.భీమేశ్వర ఆలయంలో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా 3 కోట్ల 40 లక్షలతో భక్తులకు అన్ని



సౌకర్యాలు ఏర్పాటు చేసాం .కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆలయ పరిరక్షణ సమితి సభ్యులు సూచనలు సలహాలు కూడా ఇది వరకు తీసుకున్నాం రాజన్న ఆలయంలో సుమారు 64 నుండి 70 పిల్లర్లతో మండపాల నిర్మాణం చేసే క్రమంలో పెద్ద పెద్ద మిషన్స్ ద్వారా వేయాల్సి ఉంటుంది.ఆ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాలు ఏర్పాటు చేశారు.రాజన్న ఆలయ అభివృద్ధి ఒక్కడి ఏజెండా కాదు ఇది రాజన్న భక్తుల ఎజెండా.100 సంవత్సరాల కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు వసతులు కల్పించడానికి ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.ఇల్లు నిర్మాణం జరిగేటప్పుడు ఇంట్లోనే ఉంటామా.అలోచన చేయండి భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా రాజన్న ఆలయ అభివృద్ధి రాజన్న ఆలయం బంద్ అనేది అవాస్తవం అందరి సలహాలు, సూచనల మేరకు గుడి అభివృద్ధి, విస్తరణ పనులు చేయిస్తాం రాజన్న ఆలయ మూసివేత ఉండదు.. స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయని మరియురాజన్నకు మొక్కలు,ఇతర పూజలకు భీమేశ్వరాలయంలో అన్ని ఏర్పాట్లు ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరూ సహకరించాలనీ నాయకులు కోరారు.. ఈ కార్యక్రమంలో భీమరం మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరీ లాజర్ జిల్లా నాయకులు ఉరుమడ్ల లక్ష్మణ్ మాజీ ఎంపీపీ మాకిలీ ఇజ్రాయిల్ పాక్స్ డైరెక్టర్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు బొంగోని రాజా గౌడ్ వేల్మ నవీన్ రెడ్డి కొంద్ర గంగాధర్ ఉరుమడ్ల నరసయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బలగం రాజేష్ ఎండి మోబిన్ పాష మాజీ ఎంపిటిసి దాసరి శంకర్ మండల కిసాన్ సెల్ మామిడి రాజశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు ముస్కే జలంధర్ గౌడ్ మార్గం నరసారెడ్డి బద్దం రాజేందర్ రెడ్డి దామెర సాల్మన్ మేదరి రాజన్న ఎండి యూసుఫ్ అంకం ప్రభాకర్ కుంట శంకర్ ధోనిపాల శంకర్ చిట్యాల రాజేష్ రావు శ్రీనివాసరావు జంగిలి నరేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులు మార్గం నవీన్ తోట రాజేందర్ మెండ ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# మాజీ ఎంపీటీసీ కుటుంబానికి ఆర్థిక సహాయం

– యాభై వేల రూపాయల ఆపన్న హస్తం అందించిన ఆకుల శ్రీనివాస్

నర్సంపేట అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలంలోని ఇటీవల గుండెపోటుతో మరణించి దుగ్గొండి మాజీ ఎంపీటీసీ జిల్లెల్ల సాయి కుమార్ దశ దినకర్మ సోమవారం దేశాయిపల్లి గ్రామంలో జరగగా వారి కుటుంబాన్ని పరామర్శించిన వరంగల్ జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ యాభై వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో కలిసి ఉండే వ్యక్తి ఆకస్మాతుగా మరణించడంతో పెద్ద దిక్కును కోల్పోయిన సాయి కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మాజీ ఎంపీటీసీ





గా చేసిన సేవలను గుర్తుంచుకొని మానవతా దృక్పథంతో పార్టీలకు అతీతంగా శంబయ్యపల్లి గ్రామస్తులు స్వచ్ఛందంగా ముప్పై ఒకవెయ్యి ఆరువందల రూపాయలను సేకరించి సాయి కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. వీరితో పాటుగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు వంగేటి అశోక్ కుమార్, పెండ్యాల రాజు ఇరువురు కలసి ముప్పై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.

# అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయకులు మోసపోతున్నారు

-క్రిప్టో కరెన్సీ మోసాలపై విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 13

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.అధిక లాభాపేక్షతో పెట్టుబడులు పెట్టి అమాయక ప్రజలు మోసపోతున్నారు.ఫేక్ యాప్ ల ద్వారా అధిక లాభాపేక్షను ఎర చూపి, గ్రామీణ ప్రజలతో పాటు వివిధ హోదాల్లో ఉన్నవారు సైతం మెటా ఫండ్,యు బిట్ లలో చైన్ విధానంలో పెట్టుబడులు పెట్టి మోసపోతున్నారు.పెట్టుబడి దారులకు విదేశీ టూర్లు, లక్సరీ వసతుల పేరిట అమాయక ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు.గతంలో ఫైనాన్స్ కంపెనీలు రెగ్యులేటరీ లేదు.ప్రస్తుతం క్రిప్టో కరెన్సీ పేరిట నకిలీ యాప్లు, వెబ్సైట్లు విస్తరించాయి.ఆర్ బి ఐ అనుమతులు లేకుండా చేపట్టే ఏ ఆర్థిక కార్యక్రమాలు అయినా చట్ట విరుద్ధమే.కేవలం జగిత్యాల జిల్లా లోనే సుమారు 1000 కోట్లు మోసపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి పెట్టుబడులు పెట్టిన వారికి ఏవిధమైన రశీదులు లేకుండానే పెట్టుబడులు పెడుతున్నారు. క్షణాల వ్యవధిలో యాప్ లు తొలగిస్తూ ఆధారాలు లేకుండా చేస్తున్నారు. జగిత్యాల పోలీసు యంత్రాంగం కేసులు నమోదు చేయడం అభినందించదగ్గ విషయం.నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోయిన వారు పోలీసుల దృష్టికి వచ్చేది ఒక్క శాతం కూడా లేదు. ఫిర్యాదు చేసేందుకు ముందుకు రావడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, జూదం అరికట్టేందుకు చర్యలు చేపడుతోంది.చట్ట పరమైన చర్యలు తీసుకోవడం తో పాటు, రికవరీ అవుతుందో లేదో అని భయపడి కేసు పెట్టేందుకు ముందుకు రావడం లేదు.నకిలీ యాప్ లలో అమాయక ప్రజలను పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించిన వారి



ఆస్తులు జప్తు చేయాలి.పోలీసులు కేసులు నమోదు చేయడంతోపాటు రికవరీ చేస్తామనే విశ్వాసం బాధితుల్లో కల్పిస్తేనే ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తారు.రియల్ ఎస్టేట్ లో పెట్టుబడులు తగ్గిపోయి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది.ఆర్ బి ఐ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఆర్థిక కార్యకలాపాలు దేశ ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం చూపుతుంది.దేశ రక్షణ తో పాటు ఆర్థిక వ్యవస్థ రక్షణ కూడా ప్రధానం.రాష్ట్ర పరిధిలో ఏ మేరకు నిలుపుదల చేస్తాం అని పరిశీలించి ఆర్థిక మోసాలు అరికట్టేలా చర్యలు చేపట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.కేంద్ర హోమ్ శాఖ,ఆర్థిక శాఖ సైతం నకిలీ యాప్ లు, వెబ్సైట్ లలో పెట్టుబడులను అరికట్టేలా చొరవ తీసుకోవాలి.నకిలీ యాప్ లలో పెట్టుబడులు పెట్టీ మోసపోవడం జగిత్యాల జిల్లాకే పరిమితం కాలేదు.బాధితులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారు. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని,ఆర్థిక నేరాలు చేసిన వారి ఆస్తులు జప్తు చేయాలి. పోలీసులు సుమోటోగా విచారణ చేపట్టాలి. రాష్ట్ర స్థాయిలో పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి, ఆర్థిక నేరాల వ్యవహారాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేస్తున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లం పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నీటి శుద్ధి యంత్రం అందజేత




జుక్కల్, అక్టోబర్ 13,( తెలంగాణ పత్రిక)

జుక్కల్ నియోజకవర్గపిట్లం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో చదివిన పూర్వ 1993– 1996 విద్యార్థులు తమకు విద్యా పునాది వేసిన పాఠశాలకు కృతజ్ఞతగా నీటి శుద్ధి యంత్రాన్ని మండల విద్యాధికారి చేతులమీదుగా అందజేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పరిశుభ్ర తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థుల తరఫున మాట్లాడుతూ పాఠశాల తమ జీవితంలో చేసిన మార్పు గురించి గుర్తుచేసుకుంటూ, "ఈ పాఠశాల మాకు ఇచ్చిన విలువలే మేం ఈరోజు ఉన్న స్థాయికి చేర్చాయి. అందుకే కృతజ్ఞత తెలియజేయాలనుకున్నాం" అని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసిస్తూ, "స్వచ్ఛమైన నీటి సదుపాయం విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవి సింగ్ సంఘం ప్రతినిధులు మార్గాల వేణుగోపాల్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

-శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 13.

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గంలోని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శేరిలింగంపల్లి శాసనసభ్యులు శ్రీ అరికెపూడి గాంధీ తో కలిసి పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.పేదింటి కుటుంబాల్లోనూ ఆడబిడ్డ పెళ్లి అంటే భారం కాకూడదని కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ద్వారా వారికి మేలు జరుగుతుందని అన్నారు. లబ్ధిపొందిన మహిళలు డబ్బులను వృధా చేయకుండా అవసరానికివినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, తదితర డివిజన్ల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) ఎంపికపై అభిప్రాయ సేకరణ

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రేపు కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో కూసుమంచి, నేలకొండపల్లి మండలాల బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని (డీసీసీ) నియామక ప్రక్రియలో భాగంగా అభిప్రాయ సేకరణకు ఏఐసీసీ ఆదేశాలు, పీసీసీ సూచనల మేరకు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి మండలాలకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం ఈ నెల 14వ తేదీ మంగళవారం (రేపు) మధ్యాహ్నం 03 గంటలకు కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతుంది. కావున నేలకొండపల్లి మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాము. ఇట్లు కొండాలి గోవింద రావు జిల్లా కాంగ్రెస్ నాయకులు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# ఉచిత పశు వైద్య శిబిరం

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి :( యాదాద్రి)

గుండాల మండలం లోని అన్ని గ్రామాల్లో ఈ నెల 15-10-2025 నుండి 14-11-2025వరకు పశు సంవర్ధక - పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పశువైద్యాధికారి జె.యాకూబ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## ధాన్యం మద్దతు ధర పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్



కామారెడ్డి ,అక్టోబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్ను విడుదల చేశారు. సంచాలకులు, మార్కెటింగ్ శాఖ హైదరాబాద్ వారు సరఫరా చేసిన ధరలు మరియు కాటన్ కాపాస్ కిసాన్ యాప్ కి సంబంధించిన కాటన్ ప్రొక్యూర్మెంట్ పోస్టర్ లను సోమవారం కలెక్టరేట్లో ఆవిష్కరించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ వారు రూపొందించిన కనీస మద్దతు ధరలు పోస్టర్లను రైతులకు ఉపయోగం కోసం రిలీజ్ చేయడం జరిగిందని వీటిని జిల్లాలోని ప్రతీ వ్యవసాయ మార్కెట్ కమిటీ లకు సరఫరా చేయడం జరిగినది. ఇక్కడి నుండి గ్రామ పంచాయతీలకు, రైతు వేదికలకు, మండల ఆఫీసులకు సరఫరచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ స్పీకర్ మధుసూదనా చారి జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసిన బాబుమియా(చిరు)



ఆత్మకూరు అక్టోబర్ 13, (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి జన్మదిన వేడుకలను ఆత్మకూర్ మండలం లోని గుడెప్పాడు జంక్షన్లో బాబుమియా (చిరు) ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సోమవారం బాబు మియా కేక్ కట్ చేసి మాజీ స్పీకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మధుసూదనాచారి పాత్ర కీలకమైందని పేర్కొన్నారు. ఆయన అడుగుజాడల్లోనే తామంత పని చేశామని అయినా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందించలేకపోతుందని వాపోయారు. మధుసూదనా చారి ఉద్యమకారుల గురించి అనేక పర్యాయాలు ముఖ్యమంత్రులతో భేటీ అయ్యారని అయినా ఏ ముఖ్యమంత్రి మా గోడు పట్టించుకోలేక ఉద్యమకారుల ఆశలు నిరాశలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు తగిన న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.

## లలితాంబిక శక్తి ఆలయంలో గ్రీన్ వుడ్ విద్యార్థులకు అక్షరాభ్యాసం



రాయికల్ అక్టోబర్ 13 (తెలంగాణ ప్రతిక):

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీను పాఠశాలకు చెందిన నర్సరీ మరియు ఎల్కేజీ విద్యార్థులకు లలితాంబిక శక్తి ఆలయంలో పురోహితుల సమక్షంలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. పురోహితులు పిల్లలకు సరస్వతి మంత్రాన్ని ఉపదేశించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే జ్ఞానం పెరుగుతుందని అది చిన్నతనం నుండే అలవాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# హాఫీజ్ పేట్ లోని పలు సమస్యలపై జిహెచ్ఎంసి ప్రజావాణి లో వినతి పత్రం

-బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్.

శేర్లింగంపల్లి నియోజక వర్గం తెలంగాణ పత్రిక అక్టోబర్ 13.









హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో బీహార్, యూపీ, జారండ్ ప్రజలు అత్యాధికంగా ఎంతో నిష్టగా భక్తిశ్రద్ధలతో ఈ నెల27,28 తేదీల్లో జరగబోయే ఛాత్ పూజ ఏర్పాట్లకు సంబంధించిన సమస్యలు మరియు మాదినగూడ ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన సమస్యలు ముఖ్యంగా హుడా కాలనీ నుండి సాయిబాబా దేవాలయం,లింగంపల్లి రైల్వే బ్రిడ్జ్ వరకు రోడ్లు పూర్తిగాఅధ్వాన్నంగా తైయారైంది అని పూర్తిగా గుంతలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఈ యొక్క సమస్యలపై ఈరోజు చందానగర్ సర్కిల్ జిహెచ్ఎంసి ప్రజావాణి కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ మణికర్ ని స్థానిక నాయకులు,మిత్రులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ వారికి సమస్యలపై వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించే విదంగా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. వారు సానుకూలంగా స్పందించి వెంటనే పై అధికారులకు ఈ యొక్క సమస్యలను వివరించి పరిష్కరిస్తామనితెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,పాలం శ్రీనివాస్,శివ,సాయి రెడ్డి,కె. వి,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీ ఆర్ గవాయ్ పై జరిగిన అనాగరికమైన దాడిని ఖండిస్తూ దాడిని ఢిల్లీ పోలీసులు సుమోటోగా తీసుకొని నిందితుడిని కఠినంగ శిక్షించాలని

-ఎం ఆర్ పి ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ కిన్నెర రమేష్

(తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా తిరుమలాయపాలెం మండలం ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా కన్వీనర్ కిన్నెర రమేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టులో ఎన్నో కేసుల మీద రోజు విచారణలు జరుగుతూనే ఉంటాయి దేశం మొత్తం చర్చ జరిగిన అయోధ్య రామ మందిరం కేసు కూడా సుప్రీంకోర్టులోనే తీర్పు వచ్చింది రామ మందిరం కట్టాలని వద్దు అని రెండు రకాల వాదనలు విన్నారు అంతే కాకుండా శబరిమలై లోకి కూడా స్త్రీలను అమతించాలా లేదా వద్ద అనే దానిపై కూడా రెండువైపులా వాదనలు జరిగాయి అలాంటప్పుడు ఎవరికైతే కేసు వేశారో వారికి అనుకూలంగా తీర్పు చెప్పలేదని రాలేదని గతంలో ఏ చీఫ్ జస్టిస్ పై దాడి జరగలేదు కేవలం అణగారిన వర్గాలకు చెందిన వారు దళితుడు కాబట్టే బిఆర్ గవాయి పై బూటు విసిరేసారని రమేష్ మాదిగ మండిపడ్డారు ఈ సంఘటనను బీఆర్ గవాయ్ క్షమించిన భారత దేశ ప్రజలు ప్రజాస్వామిక వాదులు రాజ్యాంగమే పవిత్రంగా భావించే ఏ ఒక్కరు కూడా ఈ సంఘటనను తేలికగా తీసుకోమని నిందితుని కఠినంగా శిక్షించాలని ఢిల్లీ పోలీసులు కేసును సుమోటోగా స్వీకరించాలని లోతుగా విచారణ జరిపించి సిజెఐ బి.ఆర్ గవాయి కి భద్రత పెంచాలని డిమాండ్ చేశారు

# రవీందర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్, హరీష్ రావు

-రానున్న రోజుల్లో పోటీకి సిద్ధంగా ఉండు..

-కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుంది..

-శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలి..

-జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్..

-కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు..

-పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కేటీఆర్, హరీష్ రావు సంతోషం వ్యక్తం..

-కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న రవీందర్ యాదవ్..

-ఈ సందర్భంగా మంచి భవిష్యత్ ఉందని సూచన..

-వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం - రవీందర్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 13,(తెలంగాణ పత్రిక)



శేరిలింగంపల్లి యువనేత, భారాస పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ కు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుల ఆశీస్సులను రవీందర్ యాదవ్ తీసుకున్నారు. అనంతరం కేటీఆర్, హరీష్ రావు మాట్లాడుతూ.. పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న రవీందర్ యాదవ్ కు రానున్న రోజుల్లో మంచి అవకాశం లభిస్తుందని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లిలో రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని సూచించినట్లుగా ఆయన వెల్లడించారు. కష్టపడిన కార్యకర్తలకు పార్టీ అవకాశం ఇస్తుందన్నారు. ఉద్యమకాలం నుంచి పార్టీ కోసం రవీందర్ యాదవ్ శ్రమిస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా పని చేసి విజయతీరాలకు చేర్చారని ప్రశంసించారు. శేరిలింగంపల్లిలో పార్టీ బలోపేతం దిశగా మరింత కృషి చేయాలన్నారు. జన్మదినం సందర్భంగా కేటీఆర్, హరీష్ రావును కలిసిన రవీందర్ యాదవ్ కు.. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. భారాస పార్టీ ముఖ్య నేతలు సైతం విష్ చేశారు. రవీందర్ యాదవ్ శేరిలింగంపల్లిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై కేటీఆర్, హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీస్సులు తీసుకున్న రవీందర్ యాదవ్ కు ఈ సందర్భంగా మంచి భవిష్యత్ ఉందని సూచించారు. అనంతరం రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. వచ్చే ప్రతి ఎన్నికల్లో భారాసదే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ సూచనలతో పార్టీ బలోపేతం దిశగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు..

# డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సమస్యల పరిష్కారానికి మాజీ చైర్మన్ చర్యలు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. సోమవారం కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా హాజరయ్యారు. కాలనీవాసులు మంచినీరు, నిరంతర విద్యుత్, పాఠశాల, అంగన్వాడి వంటి సౌకర్యాల కొరతతో ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. మాజీ చైర్మన్, ఈ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, మల్లేష్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల కు స్థలం ఇవ్వాలంటూ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన

-అంబేద్కర్ సంఘ నాయకులు

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట అక్టోబర్ 13. (తెలంగాణ పత్రిక )



చిన్నశంకరంపేట మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రావు విగ్రహం ఏర్పాటు కోసం స్థలం ఏర్పాటు చేయాలని తహసిల్దార్ మాలతీకి తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ముత్తిగల రామచంద్రం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రాజు , అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొంట దుర్గా పతి, మురళి మాదిగ, సంఘాన్ని సంజీవ్, మండల కార్యదర్శికర్రె సత్తయ్య, జనార్ధన్, బందెల సిద్ధ రాములు, యాదగిరి, పాల్గొన్నారు

# పోతూర్ గ్రామంలో విషాదం ప్రమాద శాత్తు వాగులో మునిగి ఒకరు మృతి

ఇల్లంతకుంట అక్టోబర్ 13 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండలం పోతూర్ గ్రామానికి చెందిన బండారి వెంకటయ్య (48), హమాలి కూలీ, ప్రమాదవశాత్తు మానేరు వాగులో మునిగి మృతి చెందాడు.వెంకటయ్య కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నాడు. అక్టోబర్ 12న సాయంత్రం ఐదు గంటల సమయంలో హమాలి పని ముగించుకుని స్నానం చేయటానికి గ్రామ శివారులోని మానేరు వాగు వద్దకు వెళ్లి తిరిగి రాలేదు.అక్టోబర్ 13న ఉదయం వాకింగ్కు వెళ్లిన గ్రామస్తులు వాగులో మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వాగు ఒడ్డున సైకిల్, బట్టలు కనిపించాయి.మృతుడి భార్య బండారి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు కేనమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అదనపు ఎస్సై జి. లక్ష్మతి తెలిపారు.